


www.navabhoomi.in | epaper.navabhoomi.in | RNI No:TELTEL:82083

# నవభూమి

ANUKSHANAM

NAVABHOOMI TELUGU DAILY | నవతరం తెలుగు దినపత్రిక

Published from Hyderabad and Vijayawada

ఎడిటర్ : అజీద్

Navabhoomi daily fallows..

హైదరాబాద్ | 05 మంగళవారం ఆగస్టు 2025 | పేజీలు 12 | వెల: రూ.6 | సంపుటి:2 సంచిక: 321

Circulated at: Hyderabad, Rangareddy, Adilabad, Karimnagar,Warangal,Khammam, Nalgonda, Mahabubnagar,Medak, Nizamabad, Krishna,Guntur,Easrt Godavari, West Godavari,Prakasam, Nellore,Srikakulam,Vizianagaram,Visakhapatanam,Kurnool,Chittoor,Kadapa,and Anantapur




# బాసే బాధ్యుడు!

- కాళేశ్వరం అక్రమాలకు కేసీఆరే ప్రత్యక్ష బాధ్యుడని కమిషన్ నిర్ధారణ
- ప్రభుత్వానికి నివేదిక సమర్పించిన జస్టిస్ ఘోష్ కమిషన్
- మాజీ మంత్రులు, ఐఏఎస్ అధికారులు, ఇంజనీర్ల ప్రమేయంపై స్పష్టత
- ఎల్ అండ్ టీ సహా కాంట్రాక్టు సంస్థలకూ బాధ్యతల ఖరారు
- నివేదిక సారాంశంపై తెలంగాణ కేబినెట్‌లో చర్చకు రంగం సిద్ధం

హైదరాబాద్-నవభూమి బ్యూరో

తెలంగాణలో సంచలనం సృష్టించిన కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో జరిగిన భారీ అవకతవకలకు నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యక్షంగా, పరోక్షంగా పూర్తి బాధ్యత వహించాలని జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ తన నివేదికలో తేల్చిచెప్పింది. ప్రాజెక్టు ప్రణాళిక, నిర్మాణం, నిర్వహణ మొదలుకొని ధరల సర్దుబాట్లు, కాంట్రాక్టు సవరణలు, ఆర్థిక హామీల వరకు అన్నింటిలోనూ కేసీఆర్ పాత్ర ఉందని కమిషన్ నిర్ధారించింది. ఈ మేరకు అధికారులు అధ్యయనం చేసి సిద్ధం చేసిన నివేదిక సారాంశంలో ఈ విషయాలు వెల్లడయ్యాయి. కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణంలో నాణ్యతా లోపాలు, డిజైన్ల రూపకల్పన, నిర్వహణలో వైఫల్యాలు అంటూ వచ్చిన ఆరోపణలపై విచారణ జరిపిన జస్టిస్ ఘోష్ కమిషన్, తన తుది నివేదికను జులై 31న ప్రభుత్వానికి సమర్పించింది. ఈ నివేదికను క్షుణ్ణంగా అధ్యయనం చేసేందుకు ప్రభుత్వం ఆగస్టు 1న ఓ ఉన్నతాధికారుల కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ రూపొందించిన సారాంశాన్ని సోమవారం జరగనున్న రాష్ట్ర కేబినెట్ సమావేశంలో చర్చించనున్నారు. ఈ నివేదికలో కేవలం కేసీఆర్‌నే కాకుండా, పలువురు రాజకీయ, అధికార ప్రముఖులను కూడా బాధ్యులుగా పేర్కొన్నారు. నాటి ఆర్థిక మంత్రి ఈటల



## అరెస్ట్ చేయొచ్చు


### కేసీఆర్ సంచలన వ్యాఖ్యలు

- ఎర్రవెల్లిలో కీలక సమావేశం నిర్వహించిన కేసీఆర్
- 'కాళేశ్వరం కమిషన్ కాదు, కాంగ్రెస్ కమిషన్
- అరెస్టులు జరిగే అవకాశం ఉందన్న మాజీ సీఎం
- బీఆర్ఎస్ శ్రేణులకు ధైర్యం చెప్పిన కేసీఆర్
- కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ దుష్ప్రచారం: బీఆర్ఎస్ కౌంటర్
- ప్రజలకు కాళేశ్వరం ప్రయోజనాలు వివరించండి - కేసీఆర్ పిలుపు
- ఘోష్ కమిషన్ నివేదికపై కేబినెట్ చర్చ.. కేసీఆర్ స్పందన



## అసెంబ్లీలో చర్చించిన మీదటే నిర్ణయం

- ఘోష్ నివేదికపై సీఎం రేవంత్ వ్యాఖ్య



## జార్కండ్ మాజీ ముఖ్యమంత్రి శిబు సోరెన్ కన్నుమూత

- అనారోగ్యంతో ఢిల్లీలో కన్నుమూసిన శిబు సోరెన్
- జార్కండ్ రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన నేత



## వాకింగ్ చేస్తున్న ఎంపీ మెడలోంచి బంగారు గొలుసు చోరీ

- చాణక్యపురి హై-సెక్యూరిటీ జోన్‌లో ఎంపీపై చైన్ స్నాచింగ్
- ఉదయం వాకింగ్ చేస్తూ వుండగా దుండగుడి దాడికి గురైన సుధా రామకృష్ణన్
- హెల్మెట్ ధరించిన దొంగ స్కూటర్‌పై వచ్చి గొలుసు లాక్కొని పరార్



# టీమిండియా సంచలన విజయం..సిరీస్ సమం

- ఓవల్ టెస్టులో ఇంగ్లండ్‌పై భారత్ థ్రిల్లింగ్ విన్
- 6 పరుగుల స్వల్ప తేడాతో గెలిచిన టీమిండియా
- 5 వికెట్లతో ఇంగ్లండ్ పతనాన్ని శాసించిన సిరాజ్
- ఓటమి ఖాయమనుకున్న మ్యాచ్‌లో అద్భుత పునరాగమనం
- 2-2తో సమంగా ముగిసిన ఆండర్సన్-టెండూల్కర్ ట్రోఫీ

హైదరాబాద్-నవభూమి బ్యూరో

ఓటమి అంచున నిలిచిన మ్యాచ్‌లో భారత యువ జట్టు అద్భుతమైన పునరాగమనం చేసింది. మహమ్మద్ సిరాజ్ నిప్పులు చెరిగే బౌలింగ్‌తో ఐదు వికెట్లు పడగొట్టడంతో, ఓవల్ మైదానంలో జరిగిన చివరి టెస్టులో ఇంగ్లండ్‌పై భారత్ 6 పరుగుల తేడాతో ఉత్కంఠభరిత విజయాన్ని అందుకుంది. ఈ గెలుపుతో ఐదు మ్యాచ్‌ల ఆండర్సన్-టెండూల్కర్ ట్రోఫీని 2-2తో సమం చేసి సత్తా చాటింది. ఆఖరి రోజు ఆట ప్రారంభమయ్యే సరికి ఇంగ్లండ్ విజయానికి కేవలం 35 పరుగులు మాత్రమే అవసరం కాగా, చేతిలో నాలుగు వికెట్లు ఉన్నాయి. దీంతో ఇంగ్లండ్ విజయం ఖాయమని అందరూ భావించారు. కానీ, కెప్టెన్ శుభ్‌మన్ గిల్ నేతృత్వంలోని భారత బౌలర్లు అసాధారణ పట్టుదలతో ఆతిథ్య జట్టును కట్టడి చేశారు. ఉదయం సెషన్‌లో సిరాజ్ తన అద్భుత బౌలింగ్‌తో మ్యాచ్ స్వరూపాన్నే మార్చేశాడు. ముందుగా జేమీ స్మిత్‌ను ఔట్ చేసిన సిరాజ్, ఆ కాసేపటికే జేమీ ఓవర్టన్‌ను ఎల్బీడబ్ల్యూగా పెవిలియన్‌కు పంపాడు. ఇక ప్రసిధ్ కృష్ణ వంతు వచ్చింది. గంటకు 141 కిలోమీటర్ల వేగంతో అతను సంధించిన ఒక కళ్లు చెదిరే యార్కర్‌కు జోష్ టంగ్ మిడిల్ స్టంప్ గాల్లోకి లేచింది. దీంతో

# హైదరాబాద్‌లో భారీ వర్షం

- హైదరాబాద్‌లో ఒక్కసారిగా వాతావరణం మార్పు
- భారీ వర్షంతో రహదారులు జలమయం..
- ట్రాఫిక్ జామ్‌తో గంటల తరబడి రోడ్లపై వాహనదారులు
- జీహెచ్ఎంసీ, పోలీసుల తక్షణ స్పందన
- ముప్పు ముంచుకొస్తే.. ఎమర్జెన్సీకి సిద్ధంగా ఉండండి



హైదరాబాద్-నవభూమి బ్యూరో

హైదరాబాద్‌లో ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. సాయంత్రం భారీ వర్షం కురవడంతో రోడ్లన్నీ జలమయమయ్యాయి. వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ట్రాఫిక్ జామ్ కావడంతో గంటల తరబడి రోడ్లపైనే చిక్కుకుపోయారు. జీహెచ్ఎంసీ అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని అధికారులు హెచ్చరించారు. ఈ వర్షం నగర జీవనాన్ని అతలాకుతలం చేసింది. వాహనదారులు ఈ ప్రాంతాలకు వెళ్లొద్దని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. హైదరాబాద్ మహా నగరంపై సోమవారం సాయంత్రం భారీ వర్షం విరుచుకుపడింది. పగటిపూట ఎండ ఉన్నప్పటికీ, సాయంత్రం వేళ వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. అనూహ్యంగా కురిసిన ఈ భారీ వర్షంతో నగరంలోని రహదారులు జలమయం అయ్యాయి. ఎక్కడికక్కడ నీళ్లు నిలిచిపోవడంతో

# ఉపాసనకు తెలంగాణ సర్కార్ కీలక బాధ్యతలు

- తెలంగాణ స్పోర్ట్స్ హబ్‌కు బోర్డ్ ఆఫ్ గవర్నెన్స్ ఏర్పాటు
- కో-ఛైర్మన్‌గా ఉపాసన కొణిదెలకు కీలక పదవి
- ఛైర్మన్‌గా ప్రముఖ పారిశ్రామికవేత్త సంజయ్ గోయెంకా
- క్రీడల అభివృద్ధికి ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యం
- కపిల్ దేవ్, గోపిచంద్, కావ్య మారన్ బోర్డు సభ్యులు
- "తెలంగాణను క్రీడా శక్తిగా తీర్చిదిద్దాలి" - ఉపాసన
- సీఎం రేవంత్‌కు ధన్యవాదాలు తెలిపిన 'మెగా' కోడలు
- స్పోర్ట్స్ పాలసీకి కార్పొరేట్ మద్దతు.. తెలంగాణకు గౌరవం




హైదరాబాద్-నవభూమి బ్యూరో

సీఎం రేవంత్‌కు థ్యాంక్స్ చెప్పిన 'మెగా' కోడలు

మెగాస్టార్ చిరంజీవి కోడలు, గ్లోబల్ స్టార్ రాంచరణ్ సతీమణి ఉపాసన కొణిదెలకు తెలంగాణ సర్కార్ కీలక బాధ్యతలు అప్పగించింది. ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణకు కొత్త స్పోర్ట్స్ పాలసీని ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా ప్రైవేట్-పబ్లిక్ పార్టనర్‌షిప్‌కు తెలంగాణ సర్కార్ పెద్దపీట వేసింది. క్రీడా రంగాలను ప్రోత్సహిస్తున్న కార్పొరేట్ సంస్థలు, ఆ రంగంలో విశేష అనుభవం ఉన్నవారితో ఓ బోర్డును ఏర్పాటు చేసింది. తెలంగాణ స్పోర్ట్స్ హబ్ కోసం బోర్డ్ ఆఫ్ గవర్నెన్స్‌ను నియమించింది. ఈ బోర్డుకు లక్నో సూపర్ జెయింట్స్ యజమాని, ప్రముఖ పారిశ్రామికవేత్త సంజయ్ గోయెంకాను ఛైర్మన్‌గా నియమించారు. కో-ఛైర్మన్‌గా ఉపాసన కొణిదెలకు అవకాశం కల్పించారు. బోర్డు సభ్యులుగా సన్ టీవీ నెట్‌వర్క్, సన్ రైజర్స్ హైదరాబాద్ యజమాని కావ్య మారన్, ప్రముఖ క్రికెటర్ కపిల్ దేవ్, పుల్లెల గోపిచంద్, భూటియా, అభినవ్ బింద్రా, రవికాంత్ రెడ్డి తదితరులను నియమించారు. ఈ మేరకు ట్వీట్ చేసిన ఉపాసన కొణిదెల సీఎం రేవంత్, తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. సంజయ్ గోయెంకా ఛైర్మన్‌గా ఉన్న బోర్డ్ ఆఫ్ గవర్నెన్స్‌కు కో-ఛైర్మన్‌గా ఉండటం గౌరవంగా భావిస్తున్నట్లు తెలిపారు. 'తెలంగాణను ప్రపంచ క్రీడా శక్తిగా తీర్చిదిద్దేందుకు సంజయ్ గోయెంకాతో పాటు తెలంగాణ స్పోర్ట్స్ హబ్ కో-ఛైర్మన్‌గా ఉండటం గౌరవంగా భావిస్తున్నాను. నన్ను నియమించిన సీఎం రేవంత్, తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు. ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యాలను నిర్మించడానికి, రాష్ట్రంలో క్రీడలను ప్రోత్సహించడానికి ఇది ఒక శక్తివంతమైన అడుగు' అని ఉపాసన ట్వీట్ చేశారు.

# పొత్తు ఇల్లే!

**తెలంగాణలో కూటమితో పొత్తు లేదన్న టి.బీజేపీ నేత**

- గ్రేటర్ ఎన్నికల్లో 3 పార్టీల పొత్తుపై చర్చలు
- తెలంగాణలో టీడీపీ-జనసేనతో పొత్తుకు బీజేపీ నో
- ఏపీలోతో భిన్నంగా తెలంగాణలో బీజేపీ ఒంటరిగానే పోటీ
- తెలంగాణలో బీజేపీ ఎదుగుదల వెనుక కేడర్ కృషి - రాంచంద్ర రావు



హైదరాబాద్-నవభూమి బ్యూరో

ఎన్డీఏ కూటమిలో కీలక మలుపు. తెలంగాణలో ఎన్డీఏ విస్తరణ అంశం పైన బీజేపీ చీఫ్ కీలక అంశం వెల్లడించారు. 2024 ఎన్నికల ముందు టీడీపీ - జనసేన ఎన్డీఏ కూటమిలో చేరాయి. కేంద్రంలో - ఏపీలో ప్రభుత్వంలో బీజేపీ భాగస్వామిగా ఉంది. తెలంగాణలోనూ కూటమి విస్తరణ పైన కొంత కాలంగా చర్చ జరుగుతోంది. గ్రేటర్ ఎన్నికల్లో కలిసి పోటీ చేయాలనే ప్రతిపాదన పైన ఢిల్లీ స్థాయిలో అంచనాలు వ్యక్తం అయ్యాయి. జూబ్లీహిల్స్ బై పోల్ తో సహకారం పైన స్థానిక నేతలు ఆసక్తి చూపారు. కాగా, ఇప్పుడు బీజేపీ చీఫ్ అసలు విషయం తేల్చి చెప్పారు. ఏపీలో సక్సెస్ అయిన ఎన్డీఏ కూటమి ఫార్ములా తెలంగాణలోనూ అమలు చేయాలనే ప్రతిపాదన కొంత కాలంగా చర్చల్లో ఉంది. తెలంగాణలో పార్టీ పూర్వ వైభవం దిశగా చర్యలు ఉంటాయని ఇప్పటికే పార్టీ అధినేత చంద్రబాబు పలు మార్లు చెప్పుకొచ్చారు. గతంలో బీజేపీతో జనసేన సైతం కలిసి పని చేసింది. త్వరలో గ్రేటర్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో మూడు పార్టీలు కలిసి పోటీ చేస్తే కలిసి వస్తుందని

# గల్లా జయదేవ్ యూటర్న్

- దేవుడి ఆశీర్వాదంతో తిరిగి రాజకీయాల్లోకి వస్తానన్న జయదేవ్
- టీడీపీ నుంచే తన ప్రయాణం మళ్లీ మొదలవుతుందన్న స్పష్టత
- రాజ్యసభలోకి వెళ్లేందుకు కూడా సిద్ధమేనన్న గల్లా
- టీడీపీతో తన అనుబంధాన్ని ప్రజలు మర్చిపోలేరని వ్యాఖ్య
- రాజకీయ పునఃప్రవేశం పార్టీ అభివృద్ధికి తోడ్పడాలన్న ఆకాంక్ష
- 2023లో రాజకీయ విరమణ, ఇప్పుడు మళ్లీ ఆలోచనలోకి రీ-ఎంట్రీ
- ప్రస్తుతం పార్టీ నాయకత్వంతో సంప్రదింపులు కొనసాగుతున్నట్టు వెల్లడి



గుంటూరు-నవభూమి బ్యూరో

గుంటూరు మాజీ ఎంపీ, అమరరాజా సంస్థల అధిపతి గల్లా జయదేవ్ యూటర్న్ తీసుకున్నారు. తన పరిశ్రమ అభివృద్ధి కోసం రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు ఏడాదిన్నర క్రితం జయదేవ్ ప్రకటించిన విషయం తెలిసిందే. అప్పట్లో గుంటూరులో భారీ బహిరంగ సభ నిర్వహించిన జయదేవ్ స్నేహితులు అందరినీ పిలిచి విందు ఇచ్చి రాజకీయాల నుంచి వీడ్కోలు తీసుకున్నారు. అయితే ఆ సమయంలోనే భవిష్యత్తులో మళ్లీ అవసరం అనుకుంటే తిరిగి యాక్టివ్ పాలిటిక్స్ కు వస్తానని వెల్లడించారు. కానీ, ఇంత తక్కువ సమయంలో కేవలం ఏడాదిన్నర వ్యవధిలోనే ఆయన మనసు మార్చుకోవడం చర్చనీయాంశం అవుతోంది. తాజాగా కాణిపాకంలో వినాయకుడిని దర్శించుకున్న జయదేవ్ గల్లా.. దేవుడు కరుణిస్తే మళ్లీ టీడీపీలో జాయిన్ అవుతానని ప్రకటించారు. తాను తిరిగి టీడీపీలో జాయిన్ అయ్యేందుకు పార్టీ అధిష్టానంతో చర్చిస్తున్నట్లు గుంటూరు మాజీ ఎంపీ గల్లా జయదేవ్ ప్రకటించారు. 2014లో తొలిసారి ఎంపీగా గెలిచిన జయదేవ్.. 2019లో రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ హవా సాగినా, గుంటూరులో మాత్రం తిరుగులేని ఆధిక్యంతో గెలిచారు. అయితే ఏడాదిన్నర క్రితం రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించిన జయదేవ్.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన నుంచి మళ్లీ యాక్టివ్ అయ్యారు. అయితే ప్రత్యక్షంగా ఎలాంటి రాజకీయ కార్యకలాపాల్లో ఆయన పాల్గొనకపోయినా, టీడీపీ హైకమాండుకు అందుబాటులో ఉంటూ అన్ని రకాలుగా సేవ చేస్తున్నారని అంటున్నారు. దీంతో ఆయన రాజకీయ పునరాగమనంపై చాలా రోజుల నుంచి చర్చ జరుగుతోంది. ఇంతలో ఆయనే స్వయంగా తన రీ ఎంట్రీపై ప్రకటన చేయడం ఆసక్తికరంగా మారింది. రెండు సార్లు ఎంపీగా పనిచేసిన జయదేవ్.. ఈ సారి రాజ్యసభకు వెళ్లాలని అనుకుంటున్నట్లు మీడియాకు వెల్లడించారు. 'దేవుడు కరుణిస్తే మళ్లీ రాజకీయాలకు వస్తా.. రాజ్యసభకు వెళతా' అంటూ ఆయన కాణిపాకంలో ప్రకటించారు. తన రీ ఎంట్రీపై టీడీపీ అధిష్టానంతో సంప్రదింపులు చేస్తున్నట్లు ప్రకటించారు. కాగా, జయదేవ్ తిరిగి

# నిమిష ఆశలు ఆవిరి

**వెంటనే ఉరి తీయండి**

- తక్షణమే ఉరిశిక్ష అమలు చేయాలని కోర్టును కోరిన మృతుడి కుటుంబం
- బ్లడ్ మనీ తిరస్కరణతో క్షమాభిక్ష అవకాశాలు లేనట్లే..
- ఖిసాస్ పద్ధతిని పాటించాలంటూ మృతుడి సోదరుడి లేఖ
- తలాల్‌తో కలిసి క్లినిక్ ప్రారంభించిన నిమిష ప్రియపై వేధింపుల ఆరోపణలు
- తప్పించుకునే ప్రయత్నంలో మత్తు మందు ఇచ్చి తలాల్ మరణానికి కారణం



యెమెన్-నవభూమి బ్యూరో

యెమెన్‌లో తలాల్ అబ్దు మెహదీ అనే పౌరుడి హత్య కేసులో దోషిగా తేలిన భారతీయ నర్సు నిమిష ప్రియ ఉరిశిక్ష నుంచి తప్పించుకునే ఆశలు దాదాపుగా అడుగంటాయి. కేరళకు చెందిన నర్సుకు ఉరిశిక్ష నుంచి బయటపడే ఆశలు క్రమంగా సన్నిగిల్లుతున్నాయి. యెమెన్‌లో హత్య కేసులో ఆమెకు ఇప్పటికే మరణశిక్ష పడిన సంగతి తెలిసిందే. వాస్తవానికి జులై 16, 2025న ఆమెను ఉరి తీయాలని మొదట నిర్ణయించారు. అయితే యెమెన్ అధికారులు ప్రస్తుతం ఆ ఉరిశిక్షను అనిశ్చిత కాలానికి వాయిదా వేశారు. ఈ క్రమంలో ఈ కేసులో కొత్త మలుపు చోటుచేసుకుంది. నిమిషా ప్రికు తక్షణమే మరణశిక్ష అమలు చేయాలని మృతుడి కుటుంబం కోర్టును కోరడంతో ఆమె భవితవ్యం అగమ్యగోచరంగా మారింది. మృతుడు తలాల్ అబ్దు మెహదీ సోదరుడు అబ్దుల్ ఫత్తా అబ్దు మెహదీ యెమెన్ అటార్నీ జనరల్ జడ్జి అబ్దుల్ సలాం అల్ హౌతీకి ఒక లేఖ రాశారు. ఆ లేఖలో, నిమిషా ప్రియకు తక్షణమే మరణశిక్షను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మృతుడి సోదరుడు ఫత్తాహ్ తన లేఖలో కుటుంబం నిమిషా ప్రియను క్షమించడానికి నిరాకరించిందని, వారు ఎటువంటి బ్లడ్ మనీ (నష్టపరిహారం) స్వీకరించలేదని తెలిసింది. "ఖిసాస్" అంటే ప్రతీకారం తీర్చుకోవాలని తమ లేఖలో ఆయన డిమాండ్ చేశారు. నిమిష ప్రియ కేసు పూర్తి వివరాలు కేరళలోని పాలక్కాడ్‌కు చెందిన నిమిషా ప్రియ 2008లో యెమెన్‌కు వెళ్లి సనాలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నర్సుగా పనిచేసింది. మెరుగైన

# ముస్లిం హెడ్‌మాస్టర్‌పై విషప్రయోగ కుట్ర

- పాఠశాల నీటి ట్యాంక్‌లో క్రిమిసంహారక మందు కలిపిన ఘటన
- విషపు నీరు తాగి పదకొండు మంది విద్యార్థుల అస్వస్థత
- శ్రీరామ సేన నాయకుడితో సహా ముగ్గురి అరెస్టు
- మత విద్వేషంతో ప్రేరేపిత నేరంగా పోలీసులు గుర్తింపు
- కుట్ర సూత్రధారి సాగర్ పాటిల్‌పై ప్రధాన ఆరోపణలు
- కుట్రలో భాగంగా మైనర్ బాలుడిని ఉపయోగించినట్లు నిందితుల వాంగ్మూలం



బెంగళూరు-నవభూమి:

కర్ణాటకలోని బెళగావి జిల్లాలో ఒక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని ముస్లిం ప్రధానోపాధ్యాయుడిని తొలగించేందుకు కొందరు దారుణమైన పని చేశారు. పాఠశాల వాటర్ ట్యాంక్‌లో విషం కలిపారు. జులై 14న జరిగిన ఈ ఘటనలో శ్రీరామ సేన నాయకుడు సహా మరో ఇద్దరిని కర్ణాటక పోలీసులు ఇటీవల అరెస్టు చేశారు. జులై 14న కలుషిత నీరు తాగి పదకొండు మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపింది. ఘటన వివరాలు ఇలా.. ఈ ముగ్గురు నిందితులు బెళగావి జిల్లాలోని హులికట్టి గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని తాగునీటి ట్యాంక్‌లో క్రిమిసంహారక మందులు కలిపినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘోరమైన కుట్ర వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశం.. ముస్లిం మతానికి

## నవ వార్త

## రెండేసి పెన్షన్లు తీసుకుంటున్న మెగాస్టార్.. వెలుగులోకి సంచలన వీడియో

**హైదరాబాద్-నవభూమి:**మెగాస్టార్ చిరంజీవి క్రేజ్ గురించి కొత్తగా చెప్పాల్సిన పనిలేదు. తెలుగు ఇండస్ట్రీలో చిరంజీవి నెంబర్ వన్ హీరోగా ఓ వెలుగు వెలిగారు...వెలుగుతున్నారు కూడా. ఎటువంటి సినీ బ్యాక్ గ్రౌండ్ లేకుండా ఇండస్ట్రీకి వచ్చి నెంబర్ వన్ హీరోగా చిరంజీవి నిలిచారు. ఇండస్ట్రీకి చెందిన హీరోల కొడుకులు వారసులుగా ఎంట్రీ ఇచ్చినప్పటికీ వారిని దాటుకుని మరీ నెంబర్ వన్ స్థానాన్ని చిరంజీవి కైవసం చేసుకున్నారు. దాదాపు 30 ఏళ్ల పాటు తెలుగులో టాప్ హీరోగా చిరంజీవి నిలిచారంటే ఆయన స్టామినా ఏంటో అర్థం చేసుకోవచ్చు. ఒకానొక సమయంలో దేశంలోనే అత్యధిక రెమ్యూనరేషన్ తీసుకున్న హీరోగా చిరంజీవి నిలిచారు. సినిమాల్లో వచ్చిన క్రేజ్‌తో చిరంజీవి పొలిటికల్ ఎంట్రీ ఇచ్చారు. అప్పటికే చాలామంది హీరోలు రాజకీయాల్లోకి వచ్చి ఫెయిల్ అవ్వడాన్ని కళ్లారా చూసి కూడా ఆయన రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చారు. 2009 సార్వత్రిక ఎన్నికల ముందు చిరంజీవి ప్రజారాజ్యం పార్టీని స్థాపించారు. ఎన్నో అంచనాల మధ్య పోటీ చేసిన ప్రజారాజ్యం కేవలం 18 సీట్లలో మాత్రమే విజయం సాధించగలిగింది. ఆ ఎన్నికల్లో రెండు చోట్ల పోటీ చేసిన చిరంజీవి ఓ చోట ఓడిపోయి, మరో స్థానంలో ఎమ్మెల్యేగా విజయం సాధించారు. చిరంజీవి తన సొంత నియోజకవర్గం పాలకొల్లులో చిరంజీవి ఓడిపోవడం ఆయన జీవితంలో మాయని మచ్చలా నిలిచింది. దీంతో ఆయన ప్రజారాజ్యం పార్టీని ఎక్కువ కాలం ముందుకు తీసుకెళ్లలేకపోయారు. తన ప్రజారాజ్యం పార్టీని కాంగ్రెస్ పార్టీలో విలీనం చేశారు. ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీ తరుఫున రాజ్యసభకు ఎన్నికై కేంద్రమంత్రిగా కూడా బాధ్యతలు నిర్వర్తించారు. 2014లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓడిపోవడంతో ఆయన క్రియాశీల రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు.

## మంత్రి తుమ్మల ఫోన్ చోరీ..

### అదును చూసి చాలా తెలివిగా కొట్టేశారుగా..!



**హైదరాబాద్-నవభూమి:** తెలంగాణలో సెల్‌ఫోన్ల దొంగతనాలు నిత్యకృత్యమయ్యాయి. రద్దీ ప్రాంతాలు, బస్సులు, రైళ్లు, బహిరంగ సభలను అదునుగా చేసుకుని దొంగలు ఈజీగా చోరీలు చేస్తున్నారు. తెలివిగా ఫోన్‌లను ఎత్తుకెళ్తూ పోలీసులకు సవాలు విసురుతున్నారు. సామాన్య ప్రజల నుంచి ప్రజాప్రతినిధుల వరకు ఎవరికీ ఈ దొంగల బెడద తప్పడం లేదు. తాజాగా, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సెల్‌ఫోన్ చోరీ అయింది. ఈ ఘటన చర్చనీయాంశంగా మారింది. గతంలో రద్దీ ప్రాంతాల్లో ఎక్కువగా దొంగతనాలు జరిగేవి.. కానీ ఇప్పుడు ప్రజాప్రతినిధుల భద్రతా ఏర్పాట్లను సైతం లెక్కచేయకుండా దొంగలు అడ్డూ అదుపూ లేకుండా ఈ చర్యలకు పాల్పడుతున్నారు.వివరాల్లోకి వెళితే.. కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ మంత్రిగా ఉన్న తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం (ఆగస్టు 3) కేశవపట్నంలో పర్యటించారు. అక్కడ జరిగిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ముగిసిన తర్వాత ఆయన తన కారులో తిరిగి వెళ్లేందుకు సిద్ధమయ్యారు. అయితే కారు ఎక్కిన తర్వాత.. సెల్‌ఫోన్ చూసుకుంటే కనిపించలేదు. గుర్తు తెలియని వ్యక్తులు రద్దీని అదునుగా భావించి చాకచక్యంగా మంత్రి గారి ఫోన్‌ను దొంగిలించారు. ఈ ఘటన స్థానికంగా కలకలం సృష్టించింది. మంత్రి సెల్‌ఫోన్ చోరీకి గురికావటంపై సర్వత్రా ఆశ్చర్యం వ్యక్తమైంది.ఘటన అనంతరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దొంగల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. సెల్‌ఫోన్ సిగ్నల్స్ ఆధారంగా.. కరీంపేట్‌కు చెందిన ఓ మహిళ దగ్గర మంత్రి ఫోన్ ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. వెంటనే అక్కడకు చేరుకున్న పోలీసులు ఆమె నుంచి ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. అయితే ఈ దొంగతనంలో ఆమె పాత్ర ఎంతవరకు ఉందనేది ఇంకా స్పష్టంగా తెలియరాలేదు. పోలీసులు ఆమెను విచారిస్తున్నారు. విచారణ తర్వాత ఆమె వద్దకు సెల్‌ఫోన్ ఎలా వచ్చిందనే విషయంపై స్పష్టత వచ్చే ఛాన్సుంది. కాగా, ఈ ఘటనపై సామాన్యులు సైతం ఆందోళన వ్యక్తం చేశారు. దొంగతనాల కట్టడికి పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## బాసే బాధ్యుడు!

**(1వపేజీ తరువాయి)**రాజేందర్ ఆర్థిక బాధ్యతల నుంచి తప్పుకున్నారని, మొత్తం వ్యవహారాన్ని కాళేశ్వరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ కార్పొరేషన్ లిమిటెడ్ (కేఐపీసీఎల్)పై నెట్టేశారని కమిషన్ అభిప్రాయపడింది. అప్పటి నీటిపారుదల శాఖ మంత్రి జవాబుదారీతనం లేకుండా అడ్డగోలు ఆదేశాలు జారీ చేస్తూ పరిపాలనా ప్రక్రియను నిర్వీర్యం చేశారని తెలిపింది.అదేవిధంగా, నాటి నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి, ఐఏఎస్ అధికారి ఎస్.కె. జోషి.. మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణాన్ని అడ్డుకోగల కీలకమైన నిపుణుల కమిటీ నివేదికను తొక్కిపెట్టారని కమిషన్ గుర్తించింది. సీఎం కార్యాలయంలో అదనపు కార్యదర్శిగా పనిచేసిన ఐఏఎస్ అధికారిణి స్మితా సబర్వాల్ కీలక దస్త్రాలను కేబినెట్ ముందు ఉంచకుండా నిబంధనలు ఉల్లంఘించారని నివేదికలో ఉంది. కేఐపీసీఎల్ బోర్డు సభ్యులు సైతం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని, నేరపూరిత విశ్వాసఘాతుకానికి పాల్పడ్డారని పేర్కొంది.మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణ కాంట్రాక్టర్ ఎల్ అండ్ టీ సంస్థకు ఎలాంటి సర్టిఫికెట్లు పొందే అర్హత లేదని, దెబ్బతిన్న ఏడో బ్లాకును సొంత ఖర్చుతో పునరుద్ధరించాలని కమిషన్ ఆదేశించింది. పలువురు చీఫ్ ఇంజనీర్లు, ఇతర ఇంజనీరింగ్ అధికారులు డిజైన్లలో లోపాలు, నాణ్యత లేమికి బాధ్యులని తేల్చింది. కాంట్రాక్టర్లకు మేలు చేసేలా తప్పుడు సర్టిఫికెట్లు ఇచ్చారని స్పష్టం చేసింది.2023 అక్టోబర్‌లో మేడిగడ్డ బ్యారేజీ పియర్లు కుంగిపోవడంతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. అనంతరం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం దీనిపై 2024 మార్చి 14న జస్టిస్ ఘోష్‌తో ఏకసభ్య కమిషన్‌ను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే.

## అరెస్ట్ చేయొచ్చు కేసీఆర్ సంచలన వ్యాఖ్యలు

**(1వపేజీ తరువాయి)**సిద్దిపేట, ఆగస్టు 04: సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరుగుతున్న కేబినెట్ సమావేశంలో భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై కమిషన్ నివేదికను పవర్ పాయింట్ ద్వారా ప్రజెంటేషన్ చేశారు. అదే సమయంలో మెదక్ జిల్లా ఎర్రవల్లిలోని తన ఫామ్ హౌస్‌లో పార్టీ ముఖ్య నేతలతో బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ కీలక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సీఎం కేసీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. అది కాళేశ్వరం కమిషన్ కాదు.. కాంగ్రెస్ కమిషన్ అని వ్యాఖ్యానించారు. కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్ ఊహించినదేనని స్పష్టం చేశారు. దీనిపై ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.కొంత మంది బీఆర్ఎస్ నేతలను అరెస్ట్ చేయవచ్చు.. భయపడ వద్దని వారికి సూచించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ పనికిరాదన్నవాడు అజ్ఞాని అని ఆయన అభివర్ణించారు. కాంగ్రెస్ దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని బీఆర్ఎస్ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ ప్రయోజనాలను ప్రజలకు వివరించాలని సూచించారు. కాళేశ్వరంపై కేబినెట్‌లో ఏం నిర్ణయం తీసుకుంటారో వేచి చూద్దామని పార్టీ నేతలతో మాజీ సీఎం కేసీఆర్ పేర్కొన్నారు.

ఇంతకీ ఏం జరిగిందంటే..బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కాళేశ్వరం, సుందిళ్ల, మేడిగడ్డ బ్యారేజీలను నిర్మించారు. అయితే 2023 అక్టోబర్‌లో మేడిగడ్డ బ్యారేజీలోని పిల్లర్లు కుంగాయి. ఇంతలో అసెంబ్లీ ఎన్నికలు వచ్చాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. దీంతో రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రభుత్వం ఏర్పాటైంది. అనంతరం ఈ ప్రాజెక్ట్‌లో చోటు చేసుకున్న అవకతవకలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

దాదాపు 15 నెలలపాటు ఈ కమిషన్ విచారణ జరిపింది. చివరకు జులై 31వ తేదీన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్.. తన నివేదికను నీటి పారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జాకు అందజేసింది. ఆగస్టు 1వ తేదీన పలువురు మంత్రులు, ఉన్నతాధికారులు ఈ నివేదికను సీఎం రేవంత్ రెడ్డికి అందజేశారు. ఈ నివేదికపై ముగ్గురు అధికారులతో ఒక కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ కమిటీ ఆదివారం సమావేశమై.. చర్చించింది.ఈ కమిటీ అందించిన నివేదికపై తెలంగాణ సచివాలయంలో ఈ రోజు.. అంటే సోమవారం జరిగిన కేబినెట్ భేటీలో ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. అదీకాక లక్షల కోట్ల రూపాయిలతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరించారని జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ స్పష్టం చేసింది. ఇంకా చెప్పాలంటే.. ఈ ప్రాజెక్ట్‌కు కర్మ, కర్త, క్రియ అంతా కేసీఆర్ అని చెప్పకనే చెప్పింది.ఈ నేపథ్యంలో కేసీఆర్ పార్టీ అగ్రనేతలో సమావేశమయ్యారు.

## జార్కండ్ మాజీ ముఖ్యమంత్రి శిబు సోరెన్ కన్నుమూత

**(1వపేజీ తరువాయి)**జార్కండ్ రాజకీయాలపై తనదైన ముద్ర వేసిన మాజీ ముఖ్యమంత్రి, జార్కండ్ ముక్తి మోర్చా (జేఎంఎం) వ్యవస్థాపక నాయకులలో ఒకరైన శిబు సోరెన్ (81 ఏళ్లు) కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ఢిల్లీలోని గంగారామ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం తుదిశ్వాస విడిచారు. 'గురూజీ'గా జార్కండ్ ప్రజలకు సుపరిచితమైన శిబు సోరెన్ మరణం జార్కండ్ రాజకీయాల్లో తీవ్ర శోకాన్ని నింపింది.జార్క ండ్‌ను ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు చేయడం కోసం జరిపిన ఉద్యమంలో శిబు సోరెన్ కీలక పాత్ర పోషించారు. గిరిజన హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేసి ఆయన.. జార?ండ్ ముక్తి మోర్చా (జేఎంఎం)ను స్థాపించారు. ఆయన కృషి ఫలితంగానే 2000వ సంవత్సరంలో జార?ండ్ ప్రత్యేక రాష్ట్రంగా అవతరించింది.మూడుసార్లు సీఎం..శిబు సోరెన్ దుమ్కా లోక్ సభ నియోజకవర్గం నుంచి 8 పర్యాయాలు ఎంపీగా ఎన్నికయ్యారు. ఆయన రాజ్యసభ సభ్యుడిగానూ సేవలు అందించారు. 2004 నవంబర్ 27న కేంద్రంలో బొగ్గు మంత్రిత్వ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. మూడుసార్లు జార్కండ్ ముఖ్యమంత్రిగా ఆయన సేవలు అందించారు. 2005లో పది రోజులపాటు జార?ండ్ సీఎంగా వ్యవహరిం చిన శిబు సోరెన్.. తర్వాత 2008 ఆగస్టు 28 నుంచి 2009 జనవరి 18 వరకు రెండోసారి సీఎంగా వ్యవహరించారు. ఆ తర్వాత 2009 డిసెంబర్ 30 నుంచి 2010 మే 31 వరకు మరోసారి జార్కండ్ ముఖ్యమంత్రిగా పని చేశారు.ప్రస్తుత జార్కండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ శిబు సోరెన్ కుమారుడే కావడం విశేషం. శిబు సోరెన్ మరణ వార్త తెలిసిన వెంటనే హేమంత్ సోరెన్ రాంచీ నుంచి ఢిల్లీకి చేరుకున్నారు.ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సహా పలువురు కేంద్ర మంత్రులు, వివిధ పార్టీల నాయకులు శిబు సోరెన్ మరణం పట్ల సంతాపం వ్యక్తం చేశారు. గిరిజన వర్గాలకు, పేదలకు, అణగారిన వర్గాలకు సాధికారత కల్పించడం కోసం శిబు సోరెన్ ఎంతగానో కృషి చేశారని గుర్తు చేసుకున్నారు.శిబు సోరెన్ మరణం జార్కండ్ ముక్తి మోర్చా పార్టీ మనుగడకు సవాల్‌గా నిలిచే అవకాశం ఉంది. హేమంత్ సోరెన్‌ను గతంలో ఈడీ అరెస్ట్ చేయగా.. ఆయన బెయిల్ మీద బయటకొచ్చిన సంగతి తెలిసిందే. జార?ండ్ చరిత్రలో 12 మంది సీఎంలుగా పని చేయగా.. తండ్రీ కొడుకులైన శిబు సోరెన్, హేమంత్ సోరెన్ సైతం ఆ రాష్ట్ర ముఖ్యమంత్రులుగా పని చేయడం గమనార్హం.నేపథ్యంలో ఆయనకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి నెటిజన్లు ఆసక్తి కనబర్చారు. దీంతో ఆయన పేరు గూగుల్ ట్రెండ్స్‌లో కనిపించింది. జార?ండ్‌తోపాటు పొరుగున ఉన్న బిహార్‌లోనూ ఆయన గురించి నెట్లో వెతికారు.

## వాకింగ్ చేస్తున్న ఎంపీ మెడలోంచి బంగారు గొలుసు చోరీ..

### అది కూడా హై-సెక్యూరిటీ జోన్‌లో!

**(1వపేజీ తరువాయి)**దేశ రాజధాని ఢిల్లీలోని అత్యంత సురక్షితమైన ప్రాంతంలో కూడా మహిళలకు రక్షణ కరువవుతోందని మరోసారి రుజువైంది. కాంగ్రెస్ ఎంపీ సుధా రామకృష్ణన్ ఉదయం వాకింగ్‌కు వెళ్లగా.. గుర్తు తెలియని దుండగులు ఆమె నుంచి బంగారు గొలుసును లాక్కెళ్లారు. సాధారణ మహిళల మెడల్లోంచి గొలుసులు అపహరించడం వంటి వార్తలు మనం ఇప్పటి వరకు చాలానే చూశాం కానీ.. ఏకంగా ఓ ఎంపీ మెడలోంచే చైన్ లాక్కెళ్లి సంచలనం సృష్టించారు. అది కూడా ఢిల్లీలోని హై-సెక్యూరిటీ డిప్లొమాటిక్ ఎన్‌క్లేవ్ అయిన చాణక్యపురిలో చోటుచేసుకోవడం దేశవ్యాప్తంగా కలకలం రేపుతోంది. ఈ సంఘటనపై సుధా రామకృష్ణన్ తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు ఈ విషయంపై లేఖ రాస్తూ.. దేశ రాజధానిలో శాంతిభద్రతలపై ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం ఉదయం సుమారు 6.15 గంటల ప్రాంతంలో ఈ ఘటన జరిగినట్లు ఎంపీ పోలీసులకు చేసిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆమె తన సహచర ఎంపీ రాజాతి (డీఎంకే)తో కలిసి ఉదయం వాకింగ్ చేస్తుండగా.. హెల్మెట్ ధరించిన ఒక వ్యక్తి స్కూటర్‌పై వేగంగా వచ్చి ఆమె మెడలో ఉన్న గొలుసును లాక్కొని పారిపోయయినట్లు తెలిపారు. ఈ క్రమంలో తాను కింద పడిపోయి.. మెడకు గాయాలు అయినట్లు వెల్లడించారు. అలాగే దుండగుడు చైన్ లాగుతున్న క్రమంలో బట్టలు కూడా లాగగా.. అవి చిరిగిపోయినట్లు వివరించారు. పోగొట్టుకున్న గొలుసు నాలుగు తులాల కంటే ఎక్కువ బరువుగానే ఉంటుందని.. ఘటన తర్వాత సాయం కోసం తాను, ఎంపీ రాజాతి గట్టిగా ఏడుస్తూ కేకలు వేసినట్లు స్పష్టం చేశారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు లేఖ.. ఈ ఘటన తర్వాత తీవ్ర భయాందోళనకు గురైన సుధా రామకృష్ణన్ కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు ఒక లేఖ రాశారు. దేశ రాజధానిలో ఉన్న ఒక రక్షిత ప్రాంతంలో.. అది కూడా ఒక పార్లమెంటు సభ్యురాలిగా తనకే ఇలాంటి పరిస్థితి ఎదురైతే సాధారణ మహిళల పరిస్థితి ఏమిటని ఆమె ఆ లేఖలో ప్రశ్నించారు. చట్టసభ సభ్యులకు కూడా భద్రత లేకపోతే.. ప్రజలు ఎక్కడ సురక్షితంగా ఉండగలరని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఎంపీ లేఖ హోంమంత్రి కార్యాలయానికి చేరినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఢిల్లీలో శాంతిభద్రతల పరిస్థితిపై ఈ ఘటన తీవ్రమైన ప్రశ్నలను లేవనెత్తుతోంది. పోలీసులు ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దొంగను పట్టుకోవడానికి ప్రయత్నాలు ముమ్మరం చేశారు.

## హైదరాబాద్‌లో భారీ వర్షం

**(1వపేజీ తరువాయి)**వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వానలో తడిసి ముద్దై, ఇంటికి చేరుకోవడానికి నగరవాసులు నానా అవస్థలు పడ్డారు.

ప్రధాన ప్రాంతాల్లో ట్రాఫిక్ ..

నగరంలోని పలు ప్రధాన ప్రాంతాల్లో వర్ష ప్రభావం ఎక్కువగా కనిపించింది. బేగంబజార్, కోఠి, సుల్తాన్ బజార్, అబిడ్స్, బషీర్‌బాగ్, నాంపల్లి, లిబర్టీ, హిమాయత్‌నగర్, నారాయణగూడ, లక్డీకాపూల్, ఖైరతాబాద్, ట్యాంక్‌బండ్ వంటి ప్రాంతాల్లో భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. ఈ ప్రాంతాలకు వాహనదారులు వెళ్లకపోవడం మంచిది అని అధికారులు సూచించారు. ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలన్నారు. ఈ ప్రాంతాల్లో వాహనాలు నెమ్మదిగా కదలడంతో రోడ్లపై కిలోమీటర్ల మేర బారులు తీరాయి. తమ గమ్యస్థానాలకు చేరుకోవాల్సిన వారు గంటల తరబడి ట్రాఫిక్‌లో చిక్కుకుపోయారు.ఈ పరిస్థితిని గమనించిన జీహెచ్ఎంసీ (గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్) అధికారులు, పోలీసులు వెంటనే రంగంలోకి దిగారు. నీరు నిలిచిన ప్రాంతాల్లో ప్రవాహానికి అడ్డుగా ఉన్న వ్యర్థాలను తొలగించడం, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ వంటి సహాయక చర్యలు చేపట్టారు. నీటిని పారించడానికి మోటార్లను ఉపయోగించారు. అత్యవసర సేవలకు అంతరాయం కలగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు.అధికారుల హెచ్చరికలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు..

భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు ప్రజలకు కొన్ని ముఖ్యమైన హెచ్చరికలు జారీ చేశారు. అత్యవసరం లేకపోతే బయటకు రావద్దు.. భారీ వర్షాలు కురుస్తున్నప్పుడు, వరద నీరు ఎక్కువగా ఉన్నప్పుడు అత్యవసరమైతే తప్ప బయటకు రాకపోవడమే మంచిదన్నారు. వరద ముంపునకు గురయ్యే లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లడానికి సిద్ధంగా ఉండాలన్నారు. రోడ్లపై నీరు నిలిచి ఉన్నప్పుడు వాహనాలను నెమ్మదిగా నడపాలి. తెరిచి ఉన్న మ్యాన్‌హోల్స్, గుంతలు కనిపించకపోవచ్చు కాబట్టి అప్రమత్తంగా ఉండాలి. అండర్‌పాస్‌లలో నీరు నిలిచి ఉంటే, వాటిగుండా వెళ్లకుండా ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని అధికారులు తెలిపారు. వర్షం సమయంలో విద్యుత్ స్తంభాలు, తెగిపడిన విద్యుత్ తీగలకు దూరంగా ఉండాలి. ప్రాణాపాయం పొంచి ఉండే అవకాశం ఉందని హెచ్చరించారు.


ఏదైనా అత్యవసర పరిస్థితి తలెత్తితే, జీహెచ్ఎంసీ కంట్రోల్ రూమ్ లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ అకాల వర్షం హైదరాబాద్ నగరంలో సాధారణ జనజీవనంపై తీవ్ర ప్రభావం చూపింది. పర్యావరణ మార్పుల ప్రభావంతో ఇలాంటి అనూహ్య వాతావరణ పరిస్థితులు తరచుగా ఎదురవుతున్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అయితే ఈ వర్షం దాదాపు మరో రెండు నుంచి మూడు గంటల పాట ఉంటుదని అధికారులు తెలిపారు.

## రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో మోదీ, అమిత్ షా భేటీ

### అసలేం జరుగుతోంది?

- ఒకే రోజు మోదీ, అమిత్ షాల భేటీలు రాజకీయ ఉత్కంఠ
- పార్లమెంట్ ప్రతిష్టంభన సమయంలో రాష్ట్రపతిని కలవడం గమనార్హం
- మణిపూర్ రాష్ట్రపతి పాలన పొడిగింపు
- ఉపరాష్ట్రపతి ఎన్నికల నేపథ్యంలో మారుతున్న సమీకరణాలు
- రాజ్యాంగ ప్రక్రియలో భాగమేనా లేక వ్యూహాత్మక చర్యలేనా?
- దేశ రాజకీయాలలో కీలక మార్పులకు సంకేతమా ఈ సమావేశాలు?





2

**న్యూఢిల్లీ-నవభూమి ప్రతినిధి**

న్యూఢిల్లీ: జమ్మూకశ్మీర్ ు రాష్ట్ర హోదాను పునరుద్ధరించనున్నారనే ప్రచారం ఒక్కసారిగా ఊపందుకుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ఆదివారం నాడు ఒకరి తరువాత మరొకరు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తో సమావేశమయ్యారు. రాష్ట్ర పతి భవన్ ఈ విషయాన్ని సోషల్ మీడియాలో ధ్రువీకరించింది. అయితే ఈ సమావేశాల వెనుక కారణం ఏమిటనేది మాత్రం స్పష్టం చేయలేదు.అమిత్‌షా తన కసరత్తులో భాగంగా పలువురు బీజేపీ నేతలు, అప్పటి జమ్మూకశ్మీర్ రాష్ట్ర బీజేపీ చీఫ్‌లతో సమావేశమైనట్టు కూడా చెబుతున్నారు. ప్రధానమంత్రి మోదీ సైతం మంగళవారంనాడు ఎన్డీయే ఎంపీలతో కీలక సమావేశం జరుపనున్నట్టు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఆగస్టు 5న 370వ అధికరణ రద్దు యానివర్సిరీ కావడంతో ఆరోజు కీలక ప్రకటన ఏదో ఉండవచ్చని, ముందస్తు కసరత్తులో భాగంగానే కీలక సమావేశాలు జరుగుతున్నాయని ఊహాగానాలు వెలువడుతున్నాయి. కాగా, ఈనెల మొదటి రెండు రోజుల్లో జమ్మూకశ్మీర్ బీజేపీ మాజీ చీఫ్ సత్ పాల్ శర్మ, లద్దాఖ్ లెఫ్టినెంట్ గవర్నర్ కవీందర్ గుప్తాలతో అమిత్‌షా సమావేశమయ్యారు. ఆల్ జమ్మూ అండ్ కశ్మీర్ షియా అసోసియేషన్ అధ్యక్షుడు ఇమ్రాన్ రజా అన్సారి సైతం సోమవారంనాడు అమిత్‌షాతో సమావేశమయ్యారు.

## టీమిండియా సంచలన విజయం..సిరీస్ సమం

**(1వపేజీ తరువాయి)**భారత శిబిరంలో సంబరాలు అంబరాన్నంటాయి. సులభంగా గెలుస్తుందనుకున్న ఇంగ్లండ్, 347/6 నుంచి 354/9కి కుప్పకూలింది. విజయానికి ఇంకా 20 పరుగులు అవసరమైన దశలో, భుజానికి గాయమైనా క్రిస్ వోక్స్ పట్టుదలతో క్రీజులోకి వచ్చాడు.

అయితే, చివరి వికెట్‌ను కూడా సిరాజే పడగొట్టాడు. గస్ అట్కిన్సన్ (17) బ్యాట్ ఎడ్జ్ తాకిన బంతి కీపర్ ధ్రువ్ జురెల్ చేతుల్లో పడటంతో, భారత జట్టు చిరస్మరణీయ విజయాన్ని సొంతం చేసుకుంది. సిరాజ్ మొత్తం 5 వికెట్లు తీయగా, ప్రసిధ్ కృష్ణ 4 వికెట్లతో రాణించాడు.

అంతకుముందు, భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 224, రెండో ఇన్నింగ్స్‌లో యశస్వి జైస్వాల్ (118) సెంచరీతో 396 పరుగులు చేసింది. ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 247, రెండో ఇన్నింగ్స్‌లో 367 పరుగులకు ఆలౌట్ అయింది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వంటి సీనియర్లు లేకపోయినా యువ జట్టు సాధించిన ఈ విజయం సిరీస్‌కే హైలైట్‌గా నిలిచింది.

నిన్న నాలుగో రోజు ఆటలో బ్రూక్స్ క్యాచ్ వదిలి టీమిండియా పాలిట విలన్ అనిపించుకున్న సిరాజ్... ఇవాళ ఐదో రోజు ఆటలో నిప్పులు చెరిగే బంతులతో ఇంగ్లండ్ ను కుప్పకూల్చి హీరో అవడం విశేషం

## గల్లా జయదేవ్ యూటర్న్

**(1వపేజీ తరువాయి)**స్థానంలో ప్రస్తుతం గుంటూరు ఎంపీగా కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అయితే జయదేవ్ కు మళ్లీ పార్లమెంటుకు పోటీచేసే ఆలోచన లేదని, అందుకే రాజ్యసభ సభ్యత్వాన్ని ఆశిస్తున్నారని అంటున్నారు.

## వెంటనే ఉరి తీయండి

**(1వపేజీ తరువాయి)**సంపాదన కోసం ఆమె మృతుడు తలాల్‌తో కలిసి ఒక క్లినిక్‌ను ప్రారంభించింది. నిమిష ప్రియ తరపు న్యాయవాది వాదనల ప్రకారం, తలాల్ ఆమెను శారీరకంగా, మానసికంగా వేధించాడని, ఆమె పాస్‌పోర్ట్‌ను కూడా లాక్కున్నాడని పేర్కొన్నారు. అతని బారి నుండి తప్పించుకునే ప్రయత్నంలో, నిమిషా తలాల్‌కు మత్తు మందు ఇచ్చింది, అది అతని మరణానికి దారితీసింది. ఆ తర్వాత తలాల్ ఛిద్రమైన మృతదేహం ఒక నీటి ట్యాంక్‌లో లభ్యమైంది. భారత ప్రభుత్వం చేసిన ప్రయత్నాలు ఈ కేసులో భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ నిమిష ప్రియకు మద్దతుగా అన్ని విధాలా సహాయం చేయడానికి ప్రయత్నించింది. అయితే యెమెన్‌లో నెలకొన్న యుద్ధ వాతావరణం, అస్థిరమైన భద్రతా పరిస్థితుల కారణంగా ఇంటర్నేషనల్ యాక్షన్ కౌన్సిల్ ప్రతినిధులకు అక్కడికి వెళ్లడానికి అనుమతి లభించలేదు. భారత ప్రభుత్వం, సామాజిక కార్యకర్తలు తలాల్ కుటుంబంతో క్షమాపణలు కోరి, బ్లడ్ మనీ చెల్లించడానికి ప్రయత్నించారు. కానీ, మృతుడి కుటుంబం దానిని పూర్తిగా తిరస్కరించింది. యెమెన్ షరియా చట్టం ప్రకారం, మృతుడి కుటుంబం క్షమించినట్లయితే మాత్రమే ఉరిశిక్షను ఆపవచ్చు. అయితే, ఇప్పుడు ఆ మార్గం కూడా మూసుకుపోయింది. దీంతో నిమిషా ప్రియకు మిగిలిన ఆశలు దాదాపుగా మసకబారాయి.

## ముస్లిం హెడ్‌మాస్టర్‌పై విషప్రయోగ కుట్ర


**(1వపేజీ తరువాయి)**చెందిన పాఠశాల హెడ్‌మాస్టర్‌ను తొలగించడమే అని పోలీసులు వెల్లడించారు. ఇది మత విద్వేషంతో కూడిన నేరంగా భావిస్తున్నారు.అరెస్టయిన నిందితులను శ్రీరామ సేన సవదత్తి తాలూకా యూనిట్ అధ్యక్షుడు సాగర్ పాటిల్, కృష్ణ మదర్, మగన్‌గౌడ పాటిల్‌గా పోలీసులు గుర్తించారు. కుట్ర వెనుక కారణం.. పోలీసుల విచారణ బెళగావి సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ భీమశంకర్ ఎస్ గులెడ్ శనివారం ఈ కేసు వివరాలను వెల్లడించారు. ఆయన మాట్లాడుతూ.. "కొంతమంది విద్యార్థులు (నీటిలో) దుర్వాసనను గుర్తించి హెడ్‌మాస్టర్‌కు, మరో ఉపాధ్యాయుడికి తెలియజేయడం వల్ల పెద్ద ప్రమాదం తప్పింది. నీరు తాగిన కొంతమంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. వారికి వెంటనే వైద్య చికిత్స అందించగా.. కోలుకున్నారని వెల్లడించారు. ఈ ముందుస్తు సమాచారం వల్ల ప్రాణ నష్టం తప్పిందని పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. ఈ కుట్రకు సాగర్ పాటిల్ ప్రధాన సూత్రధారి. "అతను (సాగర్ పాటిల్) హెడ్‌మాస్టర్ సులేమాన్ గోరనాయక్‌ను బదిలీ చేయించాలనుకున్నాడు లేదా సస్పెండ్ చేయాలనుకున్నాడు. గోరనాయక్ 13 సంవత్సరాలుగా పాఠశాలలో నిబద్ధతతో పనిచేస్తున్నారు. గ్రామస్తులతో మంచి సంబంధాలు కలిగి ఉన్నారు. సంఘటన వెలుగులోకి వచ్చిన తర్వాత, పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. నీటి ట్యాంక్ దగ్గర ఒక సాఫ్ట్ డ్రింక్ బాటిల్ కనిపించింది, దానిని పరిశీలించగా, అందులో క్రిమిసంహారక మందు ఉన్నట్లు తేలింది" అని అధికారి వివరించారు. విచారణ సందర్భంగా నిందితులలో ఒకరైన కృష్ణ మదర్ సంచలన విషయాలను అంగీకరించాడు. సాగర్ పాటిల్ చెప్పినట్లుగానే తాను ఒక మైనర్ అబ్బాయికి చాక్లెట్లు, ఇతర తినుబండారాలు, రూ.500 ఇచ్చి, పాఠశాల నీటి ట్యాంక్‌లో క్రిమిసంహారక మందు ఉన్న బాటిల్‌ను కలిపించానని అంగీకరించాడు. మదర్ వేరే కులానికి చెందిన మహిళతో సంబంధం పెట్టుకున్నాడని సాగర్ పాటిల్ కనుగొని, ఆ సంబంధాన్ని బయటపెడతానని బెదిరించడంతోనే తాను ఈ కుట్రలో భాగమయ్యానని మదర్ తెలిపాడు. మదర్, మగన్‌గౌడ పాటిల్ కలిసి క్రిమిసంహారక మందును కొనుగోలు చేసినట్లు పోలీసులు దర్యాప్తులో గుర్తించారు. న్యాయపరమైన చర్యలు, మత విద్వేషంపై ఎస్పీ వ్యాఖ్యలు పోలీస్ అధికారి మాట్లాడుతూ.. ఈ కేసులో కీలకంగా మారిన మైనర్ బాలుడు ప్రాసిక్యూషన్ సాక్షిగా ఉంటాడని, చట్టం నుండి అతనికి తగిన రక్షణ కల్పిస్తామని చెప్పారు."ఈ కేసును పరిష్కరించడానికి మేము శాస్త్రీయ ఆధారాలను, విద్యార్థుల వాంగ్మూలాలను ఉపయోగించాము. ఇది మత విద్వేషంతో ప్రేరేపించబడిన, ప్రణాళికాబద్ధమైన, తీవ్రమైన, కలవరపరిచే ప్రయత్నం" అని ఎస్పీ గులెడ్ వ్యాఖ్యానించారు. ఈ ఘటన సమాజంలో మత విద్వేషం ఏ స్థాయికి దిగజారుతుందో స్పష్టం చేస్తుందని పోలీసులు పేర్కొన్నారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## అసెంబ్లీలో చర్చించిన మీదటే నిర్ణయం: సీఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్-నవభూమి:** అవినీతి, ఆశ్రిత పక్షపాతంతోనే గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను నిర్మించిందని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. మూడేళ్లలోనే మేడిగడ్డ బ్యారేజ్ కుంగిపోయిందని గుర్తు చేశారు. అన్నారం, సుందిళ్ల బ్యారేజ్‌లలో సైతం పగుళ్లు వచ్చాయన్నారు. రీ డిజైనింగ్ పేరుతో ప్రాజెక్ట్ నిర్మాణాన్ని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మార్చారని స్పష్టం చేశారు. సోమవారం హైదరాబాద్‌లో కేబినెట్ సమావేశం అనంతరం ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో సైతం లోపాలున్నాయని ఎన్‌డీఎస్ఏ నివేదిక ఇచ్చిందని వివరించారు. వీటిలో ప్లానింగ్, నిర్మాణం, నిర్వహణ లోపాలున్నాయని తేలిందని చెప్పారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందే ఈ ప్రాజెక్టల నిర్మాణంపై విచారణ చేయిస్తామని తమ మేనిఫెస్టోలో స్పష్టం చేశామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు సహా అనేక మందిని జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ప్రశ్నించిందని తెలిపారు.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
3 హైదరాబాద్
మంగళవారం
05 । ఆగస్టు । 2025

# కలకలం రేపుతున్న వన్యప్రాణుల వరుస మరణాలు





**బెంగళూరు-నవభూమి:**కర్ణాటకలో వన్య ప్రాణుల వరుస మరణాలు తీవ్ర కలకలం రేపుతున్నాయి. గత కొన్ని నెలల నుంచి పెద్ద సంఖ్యలో వన్య ప్రాణులు ప్రాణాలు కోల్పోతున్నాయి. తాజాగా, హనుమంతపుర గ్రామంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ఏకంగా 20 జాతీయ పక్షులు ప్రాణాలు కోల్పోయాయి. వీటిలో 3 మగ నెమళ్లు కాగా, మిగిలిన 17 ఆడ నెమళ్లు. నెమళ్ల కళేబరాలను గుర్తించిన గ్రామస్తులు అటవీ అధికారులకు సమాచారం ఇచ్చారు. సమాచారం అందుకున్న అటవీ శాఖ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. కళేబరాలను పరీక్షల కోసం ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపారు. ల్యాబ్ టెస్టులో నెమళ్ల మరణానికి కారణం ఏంటో తెలిసే అవకాశం ఉంది. కాగా, గత జూన్ నెలలో మలె మహదీశ్వర హిల్స్ వైల్డ్ లైఫ్ సాంక్చరీలో తల్లి పులి, నాలుగు పిల్ల పులులు చనిపోయి కనిపించాయి. వాటి మృతి అప్పట్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. దర్యాప్తులో విష ప్రయోగం చేయబడిన ఆవు మాంసాన్ని తినటం వల్ల అవి చనిపోయినట్లు తేలింది. ఫారెస్ట్ అధికారులు చెబుతున్న దాని ప్రకారం..తల్లి పులి మీన్యం ఫారెస్ట్ ఏరియా నుంచి గ్రామంలోకి వచ్చింది. ఓ ఆవును వేటాడి చంపి, అడవిలోకి తీసుకెళ్లింది. తల్లి పులి, పిల్ల పులులు ఆ మాంసాన్ని తిన్నాయి. గ్రామస్తులు ఆ ఆవు కళేబరాన్ని గుర్తించారు. పులిని చంపాలన్న కోపంతో వారు ఆవు మాంసంపై విషం చల్లారు. విషం కలిపిన ఆవు మాంసాన్ని తిని తల్లి పులి, పిల్ల పులులు చనిపోయాయి.

## డీజే సిస్టమ్ విద్యుత్ తీగకు తాకి ఐదుగురు భక్తులు మృతి



**పట్నా-నవభూమి:** భాగల్పూర్ జిల్లాలో ఆదివారం రాత్రి ఘోర దుర్ఘటన జరిగింది. ఈ ఘటనలో ఐదుగురు శివ భక్తులు మరణించగా.. మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. శ్రావణి మేళా చివరి సోమవారం సందర్భంగా సుల్తాన్‌గంజ్ నుంచి గంగాజలం తీసుకుని జయేష్ఠగౌర్ నాథ్‌స్థాన్‌కు వెళ్తున్న యువకుల బృందం ఈ ప్రమాదానికి గురైంది. వారు ప్రయాణిస్తున్న వాహనంపై అమర్చిన డీజే సౌండ్ సిస్టమ్ విద్యుత్ తీగను తాకడంతో ఈ దుర్ఘటన సంభవించింది.

పోలీసుల వివరణ ప్రకారం రాత్రి 12:05 గంటల సమయంలో ఈ ఘటన జరిగింది. డీజే సౌండ్ సిస్టమ్‌తో ఉన్న వాహనం ఒక ప్రదేశంలో బురదలో కూరుకుపోయింది. డ్రైవర్ వాహనాన్ని బయటకు తీయడానికి ప్రయత్నిస్తుండగా, డీజే సిస్టమ్ రోడ్డుపైన హై-టెన్షన్ విద్యుత్ తీగకు అనుకోకుండా తగిలింది. ఆ క్రమంలో షాక్ కొట్టి వాహనం పక్కనే ఉన్న కాలువలో పడిపోయింది. ఈ ప్రమాదంలో ఐదుగురు అక్కడికక్కడే మరణించగా, పలువురు గాయపడ్డారు. వాహనంలో మొత్తం తొమ్మిది మంది ఉండగా, డజన్ల కొద్దీ భక్తులు కాలినడకన డీజే సౌండ్ సిస్టమ్‌తో వెళ్తుండగా ఈ దుర్ఘటన జరిగింది.

షాకైన స్థానికులు..వారి కుటుంబాలకు ఆర్థికసాయం అందించే ప్రయత్నాలు జరుగుతున్నాయని అధికారులు తెలిపారు. ప్రమాద స్థలంలో ఎస్‌డీపీఓ ఉన్నారని, డ్రైవర్‌ను గుర్తించేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారని చెప్పారు. వాహనం బురదలో చిక్కుకోవడంతో డ్రైవర్ దాన్ని బయటకు తీసే ప్రయత్నం చేశాడు. ఆ సమయంలో సౌండ్ సిస్టమ్ విద్యుత్ తీగకు తగలడంతో ఈ దుర్ఘటన జరిగిందని స్థానికులు తెలిపారు. ఈ ఘటన శ్రావణి మేళా ఉత్సవాల సందర్భంగా జరగడం స్థానికులను షాక్‌కు గురిచేసింది.

## మొబైల్ దొంగతనం ఎంత పని చేసింది.. పాపం రెండు కాళ్లు..



**న్యూఢిల్లీ-నవభూమి:**ఉత్తర భారత దేశంలో మొబైల్ దొంగలు రెచ్చిపోతున్నారు. రైళ్లలో ప్రయాణించే వారిని టార్గెట్ చేసి చోరీలకు పాల్పడుతున్నారు. మరీ ముఖ్యంగా రైలు డోరు దగ్గర సెల్ ఫోన్ వాడే వారినుంచి ఫోన్లు లాక్కుంటున్నారు. ఈ నేపథ్యంలోనే పెను విషాదం ఒకటి చోటుచేసుకుంది. ఓ దొంగ రైలు డోరు దగ్గర కూర్చొన్న వ్యక్తి ఫోన్ దొంగిలించే ప్రయత్నం చేశాడు. ఊహించని విధంగా మొబైల్ ఫోన్ యజమాని రైలు కిందపడిపోయాడు. అతడి రెండు కాళ్లు విరిగిపోయాయి. ఈ సంఘటన మహారాష్ట్రలో ఆదివారం చోటుచేసుకుంది.సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాల్లోకి వెళితే.. ముంబైకి చెందిన గౌరవ్ నికమ్ అనే వ్యక్తి ఆదివారం మధ్యాహ్నం లోకల్ ట్రైన్ ఎక్కాడు. డోరు దగ్గరకు వెళ్లి కూర్చున్నాడు. రైలు షాహద్, అంబివ్లీ స్టేషన్ల మధ్యలో వెళుతోంది. ఆ సమయంలో ఓ దొంగ డోరు దగ్గర కూర్చున్న గౌరవ్ చేతిలో మొబైల్ ఫోన్ లాక్కునే ప్రయత్నం చేశాడు. గౌరవ్ గట్టిగా ఫోన్ పట్టుకోవటంతో ట్రైన్‌లోంచి కిందపడిపోయాడు. అతడి రెండు కాళ్లు రైలు కిందకు వెళ్లాయి. దీంతో కాళ్లపైనుంచి రైలు వెళ్లింది.ఈ ప్రమాదంలో ఓ కాలు పూర్తిగా నుజ్జునుజ్జయింది. ఇక, సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. గాయాలతో రైల్వే ట్రాక్ పక్కన పడున్న గౌరవ్‌ను ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం అతడు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఇక, ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. దొంగ కోసం గాలిస్తున్నారు. కాగా, డ్రగ్స్‌కు బానిస అయిన వారు, దొంగల ముఠాలు ఇలా రైలులో ప్రయాణించే వారినుంచి ఫోన్లు దొంగలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ఐఎండీ అలర్ట్.. ఆగస్టు 9 వరకు ఈ రాష్ట్రాల్లో భారీ వర్షాలు



**న్యూఢిల్లీ-నవభూమి:**దేశంలో వర్షాల జోరు మళ్లీ మొదలైంది. భారత వాతావరణ శాఖ తాజా సమాచారం ప్రకారం, ఈశాన్య భారతదేశంతో పాటు అనేక రాష్ట్రాల్లో వచ్చే నాలుగైదు రోజులు భారీ వర్షాలు కురియనున్నాయి. కేరళ, తమిళనాడులో వచ్చే 5 రోజులు భారీ వర్షాలు పడనున్నాయి. ఆగస్టు 6-9 తేదీల్లో అరుణాచల్ ప్రదేశ్?లో.. అస్సాం, మేఘాలయలో ఆగస్టు 4, 7-9 మధ్య భారీ వర్షాలు ఉంటాయి.

ఉత్తరాఖండ్‌లో ఆగస్టు 3-5 వరకు వర్షాలు పడే అవకాశం ఉంది. అలాగే పశ్చిమ బెంగాల్, సిక్కింలో ఆగస్టు 4న, హిమాచల్ ప్రదే?శ్?లో ఆగస్టు 4,5 తేదీల్లో వర్షాలు ఉంటాయి. హర్యానా, యూపీ, బీహార్, కేరళ, కర్ణాటక వంటి ఇతర ప్రాంతాలలో కూడా ఈ సమయంలో వానలు ఉంటాయని వెదర్ రిపోర్ట్ తెలిపింది.

ఇదే సమయంలో తెలుగు రాష్ట్రాల్లో కూడా వర్షాలు ఉంటాయని ఐఎండీ తెలిపింది. ఈరోజు నుంచి వచ్చే మూడు, నాలుగు రోజులు వానలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. ఈ నేపథ్యంలో దక్షిణ కోస్తా రాయలసీమ ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. మరోవైపు తెలంగాణలో ఉమ్మడి కరీంనగర్, వరంగల్, ఆదిలాబాద్, నల్గొండ, హైదరాబాద్, మహబూబ్ నగర్ జిల్లాల్లో ఎక్కువ వర్షాల ప్రభావం ఉంటుందని వెల్లడించింది.

గడిచిన 24 గంటల్లో అస్సాం, మేఘాలయలలో ఒక్కో చోట 21 సెం.మీ. కంటే ఎక్కువ వర్షపాతం నమోదైంది. ఉత్తరాఖండ్, తూర్పు ఉత్తరప్రదేశ్, తూర్పు మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, పశ్చిమ బెంగాల్, బీహార్, కేరళ, తమిళనాడులో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిశాయి. హిమాచల్ ప్రదేశ్, తూర్పు రాజస్థాన్, గుజరాత్, జార?ండ్, ఒడిశా, కర్ణాటకలలో కూడా భారీ వర్షాలు నమోదయ్యాయి. ఇక జాతీయ రాజధాని ఢిల్లీ విషయానికొస్తే, వచ్చే నాలుగు రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని అంచనా.

## ఏ ఫర్ అఖిలేష్, బి ఫర్ బాబా సాహెబ్..: యూపీ బడుల్లో చదువులు మామూలుగా లేవుగా..!



**లక్నో-నవభూమి:**సామాన్యంగా ఏ బడిలో అయినా సరే చిన్నారులకు ఏ ఫర్ ఆపిల్, బీ ఫర్ బాల్, సీ ఫర్ క్యాట్ అంటూ బోధిస్తారు. ఇది అందరికీ తెలిసిందే. కానీ ఉత్తర ప్రదేశ్‌లోని కొన్ని బడుల్లో మాత్రం ఏ ఫర్ అఖిలేష్ , బీ ఫర్ బాబా సాహెబ్ అంబేద్కర్, డీ ఫర్ డింపుల్ అంటూ బోధిస్తున్నారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ కాగా.. చిన్నారుల తల్లిదండ్రులు పోలీసులను ఆశ్రయించారు. ఇలా పోలీసులు సహారన్‌పూర్‌కు చెందిన సమాజ్‌వాదీ పార్టీ నాయకుడు ఫర్హాద్ ఆలం గడాపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఉత్తర ప్రదేశ్ సహారన్‌పూర్‌లోని కొన్ని ప్రాంతాల్లో బీజేపీ సర్కారు పలు ప్రభుత్వ పాఠశాలలను మూసేసింది. అయితే ప్రభుత్వ చర్యలను ఖండిస్తూ.. ప్రతిపక్ష సమాజ్ వాదీ పార్టీ ఆ ప్రాంతంలో బడులు నడిపిస్తోంది. ముఖ్యంగా ఈ పార్టీకి చెందిన కొందరు నేతలు పీడీఏ పాఠశాలలను నిర్వహిస్తున్నారు. అయితే రామ్‌నగర్‌లో తన ఇంట్లో నడుపుతున్న పీడీఏ పాఠశాలలో ఫర్హాద్ ఆలం గడా చిన్నారులకు రాజకీయ అక్షరమాలను నేర్పించారు. యూనిఫాం ధరించి మరీ బడికి వచ్చిన పిల్లలకు.. ఏ ఫర్ అఖిలేశ్, బీ ఫర్ బాబాసాహెబ్ (బీఆర్ అంబేద్కర్), డీ ఫర్ డింపుల్ (డింపుల్ యాదవ్) వంటి పదాలను బోధించారు. ఆ సమయంలో దీన్ని వీడియోగా కూడా తీసుకోగా.. ఇది కాస్తా నెట్టింట వైరల్ అయింది.ఇలా ఈ వీడియో చిన్నారుల తల్లిదండ్రుల కంట పడగా.. వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. చిన్న పిల్లలకు చదువు బోధిస్తామని చెప్పి.. రాజకీయ ప్రయోజనాల కోసం వారిని వాడుకోవడం దారుణం అంటూ మెయిన్ సింగ్ అనే స్థానిక నివాసి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు వెంటనే స్పందించి ఫర్హాద్ ఆలం గడాపై కేసు నమోదు చేశారు. అయితే ఈ ఘటనపై సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ తీవ్రంగా స్పందించారు. బ్రిటీష్ పాలనలో కూడా చదువుకు ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదని.. ఇప్పుడు బీజేపీ ప్రభుత్వం విద్యను వ్యతిరేకిస్తూ వ్యవహరిస్తోందని ఆయన ఆరోపించారు.

## రాజస్థాన్ ముఖ్యమంత్రి విమానానికి తృటిలో తప్పిన ప్రమాదం.. అసలేమైందంటే?



**జైపూర్-నవభూమి:** రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ ప్రయాణిస్తున్న చార్టర్డ్ విమానానికి తృటిలో పెను ప్రమాదం తప్పింది. ఫలౌడీ ఎయిర్‌పోర్ట్‌లో విమానం ల్యాండ్ అవ్వాల్సి ఉండగా.. పైలట్ పొరపాటున పక్కనే ఉన్న భారత వైమానిక దళానికి (ఐఏఎఫ్) చెందిన రన్‌వేపై విమానాన్ని దించారు. ఈ ఘటన గత గురువారం రోజు సాయంత్రం చోటుచేసుకోగా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అయితే ఈ సంఘటనపై డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) తీవ్రంగా స్పందించింది. దీనిపై పూర్తి స్థాయిలో దర్యాప్తునకు ఆదేశించింది. రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ ఒక కార్యక్రమంలో పాల్గొనడానికి శనివారం ఫలౌడీకి వెళ్లారు. ముఖ్యంగా జులై 31వ తేదీ గురువారం రోజు సాయంత్రం 3 గంటలకు ఢిల్లీ నుంచి చార్టర్డ్ విమానంలో బయలుదేరారు. అయితే ఆయన ప్రయాణిస్తున్న చార్టర్డ్ విమానం ఫలౌడీ సివిల్ ఎయిర్‌స్ట్రిప్‌లో ల్యాండ్ అవ్వాలి. కానీ పైలట్ పొరపాటు కారణంగా విమానం సివిల్ ఎయిర్‌స్ట్రిప్‌కు బదులుగా 5 కిలో మీటర్ల దూరంలో ఉన్న భారత వైమానిక దళానికి చెందిన రన్‌వేపై దిగింది. అదృష్టవశాత్తు ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో ముఖ్యమంత్రి, విమానంలో ఉన్న ఇతర ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు.ఈ ఘటనకు సంబంధించిన సమాచారం అందిన వెంటనే.. అధికారులు అంతా అప్రమత్తం అయ్యారు. డీజీసీఏ అధికారులు ఈ ఘటనపై విచారణను కూడా ప్రారంభించారు. ఈ ఘటనకు కచ్చితమైన కారణాలను కనుగొనాలని, పైలట్ పొరపాటుకు దారి తీసిన పరిస్థితులపై ఆరా తీయాలని ఆదేశించారు. ఇలాంటి ఘటన జరగడం ఫలౌడీలో ఇదే మొదటిసారి కాదు. గతంలో కూడా ఇక్కడ ఇలాంటి కొన్ని సందర్భాలు చోటు చేసుకున్నాయి. 5 కిలో మీటర్ల దూరంలో సివిల్ ఎయిర్‌స్ట్రిప్, ఐఏఎఫ్ రన్‌వే పక్కపక్కనే ఉండటం వల్ల పైలట్లు గందరగోళానికి గురయ్యే అవకాశాలు ఉన్నాయని నిపుణులు అభిప్రాయ పడుతున్నారు.ముఖ్యమంత్రి వంటి ఒక ఉన్నత స్థాయి వ్యక్తి ప్రయాణిస్తున్న విమానంలో ఇలాంటి పొరపాటు జరగడం, విమాన భద్రత, నియంత్రణ వ్యవస్థలపై అనేక ప్రశ్నలను లేవనెత్తుతోంది. ఈ ఘటనపై విచారణ పూర్తయిన తర్వాత భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా నివారించడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని డీజీసీఏ అధికారులు తెలిపారు. చూడాలి మరి ఏం జరగనుంది అనేది.

## బెంగాలీ బంగ్లాదేశ్ జాతీయ భాష..: మమతా బెనర్జీ ఏమంటున్నారంటే?



**న్యూఢిల్లీ-నవభూమి:**దేశరాజధాని ఢిల్లీ పోలీసులు ఇటీవల పంపిన ఒక లేఖ రాజకీయంగా తీవ్ర వివాదాన్ని సృష్టించింది. ఆ లేఖలో బెంగాలీ భాషను బంగ్లాదేశ్ జాతీయ భాషగా పేర్కొనడంపై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది యాదృచ్ఛికంగా జరిగిన పొరపాటు కాదని.. కావాలనే పోలీసులు బెంగాలీ ప్రజలను అవమానించారని తెలిపారు. ఈ విషయంపై ఢిల్లీ పోలీసులు వెంటనే క్షమాపణలు చెప్పాలని కూడా ఆమె డిమాండ్ చేశారు.పొరుగు దేశం నుంచి భారత దేశంలోకి అక్రమంగా ప్రవేశించినట్లు అనుమానిస్తున్న 8 మందిని ఢిల్లీ పోలీసులు అరెస్ట్ చేశారు. అయితే వారి దర్యాప్తులో భాగంగానే.. తమకు రాజధానిలోని బంగా భవన్‌కు బంగ్లాదేశ్ జాతీయ భాష అయిన బెంగాలీ కోసం అనువాదకుడిని కోరుతూ.. లేఖ రాశారు. ఈ లేఖలో బెంగాలీ భాషను బంగ్లాదేశ్ జాతీయ భాషగా పేర్కొనడం తీవ్ర తప్పిదంగా మారింది. ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఈ పొరపాటును ఖండించారు. ఢిల్లీ పోలీసులు బెంగాలీ భాషను బంగ్లాదేశ్ జాతీయ భాషగా పేర్కొనడం నిజంగా దిగ్భ్రాంతికి గురి చేసిందని అన్నారు. ఇది కేవలం ఒక భాషను అవమానించడమే మాత్రమే కాదుని.. యాంటీ-నేషనల్ చర్య అని అభివర్ణించారు. బంగ్లాదేశ్, పశ్చిమ బెంగాల్ భాష ఒకటే అయినా భారతదేశంలో బెంగాలీకి ఒక గొప్ప స్థానం ఉందని మమతా బెనర్జీ పేర్కొన్నారు. ఇది ఒక రాజ్యాంగబద్ధమైన భాష అని కూడా గుర్తు చేశారు. ప్రపంచ వ్యాప్తంగా బెంగాలీ మాట్లాడే ప్రజలందరికీ ఇది అవమానకరం అని అన్నారు. బెంగాలీ తన మాతృభాష మాత్రమే కాదని.. రవీంద్రనాథ్ ఠాగూర్, స్వామి వివేకానందల భాష కూడా తెలిపారు. భారత జాతీయ గీతం, ఠాగూర్ రాసిన జన గణ మన, బంకిం చంద్ర చోటోపాధ్యాయ రాసిన వందేమాతరం బెంగాలీ భాషలోనే రాశారని కూడా వివరించారు. కోట్లాది మంది భారతీయులు మాట్లాడే రాసే భాషను.. బంగ్లాదేశ్ భాషగా వర్ణించడం దారుణం అని పేర్కొన్నారు.ఈ వివాదంపై వెంటనే స్పందించిన ఢిల్లీ పోలీసులు.. అది కేవలం ఒక క్లరికల్ ఎర్రర్ అని వివరణ ఇచ్చారు. ఈ పొరపాటును సరిదిద్దుతున్నామని, ఎవరి మనోభావాలను దెబ్బతీయడం తమ ఉద్దేశం కాదని పేర్కొన్నారు. కానీ మమతా బెనర్జీ, ఆమె పార్టీ తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) ఈ వివరణతో ఏమాత్రం సంతృప్తి చెందలేదు.

బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఢిల్లీ పోలీసుల ద్వారా ఇలాంటి చర్యలకు పాల్పడుతోందని టీఎంసీ నేతలు ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ పరిధిలో పని చేసే పోలీసుల నుంచి ఇంత పెద్ద పొరపాటు జరగడం వెనుక.. పెద్ద కుట్ర ఉందని విమర్శలు గుప్పించారు. ఒక సాధారణ లేఖతో మొదలైన ఈ వివాదం.. ఇప్పుడు బెంగాలీ అస్తిత్వం, రాజకీయాల మధ్య తీవ్ర ఘర్షణకు దారితీసింది. ఇది రాజకీయ దుమారాన్ని సృష్టించడమే కాకుండా, భాష, జాతీయతకు సంబంధించిన సున్నితమైన అంశాలను మరోసారి తెరపైకి తెచ్చింది

# క్యాబిన్ లగేజ్ వివాదం

### విమాన సిబ్బందిపై రెచ్చిపోయిన ఆర్మీ అధికారి..




**న్యూఢిల్లీ-నవభూమి:**క్యాబిన్ ల్యగేజీ విషయంలో ఎయిర్‌లైన్స్ సిబ్బంది, ఆర్మీ అధికారి కి మధ్య తలెత్తిన వివాదం ఘర్షణకు దారితీసింది. పరిమితికి మించిన లగేజ్‌ను క్యాబిన్‌లోకి తీసుకొచ్చేందుకు ఆర్మీ అధికారి ప్రయత్నించగా.. సిబ్బంది అడ్డుకున్నారు. అదనపు ఛార్జీలు చెల్లించాలని కోరితే అందుకు ఆయన నిరాకరించారు. బోర్డింగ్ ప్రక్రియ పూర్తిచేయకుండానే లోపలికి ప్రవేశించడంతో సిబ్బంది ఆయనను అనుమతించలేదు. దీంతో సిబ్బందిపై దాడిచేసి ముష్టిఘాతాలు కురిపించారు. ఈ తతంగం మొత్తం అక్కడ సీసీటీవీ కెమెరాల్లో రికార్డయ్యింది. జమ్మూ కశ్మీర్‌లోని శ్రీనగర్ విమానాశ్రయంలో జరిగిన ఈ ఘటనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. దాడిలో నలుగురు ఎయిర్‌లైన్స్ సిబ్బందికి గాయాలయ్యాయి.వివరాల్లోకి వెళ్తే.. శ్రీనగర్ నుంచి న్యూఢిల్లీకి వెళ్లే స్పైస్‌జెట్ ఎయిర్‌లైన్స్ విమానంలో ఆర్మీ అధికారి టిక్కెట్ బుక్ చేసుకున్నారు. శ్రీనగర్ ఎయిర్‌పోర్ట్‌లో విమానం ఎక్కేందుకు వచ్చిన ఆయన.. 16 కిలోల హ్యాండ్ బ్యాగేజీ (క్యాబిన్ లగేజ్) తీసుకొచ్చారు. నిబంధనల ప్రకారం.. క్యాబినెట్ లగేజి పరిమితి 7 కిలోలు. దీనికి రెండింతలు ఎక్కువే ఆయన తీసుకురావడం సమస్య ఉత్పన్నమైంది. లగేజీకి అదనపు ఛార్జీలు చెల్లించాల్సి ఉంటుందని బోర్డింగ్ సమయంలో సిబ్బంది చెప్పినా ఆయన నిరాకరించారు. అంతేకాదు, బోర్డింగ్ ప్రక్రియ పూర్తి చేయకుండా బలవంతంగా ఎయిరో బ్రిడ్జ్‌లోకి ప్రవేశించారు.

ఈ సమయంలో సిబ్బంది అడ్డుకోవడంతో రెచ్చిపోయారు. చెక్-ఇన్ గేట్ వద్ద ఉపయోగించే సైన్‌బోర్డుతో ఉద్యోగులపై దాడి చేసి, పిడిగుద్దులు కురిపించారు. అక్కడ ఉన్న సీఐఎస్ఎఫ్ సిబ్బంది పరిస్థితిని నియంత్రించేందుకు ప్రయత్నించినా.. ఆర్మీ అధికారి మాత్రం ఆగలేదు. సిబ్బందిని దూషిస్తూ పదేపదే దాడులు చేశారు. ఈ ఘటనలో ఒకరికి వెన్నెముకకు గాయం కాగా.. ముగ్గురికి ముఖం, దవడపై గాయాలయ్యాయి. ఓ ఉద్యోగి అపస్మారక స్థితిలో కింద పడిపోయినా ఆర్మీ అధికారి వదిలపెట్టలేదు. గాయపడినవారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఇక, గతంలోనూ విమాన సిబ్బందిపై పోలీసులు, ఆర్మీ అధికారులు దాడిచేసిన దాఖలాలు ఉన్నాయి.ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసిన స్పైస్‌జెట్.. ఆర్మీ అధికారిని నో-ఫ్లై లిస్ట్‌లో చేర్చే ప్రక్రియ ప్రారంభించింది. కేంద్ర పౌరవిమానయాన మంత్రిత్వ శాఖకు లేఖ రాసింది. 'తమ ఉద్యోగులపై హింసను స్పైస్‌జెట్ తీవ్రంగా ఖండిస్తోంది. చట్టపరంగా తగిన చర్యలు తీసుకుంటుంది' అని సంస్థ ప్రకటనలో తెలిపింది. అటు, %జ×ూఖీ% కూడా స్పందిస్తూ.. తమ సిబ్బంది తక్షణమే స్పందించి జోక్యం చేసుకుని పరిస్థితిని నియంత్రించారని, విమాన సర్వీసులు నిలిచిపోకుండా చర్యలు తీసుకున్నామని తెలిపింది. అలాగే, ఆర్మీ వర్గాలు కూడా ఈ ఘటనపై ఉన్నతాధికారులు స్పందించినట్టు తెలిపాయి. విచారణకు పూర్తిగా సహకరిస్తామని పేర్కొన్నాయి. ప్రస్తుతం ఈ వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది.

## యూపీలో కాలువలోకి కారు.. 11 మంది మృతి



**గోండా-నవభూమి:** ఉత్తం ప్రదేశ్‌లోని గోండా జిల్లాలో ఆదివారం ఘోర ప్రమాదం జరిగింది. పృథ్వీనాథ్ ఆలయ దర్శనం కోసం భక్తులతో బయలుదేరిన ఓ బొలేరో వాహనం అదుపుతప్పి కాలువలో పడిపోయింది. ఈ ఘటనలో ఒకే కుటుంబానికి చెందిన తొమ్మిది మందితో సహా పదకొండు మంది మృతి చెందారు. మరో నలుగురు గాయపడ్డారు. పృథ్వీనాథ్ ఆలయానికి 15 మంది బొలేరో వాహనంలో బయలుదేరారు. మార్గం మధ్యలో కారు అదుపుతప్పి సరయు కాలువలో పడిపోయింది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని స్థానికులు, రెస్క్యూ బృందాలతో కలిసి మృతదేహాలను వెలికితీశారు. పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు. మృతుల్లో ఆరుగురు మహిళలు, ఇద్దరు పురుషులు, ముగ్గురు పిల్లలు ఉన్నట్లు పేర్కొన్నారు. గాయపడిన వారికి స్థానిక ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు.


## భూకంపం ఎఫెక్ట్.. 600 ఏళ్ల తర్వాత మేల్కొన్న అగ్నిపర్వతం!



**మాస్కో-నవభూమి:**నాలుగు రోజుల వ్యవధిలో రష్యాలో భూకంపం రెండోసారి వణికించింది. ఆగస్టు 3న ఆదివారం కురిల్ దీవుల్లో రిక్టర్ స్కేల్‌పై 7.0 తీవ్రతతో భూకంపం వచ్చిది. దీంతో ఆ ప్రాంతంలో రష్యా అధికారులు సునామీ హెచ్చరికలు జారీ చేశారు. ఇదిలా ఉండగా, కమ్చట్కా ద్వీపం సమీపంలో ఉన్న ఓ పురాతన అగ్నిపర్వతం 600 ఏళ్ల తర్వాత మేల్కొనడం గమనార్హం. గత వారం వచ్చిన భూకంపం కారణంగానే ఇది విస్ఫోటనం చెంది ఉండొచ్చునని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు.

నాలుగు రోజుల వ్యవధిలో రష్యాలో మరోసారి భారీ భూకంపం సంభవించింది. జులై 30న కమ్చట్కా దీవుల్లో రిక్టర్ స్కేల్‌పై 8.8 తీవ్రతతో శక్తివంతమైన భూకంపం సంభవించడంతో పసిఫిక్ తీరంలో సునామీ విరుచుకుపడిన సంగతి తెలిసిందే. ఆదివారం (ఆగస్టు 3న) కురిల్ దీవుల్లో రిక్టర్ స్కేల్‌పై 7.0 తీవ్రతతో భూకంపం వచ్చినట్టు జపాన్ వాతావరణ శాఖ, యూఎస్ జియోలాజికల్ ఏజెన్సీ వెల్లడించాయి. ఈ నేపథ్యంలో రష్యా అత్యవసర సేవల విభాగం పలు ప్రాంతాల్లో సునామీ హెచ్చరికలు జారీ చేసింది. భూకంపం ధాటికి పలు నగరాల్లోని భవనాలు ఊగిపోవడంతో ప్రజలు భయభ్రాంతులకు గురై ఇళ్ల నుంచి పరుగులు తీశారు.ఇదిలా ఉండగా, కమ్చట్కా ద్వీపం సమీపంలో ఉన్న క్రషెనినికోవ్ అగ్నిపర్వతం విస్ఫోటనం చెందింది. దాదాపు 600 సంవత్సరాల తర్వాత అగ్నిపర్వతం బద్దలవడం ఇదే తొలిసారి. గత వారం వచ్చిన భారీ భూకంప కారణంగానే ఇది విస్ఫోటనం చెంది ఉండొచ్చుని రష్యా ప్రభుత్వ వార్తా సంస్థ ఆర్ఐఏ నోవోస్టి, శాస్త్రవేత్తలు అభిప్రాయపడ్డారు. 'క్రషెనినికోవ్ అగ్నిపర్వతం చరిత్రలో ధ్రువీకరించిన మొదటి విస్ఫోటనం' అని కమ్చట్కా అగ్నిపర్వత విస్ఫోటనాల అధ్యయన బృందం చీఫ్ ఒల్గా గిరినా తెలిపారు.ఆమె వెల్లడించిన వివరాల ప్రకారం.. ఈ అగ్నిపర్వతం చివరిసారి క్రీ.శ. 1463కు 40 ఏళ్లు అటు ఇటుగా బద్దలైనట్టు రికార్డులు ఉన్నాయి. ఆ తర్వాత క్రషెనోనివిన్ పర్వతంలో ఎలాంటి విస్ఫోటనాలు నమోదు కాలేదు. గత బుధవారం (జులై 30న) రష్యా తూర్పు ప్రాంతాన్ని వణికించిన భారీ భూకంపం కారణంగా ఫ్రెంచ్ పోలినేషియా నుంచి దక్షిణ అమెరికాలోని చిలీ తీరం వరకు సునామీ హెచ్చరికలు జారీ అయ్యాయి. ఆ భూకంపం తర్వాత కమ్చట్కాలోనే అత్యంత క్రియాశీలక అగ్నిపర్వతం 'క్లుచెవ్‌స్కాయ్' సైతం విస్ఫోటనం చెందింది. ఈ క్రమంలో క్రషెనినికోవ్ అగ్నిపర్వతం తాజాగా బద్దలైనట్టు కనిపిస్తోంది.రష్యా అత్యవసర సేవల ప్రకారం.. "అగ్నిపర్వతం విస్ఫోటనంతో 6,000 మీటర్ల (3.7 మైళ్లు) ఎత్తుకు బూడిద ఆకాశంలోకి ఎగసింది. ఇది తూర్పు దిశగా పసిఫిక్ మహాసముద్రం వైపు విస్తరిస్తోంది... ఈ మార్గంలో నివాస ప్రాంతాలేవీ లేవు" తెలిపింది. మరోవైపు, క్రషెనినికోవ్ అగ్ని పర్వతం విస్ఫోటనంతో విమానాయాన రంగానికి ఆరెంజ్ హెచ్చరికలు జారీ అయ్యాయి. ఈ విస్ఫోటనం ప్రకృతి వైపరీత్యాలు, భూకంపాలు, అగ్నిపర్వతాల విస్ఫోటనాలై శాస్త్రవేత్తలకు కీలక సమాచారం అందించే అవకాశం ఉంది. ఇక, ఆదివారం నాటి భూకంపం కారణంగా ప్రాణ, ఆస్తినష్టం గురించి ఇప్పటి వరకూ ఎటువంటి సమాచారం లేదు. దీనిపై అధికారులు ప్రకటన చేయలేదు.

## హెచ్‌ఎంను బదిలీ చేయించాలని ట్యాంకులో విషం




**బెంగళూరు-నవభూమి:**పాఠశాల ప్రధానోపాధ్యాయుని బదిలీ చేయించాలని కుట్రపన్ని విద్యార్థులు తాగే తాగునీటి ట్యాంకులో విషం కలిపారు. ఈ ఘటనకు సంబంధించి ముగ్గురిని కర్ణాటక పోలీసులు అరెస్టు చేశారు. సవదత్తి తాలూకా హూలికట్టి ప్రభుత్వ పాఠశాలలో 13 ఏళ్లుగా హెచ్‌ఎంగా కొనసాగుతున్న సులేమాన్‌ను బదిలీ చేయించాలని సాగర్ పాటిల్, నాగనగౌడ పాటిల్, కృష్ణ మాదర కుట్ర పన్నారు. హెచ్‌ఎంకు చెడ్డపేరు వస్తే ఉన్నతాధికారులు బదిలీ చేస్తారని వీరు భావించారు జూలై 14న ట్యాంకులో విషం కలిపారు. ఆ నీటిని తాగి 11 మంది విద్యార్థులు అస్వస్థతకు లోనయ్యారు.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
4 హైదరాబాద్
మంగళవారం
05 । ఆగస్టు । 2025





## మతమార్పిడికి నిరాకరించిందని.. గొంతుకోసి చంపిన ప్రియుడు..

బుర్హాన్‌పూర్– నవభూమి: మతమార్పిడికి నిరాకరించిందనే కోపంతో ఓ యువకుడు ప్రియురాలిని హత్య చేసిన ఉదంతం సంచలనం రేపుతోంది. పెళ్లి విషయం గురించి ప్రియురాలితో మాట్లాడుతూనే హఠాత్తుగా కత్తి తీసి ఆమె గొంతు కోశాడు. అనంతరం చనిపోయేవరకూ పలుమార్లు పొడిచి చంపాడు. మధ్యప్రదేశ్‌లోని బుర్హాన్‌పూర్ లో ఈ దారుణ ఘటన వెలుగుచూసింది. నేపానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నవారాలో జరిగిన ఈ దుర్ఘటనపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మధ్యప్రదేశ్ అంతటా తీవ్ర సంచలనం సృష్టించిన ఈ హత్యోదంతం నేపానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నవారా గ్రామంలో చోటుచేసుకుంది. భాగ్య శ్రీ నామ్‌దేవ్ ధనుక్(35) అనే మహిళను ఇస్లాం మతంలోకి మారమని ఆమె ప్రియుడు షేక్ రయీస్ (42) ఒత్తిడి చేశాడు. బాధితురాలి ఇంట్లోనే ఈ విషయమై ఇద్దరి మధ్య వాదోపవాదాలు జరిగాయి. రయీస్ ఎంత ప్రయత్నించినప్పటికీ భాగ్య శ్రీ ఒప్పుకోలేదు. దీంతో రెచ్చిపోయిన రయీస్ కత్తితో ఆమె గొంతు కోసి చంపాడు. ఈ ఘటనలో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. కొన్ని గంటల్లోనే పోలీసులు నిందితులను అరెస్టు చేశారు. బాధితురాలి సోదరి సుభద్ర బాయి చెప్పిన వివరాల ప్రకారం, 'రయీస్ చాలా కాలంగా వివాహం, మత మార్పిడి కోసం నా చెల్లెలిపై ఒత్తిడి తెస్తున్నాడు. చాలా సార్లు ఆమె జుట్టు పట్టుకుని కొట్టేవాడు. శారీరకంగా హింసించేవాడు. ఎంత బలవంతం చేసినప్పటికీ నా సోదరి మతమార్పిడికి నిరాకరించింది. దీంతో రాత్రి 11 గంటల సమయంలో ఇంట్లోకి వచ్చినపుడు ఆమె గొంతు కోసి చంపేశాడు'. హత్య గురించి సమాచారం అందిన వెంటనే బుర్హాన్‌పూర్ ఎస్పీ దేవేంద్ర కుమార్ పాటిదార్, ఏఎస్పీ... ఏఎస్ కనేష్ నేపానగర్‌కు చేరుకుని ఘటనా ... పరిశీలించారు.

## రాజ్యాంగ సమానత్వాన్ని విస్మరించిన తీర్పు

### జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక చట్టం, తెలుగు రాష్ట్రాలకు నిషేధం -ఇదెక్కడి న్యాయం?

2019లో జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేకంగా తీసుకువచ్చిన రీఆర్గనైజేషన్ చట్టం ఆధారంగా కేంద్ర ప్రభుత్వం, ఆ ప్రాంతానికి ప్రత్యేకంగా నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) చేపట్టింది. ఇది అప్పట్లో చాలా గందరగోళానికి దారితీసింది. కానీ అదే తరహాలో 2014లో విభజించబడిన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు మాత్రం అదే న్యాయం వర్తించకపోవడం అన్యాయమే కాదు, రాజ్యాంగ సమానత్వ సూత్రాన్ని పూర్తిగా విస్మరించిన చర్య. సుప్రీంకోర్టు ఇటీవల ఈ అంశంపై ఇచ్చిన తీర్పులో జమ్మూకశ్మీర్ విషయంలో కేంద్రం తీసుకున్న చర్యలు రాజ్యాంగబద్ధమేనని చెబుతూ, ఇతర రాష్ట్రాలకు మాత్రం ఆ అవకాశం లేదని చెప్పడమంటే, ఇది 'ఒక దేశం రెండు రకాల న్యాయం' అనే సంకేతాన్ని సమాజానికి ఇస్తోంది. ఇది ఆర్టికల్ 14లో ప్రతిపాదించిన సమానత్వ హక్కును పటాపంచలయ్యేలా చేస్తుంది.రాష్ట్ర విభజన అనేది శారీరకంగా రాష్ట్రాన్ని విడగొట్టిన ప్రక్రియ మాత్రమే కాదు. అది పరిపాలనా తలంపులు, అభివృద్ధి కోణాలు, ప్రజాప్రాతినిధ్యం, భౌగోళిక మార్పులు, సామాజిక అవశేషాలు అన్నింటినీ మౌలికంగా ప్రభావితం చేసే చర్య. 2014లో %ఎఅటబతీఏ్ఘఅశీఅ% తర్వాత ఏర్పడిన తెలుగు రాష్ట్రాల్లో జిల్లాల పునర్విభజన జరిగింది, జనాభా వేగంగా పెరిగింది, నగరీకరణ ఊహించని స్థాయిలో జరిగింది. కొన్ని నియోజకవర్గాల్లో జనాభా లక్షల్లో పెరిగినా, మరికొన్ని నియోజకవర్గాల్లో దానికంటే తక్కువగానే ఉండడం చూస్తున్నాం. ఉదాహరణకు హైదరాబాద్‌లోని కొన్ని నియోజకవర్గాలు బహుజన సమూహాలను కలిగి ఉన్నా, అక్కడికి ప్రాతినిధ్యం ఒక్కొక్కరు మాత్రమే. అదే సమయంలో, రూరల్ తెలంగాణలోని కొన్ని నియోజకవర్గాల్లో జనం తక్కువగా ఉన్నా, అదే స్థాయిలో ఓటింగ్ బలం ఉంది. ఇది సుమారుగా ఎన్నికల వ్యవస్థలో ప్రజల సమానతను నిర్వీర్యం చేస్తోంది. ప్రజాస్వామ్యంలో ఒక వ్యక్తికి ఒక ఓటు అనే సిద్ధాంతం కేవలం బోధనలో మాత్రమే ఉన్నట్లయింది. అమలులో మాత్రం అది అసమాన తూకంలో నడుస్తోంది. డీలిమిటేషన్ అంటే కేవలం నియోజకవర్గాల సంఖ్య పెంచడం కాదు. అది ప్రాతినిధ్యాన్ని సమర్థంగా పునఃనిర్వచించడం. కానీ ఈ కీలక ప్రక్రియ 2008 తర్వాత దేశవ్యాప్తంగా ఆగిపోయింది. 84వ రాజ్యాంగ సవరణ ప్రకారం 2026 వరకు డీలిమిటేషన్‌ను ఫ్రీజ్ చేశారు. అయితే 2008 డీలిమిటేషన్ సమయంలో తెలంగాణ రాష్ట్రం అసలు లేనే లేదు. ఆంధ్రప్రదేశ్‌లోని హైదరాబాద్, రంగారెడ్డి, వరంగల్, మేడ్చల్ వంటి ప్రాంతాల అభివృద్ధి ఇప్పటి దాకా ఊహించని స్థాయిలో జరిగిపోయింది. అదే విధంగా ఆంధ్రప్రదేశ్‌లో విజయవాడ, గుంటూరు, విశాఖపట్నం వంటి నగరాల్లో అభివృద్ధి, జనాభా ఉధృతి, ప్రాధాన్యత అన్నీ పెరిగినా ఎటువంటి పునర్నిర్వచన జరగలేదు. ఇలా ప్రజల జనాభా మారినా, అవసరాలు పెరిగినా, పరిపాలనా భూభాగాలు మారినా కూడా ఎన్నికలు మాత్రం 2008 నియోజకవర్గాల కేటాయింపుల ప్రకారమే జరుగుతున్నాయి. ఇది ప్రజా హక్కులను నిరాకరించే చర్యగా మాత్రమే కాకుండా, భవిష్యత్ రాజకీయ సమీకరణాలను ఉత్తరభారతానికి అనుకూలంగా మలచే కుట్రగా కనిపిస్తోంది.దక్షిణ రాష్ట్రాలు జనాభా నియంత్రణలో జాగ్రత్తగా వ్యవహరించాయి. కుటుంబ నియంత్రణలో ముందుండాయి. ఇది అభివృద్ధికి సంకేతమే అయినా, దీని మూలంగా వచ్చే 'ప్రతినిధిత్వ నష్టాన్ని' కేంద్ర ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవడం లేదు. 2026 తర్వాత జనాభా ఆధారంగా ఎంపీ సీట్ల పునర్నిర్వచన జరిగితే ఉత్తర భారత రాష్ట్రాలకు ఎక్కువ సీట్లు, దక్షిణ భారత రాష్ట్రాలకు తక్కువ సీట్లు రావడం ఖాయం. ఇది న్యాయంగా కాకుండా, తలకిందుల రాజ్యాంగ శకం లాంటి దాన్ని సృష్టిస్తుంది. అభివృద్ధి కోసం పని చేసిన రాష్ట్రాలనే శిక్షించడం అనే అపకల్పిత సిద్ధాంతాన్ని దేశం ఎదుర్కొంటుంది. జమ్మూకశ్మీర్‌కు 2019 రీఆర్గనైజేషన్ చట్టం తీసుకొచ్చినప్పుడు కేంద్ర ప్రభుత్వం చెప్పిన కారణం "ప్రత్యేక పరిస్థితులు, జాతీయ భద్రత" అనే వాటి ఆధారంగా. అయితే %ఎఅటబతీఏ్ఘఅశీఅ% వల్ల అనేక పరిపాలనా సంక్లిష్టతలు ఎదుర్కొంటున్న తెలుగు రాష్ట్రాలు కూడా ప్రత్యేక చట్టానికి అర్హమే. వారి సమస్యలు తేలికగా తీర్చదగినవి కావు. అవి భిన్నంగా పరిష్కారాలను కోరుతున్నాయి.తెలుగు రాష్ట్రాల అనంతరం జరిగిన పరిణామాలను పరిశీలిస్తే, చాలావరకు కేంద్ర ప్రభుత్వం వాటిని పట్టించుకోకపోవడం స్పష్టంగా కనిపిస్తుంది. ఉమ్మడి ఆస్తుల బట్వాడా నుంచి, నిధుల వివాదం, ఉద్యోగుల కేటాయింపు, ప్రభుత్వ సంస్థల పునఃనిర్వచన, హైకోర్టుల విభజన, శాసనమండలి అంశం వరకు ప్రతిదీ చట్టపరంగా క్లిష్టంగా మిగిలిపోయింది. ప్రజలు అనేక అసమానతలతో బాధపడుతున్నారు. ఈ నేపథ్యంలో, కనీసం ప్రజల ప్రాతినిధ్యాన్ని సమర్థవంతంగా కల్పించే డీలిమిటేషన్ ప్రక్రియను ప్రారంభించకపోవడం వింత విషయం కాదు. ఇది సంక్షేమ పాలనకు విరుద్ధం, రాజ్యాంగ బద్ధతకు వ్యతిరేకం.సుప్రీంకోర్టు నిర్ణయం చట్టపరంగా సరైనదే అనిపించవచ్చు. కానీ ప్రజాస్వామ్యంలో, చట్టంతోపాటు చైతన్యాన్ని కూడా పరిగణలోకి తీసుకోవాలి. ప్రజల భావాలు, అవసరాలు, అభిప్రాయాలు, హక్కులు %–% ఇవన్నీ రాజ్యాంగ నిర్మాణానికి కీలకం. నియోజకవర్గాల పునర్విభజనను 2026 వరకు ఫ్రీజ్ చేశామని చెప్పి ప్రజల ప్రాతినిధ్యాన్ని మూగబోయించడం ఎట్టి పరిస్థితుల్లోనూ సమర్థించదగిన చర్య కాదు. ప్రజల ప్రాతినిధ్యం అనేది వారి జీవనోపాధికి మూలం. అది ప్రభుత్వ విధానాలపై ప్రభావం చూపే సాధనం. అది మౌలిక హక్కుగా పరిగణించాలి. జమ్మూకశ్మీర్‌కు ఒక విధానం, తెలుగు రాష్ట్రాలకు మరో విధానం అనేది ప్రజాస్వామ్య నిబంధనలకు వ్యతిరేకం. ఇది 'ఒక దేశం ఒక రాజ్యాంగం' అనే సిద్ధాంతానికి పెదవి మీద పద్యం చేసినట్టే అయినా, చేతలపై విరుద్ధ న్యాయం. ఇది భవిష్యత్‌లో భయానకంగా మారే అసమాన రాజ్యాంగ వ్యవస్థకు బీజం వేస్తోంది.ప్రజాస్వామ్య వ్యవస్థలో అసమానతలు పెరగడం ప్రమాదకరం. ప్రజల హక్కులను కాలపరిమితి, అధికార భాష్యం పేరుతో వాయిదా వేయడాన్ని భరించలేం. 2026 తర్వాత సీట్ల కేటాయింపులు జరిగే సమయానికే కళ్లుచెదిరే వాస్తవాలు బయటపడతాయి. ఎంపీ సీట్లు ఎక్కువగా ఉండే ప్రాంతాలు పాలనా అధికారం ఎక్కువగా దక్కించుకుంటాయి. దక్షిణ రాష్ట్రాలు, వాటిలో ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలు అభివృద్ధి చేసిన దేశద్రోహుల్లా చూపబడతారు. ఇది ప్రజల న్యాయం కాదు. ఇది రాజ్యాంగ సమతుల్య ధర్మానికి వ్యతిరేకం.ఈ తీర్పు ఒక ఉదాహరణ మాత్రమే కాదు ఇది దేశవ్యాప్తంగా రాజ్యాంగ విశ్వాసాన్ని ముంచే ప్రమాదకర సంకేతం. ఇకనైనా కేంద్రం, సుప్రీంకోర్టు, ఎన్నికల సంఘం మూడు వ్యవస్థలు కలసి, తెలుగు రాష్ట్రాల డీలిమిటేషన్ సమస్యను రాజ్యాంగపరంగా, ప్రజా ప్రయోజనాల దృష్ట్యా పరిష్కరించాలి.


### పల్లె జీవన చిత్రాలను ప్రపంచానికి పరిచయం చేసిన

## ప్రముఖ చిత్రకారుడు డాక్టర్ కాపు రాజయ్య




పల్లె జీవన చిత్రాలను తన కుంచతో ప్రపంచానికి పరిచయం చేసిన గొప్ప కళాకారుడు కాపు రాజయ్య గ్రామీణ భారతంలో నిత్యం మన కళ్ళ ముందు జరిగే యథార్థ సంఘటనలను తన చేతి కుంచెతో అత్య అద్భుతంగా చిత్రీకరించి ప్రజలందరి చూపును ఆకర్షించిన ఘనత ఆయనకే దక్కుతుంది. గ్రామీణ భారతం పల్లెల్లో పట్టణాల్లో చదివే సరిగ్గా రాని రోజుల్లో కాపు రాజయ్య మాత్రం చిత్రలేఖనంపై అభిమానం పెంచుకొని చిత్రకళకు హద్దులు లేవని నిరూపించారు. చాలామంది కళాకారులు తమ తమ ప్రతిభను బట్టి విభిన్న పద్ధతుల్లో చిత్రాలను గీసి ప్రతిభను చాటుకుంటున్నారు . ఒక్కొక్కరిది ఒక అభిరుచి అందులో కాపు రాజయ్య మాత్రం రోజువారి గ్రామీణ పల్లెల్లో పనులు, పండుగలు రోజువారి కార్యక్రమాల అంశాలను చిత్రాలు గీసి ప్రపంచ ఖ్యాతి గడించారు. 1970 దశకంలోనే అనేక దేశాలలో ప్రదర్శనలు ఏర్పాటు చేసి మెప్పు పొందారు . అనేక పోటీల్లో పాల్గొని బహుమతులు పొందారు . కాపు రాజయ్య శతజయం తిని పురస్కరించుకొని అంటే 1925 నుండి, 2025 వంద సంవత్సరాలు గడిచిన సందర్భంగా ప్రత్యేకంగా హైదరాబాద్ స్టేట్ ఆర్ట్ గ్యాలరీలో ఆగస్టు 3 నుండి 10 వరకు ఆయన గీసిన చిత్రాలను ప్రదర్శనకు ఏర్పాటు చేశారు. కాపు రాజయ్య పల్లె జీవన చిత్రాల రారాజు. తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు తన కుంచెతో రంగులద్దారు. బతుకమ్మ, బోనాలు, కృష్ణా గోపాలురు, గీత కార్మికుల వంటి వందలాది చిత్రాలతో చిత్రకళా రా రాజుగా పేరొందారు. తెలంగాణ పేరును ప్రపంచానికి పరిచయం చేసిన ఉత్తమ చిత్రకారుడు కాపు రాజయ్య. తెలంగాణ ప్రాంతంలోని ప్రతి ఇంట్లో కాపు రాజయ్య చిత్రాలు దర్శనిస్తాయి. రాష్ట్ర అసెంబ్లీ , సచివాలయం తో పాటు రాజకీయ నాయకుల నివాసాలలోను కార్యాలయాలలోనూ కాపు రాజయ్య గీసిన చిత్రాలు కనిపిస్తాయి.కాపు రాజయ్య 1925
















ఏప్రిల్ 7వ తేదీన సిద్దిపేటలోని నిరుపేద కుటుంబంలో జన్మించారు. హైదరాబాద్‌లోని ప్రభుత్వ కళాశాల నుంచి చిత్రకళలో డిప్లొమా పొందారు. లలితకళా అకాడమీ ద్వారా ఆయన జెకొస్లొవేకియా, హంగేరి, రుమేనియా, బల్గేరియా దేశాల్లో ప్రదర్శనలు పెట్టారు. రాజయ్యను జేఎన్టీయూ గౌరవ డాక్టరేట్ ద్వారా గౌరవించింది. ఆయన ఏ బొమ్మ గీసినా జీవం ఉట్టిపడేది.రాజయ్య తండ్రి రాఘవులు సిద్దిపేటలో చిరు వ్యాపారి. ఆయనకు రాజయ్య మూడో సంతానం. చిన్న వయస్సులోనే తండ్రి మరణించడంతో రాజయ్య కుటుంబం ఇబ్బందుల పాలైంది. కుబేరుడనే ఉపాధ్యాయుడు రాజయ్యలో ఉన్న చిత్రకళను గుర్తించి ప్రోత్సహిం చారు. రాజయ్య ఆరవ తరగతిలో ఉన్నప్పుడే మొదటి చిత్ర ప్రదర్శన జరిగింది. ఆయనకు 50 దాకా అవార్డులు వచ్చాయి. రాష్ట్ర ప్రభుత్వం 1966లో రజత పత్రంతో, 1969లో తామ్ర పత్రంతో సత్కరించింది. 1975లో ఆయనకు చిత్రకళా ప్రపూర్ణ సత్కారం లభించింది. ఒక్కొక్క చిత్రం ఒక్కొక్క పల్లె చిత్రాలను మన ముందు ఉంచుతుంది అందులో ప్రధానంగా ప్రఖ్యాతి పొందిన గొల్ల భామలు తెల్లవారుజామునే గొల్ల మహిళలు పాలు తీసుకుని పట్టణాలకు వచ్చి పాలు ఓయమ్మా పాలు అంటూ పలకరించే చిత్తమే **గొల్ల భామలు**

పల్లె జీవనానికి అనుబంధంగా ఉండే గౌడ వృత్తిని ఎంత ప్రమాదకరమో తెలియజేస్తూ తాటి చెట్ల పైన కల్లుగీత కార్మికులకు పై తను గీసిన చిత్రానికి జాతీయ అవార్డు వచ్చింది. ఆయన గీసిన ప్రతి చిత్రం బహుమతులను తెచ్చిపెట్టింది .

**బోనాలు**

తెలంగాణ ప్రత్యేక పండుగలు అయిన బోనాలు ప్రతి ఆషాడ మాసంలో జరిగే గ్రామదేవతలైన అమ్మవార్లకు సమర్పించు బోనాలను మన కళ్ళ ముందు ఉంచారు.

పోతురాజులు

తెలంగాణ సంస్కృతిలో పోతరాజులకు ప్రత్యేక చరిత్ర ఉంది అమ్మవారికి బోనం సమర్పించే ముందు వారి నివాసం నుండి పోతరాజుల కోలాటాలతో అమ్మవారి వద్ద తీసుకెళ్లి సమర్పిస్తారు ఆ చిత్రం అందర్నీ ఆకట్టుకుంది.

**బతుకమ్మ**

తెలంగాణ మహిళలకు ప్రకృతితో పోల్చుకునే తొమ్మిది రోజుల పండగ బతుకమ్మ పండుగ ఇంటింటా తెలంగాణ ఆడబిడ్డలకు గొప్ప పండుగ

ఎరుకల సోది

గ్రామీణ భారతంలో మహిళలు సోది అంటే భవిష్యత్తు చెప్పే ఆచారం పల్లెటూర్లో నేటికీ ఉంది . ప్రధానంగా ఎరుకల వారు సోది చెప్తారు . ఆ చిత్రాన్ని అందంగా చిత్రీకరించిన ఘనత రాజయ్యకు దక్కుతుంది.

బుర్రకథలు గ్రామీణ భారతంలో సినిమాలు లేని రోజుల్లో బుర్రకథలు భాగవతాలు భజన మండలిల ద్వారానే ప్రజలను వినోదం మరియు చైతన్యపరి చేవారు .అందులో భాగంగానే బుర్రకథలు వారి చిత్రాలను గీసిన ఘనుడు కాపు రాజయ్య .

**రాధాకృష్ణులు**

అందరికీ ఇష్టమైన చరిత్ర రాధాకృష్ణ వారి చిత్రాన్ని ఎంతో అమోఘంగా చిత్రీకరించారు.

గీతా కార్మికుల కష్టాలు తెలిపే తాటి చెట్ల గీత పల్లెల్లో గీతా కార్మికులు పడుతున్న శ్రమను ప్రజలకు కళ్లకు కట్టినట్లుగా చిత్రీకరించారు కాపు రాజయ్య. ఈ చిత్రానికి జాతీయ అవార్డు వచ్చింది .

గొల్ల భామలు..గొల్ల భామల చిత్రం ఉత్తర తెలంగాణలో ప్రాచుర్యం పొందింది . కాపు రాజు ఏ వేసిన చిత్రాన్ని స్పందించిన నేత కార్మికులు ప్రస్తుతం గొల్లభామల చీరల పేరు మీద చీరలు నేసి విక్రయిస్తున్నారు .

**కాపు రాజయ్య పొందిన ముఖ్య అవార్డులు**

కాపు రాజయ్య చిత్రకళకు గుర్తుగా 1993లో కళాప్రవీణ, 1997లో కళా విభూషణ్, 2000లో హంస, 2007లో లలిత కళారత్న అవార్డులు అందుకున్నారు. విదేశాల్లో సైతం ఆయన చిత్రాల ప్రదర్శనలు జరిగాయి. రాజయ్య చిత్రాలను పార్లమెంట్ హౌజ్, న్యూఢిల్లీలోని నేషనల్ గ్యాలరీ ఆఫ్ మోడ్రన్ ఆర్ట్, సాలార్జంగ్ మ్యూజి యం, ఆంధ్రప్రదేశ్ లలితకళా అకాడమీల్లో ప్రదర్శనకు పెట్టారు. చిత్రకళకు విశిష్ట గుర్తింపు తెచ్చిన కాపు రాజయ్య 2012 ఆగస్టు 20న తన 87వ ఏట పార్కిన్సన్స్ వ్యాధి వల్ల మరణించారు. ఆయన మన మధ్య భౌతికంగా లేకపోవచ్చు కానీ ఆ చిత్రకళ నిత్యనూతనంగా భావిభారతతరాలకుత మార్గదర్శకంగా నిలుస్తున్నది. కాపు రాజయ్య యావత్ చిత్రకళా ప్రపంచంలో ఎల్లవేళలా నిలిచి ఉండే మహనీయుడు.

(శత జయంతి ఉత్సవాల సందర్భంగా వ్యాసం )


అస శ్రీరాములు
సీనియర్ జర్నలిస్ట్
9440037196

### 2002లో పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులకు

## నోషనల్ సీనియారిటీ వర్తింపజేయాలి!



ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు, నియామకాలకు కౌన్సిలింగ్ విధానము ప్రవేశ పెట్టినప్పుడు తొలుత కేడరు వారిగా బదిలీలు, ఆ తర్వాత కేడర్ వారి పదోన్నతులు, ఆఖరుగా నియామకాల ద్వారా కొత్త ఉపాధ్యాయులను మిగిలిపోయిన వేకెన్సీలలో పోస్టింగ్ ఇచ్చే విధానాన్ని ప్రభుత్వం 1998లో అమల్లోకి తెచ్చింది. ఆ షెడ్యూల్ ప్రకారమే కొద్దికాలం నెలనెలా పదోన్నతులు ఇచ్చే విధానం కూడా ఉండేది. ఖాళీ అయిన పోస్టులకు వెంటనే ఉపాధ్యాయులు నియామకం జరగడంతో బోధన ఆటంకం లేకుండా జరిగే పరిస్థితి ఉండేది. జిల్లా పరిషత్ /ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ఏడు సబ్జెక్టుల బోధన జరుగుతున్నప్పటికీ ఐదు సబ్జెక్టులకే ప్రత్యేకంగా స్కూల్ అసిస్టెంట్ స్థాయి ఉపాధ్యాయుడు ఉండేవారు. ఇంగ్లీషు మరియు భౌతిక రసాయన శాస్త్ర సబ్జెక్టుల బోధనకు పాఠశాలల్లోప్రత్యేకంగా ఉపాధ్యాయులు లేరు. ఆ మేరకు గురుకులాల్లో ప్రత్యేకంగా ఇంగ్లీషు, ఫిజికల్ సైన్స్ సబ్జెక్టుల బోధనకు 7 పోస్టులతో కూడిన ప్రత్యేక స్టాఫ్ ఫ్యాటర్న్ ఉంది. అదే స్టాఫ్ ఫ్యాటర్న్ జిల్లా పరిషత్ /ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేయాలని ఉపాధ్యాయ సంఘాలు కోరిన నేపథ్యంలో 2001 సంవత్సరంలో ప్రభుత్వం ఒక విధానం నిర్ణయం తీసుకొని, కొత్త స్టాఫ్ ఫ్యాటర్న్ అమలు చేయడానికి ఉత్తర్వులు ఇచ్చింది. అయితే ఇంగ్లీషు, ఫిజికల్ సైన్స్ స్కూల్ అసిస్టెంట్ పోస్టులకు కావలసిన అర్హతలను నిర్ణయించే ఉత్తర్వులను ఆలస్యంగా ప్రభుత్వం ఇచ్చింది. అప్పటికే డిఎస్సి 2002 నోటిఫికేషన్ వచ్చి పరీక్షలు జరిగాయి. ఫలితాలు వచ్చే క్రమంలో ఇన్ సర్వీస్ టీచర్లకు పదోన్నతులు ఆలస్యమైతే, డి.ఎస్.సి 2002 వారికి ఇంగ్లీష్, ఫిజికల్ సైన్స్ పోస్టుల్లో నియామకాలు ఇస్తే వారే సీనియర్లుగా మారుతారనే ఆందోళనను ఉపాధ్యాయ సంఘాలు ప్రభుత్వం దృష్టికి తెచ్చాయి. కనుక పదోన్నతుల తర్వాతే డి.ఎస్.సి నియామకాలు చేయాలని కోరిన మేరకు ప్రభుత్వం అంగీకరించింది. కానీ నూతన నియామకాల కన్నా ముందే అర్హతలను నిర్ణయించి 2002 మే నెలలో తగిన ఉత్తర్వులు ఇచ్చి విద్యా సంవత్సరం ప్రారంభించే లోగా



పదోన్నతులు పూర్తిచేయాలని , ఆ తర్వాత నూతన నియామకాలు జరుపాలని ప్రభుత్వం పదోన్నతులు, నియామకాల కౌన్సిలింగ్ కోసం షెడ్యూల్ విడుదల చేసింది. కానీ పదోన్నతులకు ఉపాధ్యాయుల అర్హతల విషయంలో కొందరు ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులు అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ను ఆశ్రయించగా పదోన్నతుల కౌన్సిలింగ్ షెడ్యూల్ వాయిదా పడింది. ఈలోగా డీఎస్సీ 2002 ఫలితాలు వచ్చాయి. స్కూల్ అసిస్టెంట్ అర్హతల కొరకు ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను ట్రిబ్యునల్ కొన్ని షరతులతో అనుమతించింది . ఇక కౌన్సిలింగ్ షెడ్యూలు అమలు చేయడమే తరువాయి. 1989, 1994, 1976, 1998 డిఎస్సి బ్యాచుల సెకండ్ గ్రేడ్ టీచర్లను నిరాశకు గురిచేస్తూ ప్రభుత్వం పదోన్నతుల షెడ్యూల్ ను వాయిదా వేస్తూ 15 – 9 – 2002 నాడు ఆదేశాలిచ్చింది.పదోన్నతుల షెడ్యూల్లో జాప్యంతో పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత తీరే పరిస్థితి లేదని, కనీసం నూతన నియామకాలు పూర్తిచేసి ఉపాధ్యాయుల కొరత తీర్చే ప్రయత్నం చేయాలని, డీఎస్సీ నియామకాల కోసం కౌన్సెలింగ్ షెడ్యూలు ను ప్రభుత్వం విడుదల చేసింది. కానీ రంగారెడ్డి జిల్లాకు చెందిన పదోన్నతి పొందబోయే కొంతమంది సెకండ్ గ్రేడ్ ఉపాధ్యాయులు ముందు డీఎస్సీ 2002 వారికి కౌన్సిలింగ్ నిర్వహిస్తే ఇన్సర్విస్ టీచర్లమైన తాము జూనియర్లు గా మారే ప్రమాదం ఉందని మరోసారి సమస్యను అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ ను ఆశ్రయించారు. ఆ మేరకు ట్రిబునల్ స్పందించి %బూా% 8812 /2022 ద్వారా వారి సీనియార్టీ తుదితీర్పుకు లోబడి ఉండాలని, డిఎస్సీ 2002 వారి నియామకాలను షరతులతో ఇవ్వాలని ప్రభుత్వానికి సూచించింది. ఆ మేరకు డిఎస్సి 2002 నియామక పత్రాలను "%ష్ట్రవ ంవఅఆశీతీ్ఎ ఖఅశ్రీశ్రీ ఎవ టఅఇఉవం ంబఎఎవవ్ఞ్ శ్ ష్ట్రవ శీట్ఏశీఎవ శీట తీవంబశ్రీ శీఊూా చీశీ% 8812/2002 " అనే షరతుతో ఇస్తూ 2002 అక్టోబర్ 17 నాడు పాఠశాలలో రిపోర్టు చేయుటకు ఆదేశాలిచ్చింది.

తరువాత అక్టోబర్ 20 నుంచి 24 వరకు పదోన్నతుల కోసం ప్రభుత్వం 16 –10 –2002 నాడు కౌన్సిలింగ్ షెడ్యూలు ను విడుదల చేసింది. వీరంతా నవంబర్ 1వ తేదీన విధుల్లో చేరాలని కూడా వివరణ ఇచ్చింది. అయితే పదోన్నతులకు నూతన నియామకాలకు మధ్య మూడు రోజుల వ్యవధి ఉన్నప్పటికీ ట్రిబ్యునల్ ఉత్తర్వుల ప్రకారము పదోన్నతులు పొందిన వారే సీనియర్లుగా మారుతారని ఉన్నతాధికారులు,ఉపాధ్యాయ సంఘాల నాయకత్వాలు చెప్పారు. కానీ 2009,2018, 2024లో జరిగిన ప్రధానోపాధ్యాయుల పదోన్నతుల సీనియార్టీ లిస్టులలో ఆనాటి ట్రిబ్యునల్ ఉత్తర్వులను పట్టించుకోకుండానే డిఎస్ సి 2002 నూతన నియామకపు వారినే సీనియర్లుగా పరిగణించి పదోన్నతులు ఇచ్చారు. ఈ విషయాన్ని పలుమార్లు బాధిత ఉపాధ్యాయులు ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ప్రభుత్వం స్పందించలేదు. దీనితో మనోవేదన గురైన కొందరు పదోన్నతులు పొందబోయే ఉపాధ్యాయులు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు కూడా డీఎస్సీ 2002 వారి కంటే ముందు నోషనల్ గా సీనియార్టీని పరిగణించాలని సూచించింది. అయినను ప్రభుత్వం జాప్యం చేస్తూ నోషనల్ సీనియార్టీ ఇవ్వకపోవడంతో వీరు పదోన్నతుల్లో తీవ్రంగా నష్టపోవడం జరుగుతుంది. పదోన్నతుల విషయాల్లో కూడా నష్టాన్ని పొందుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 7000 మంది ఉపాధ్యాయులకు ఈ అన్యాయం జరుగుతుంది. కనుక ప్రభుత్వం స్పందించి డీఎస్సీ 2002 బ్యాచ్ ఉపాధ్యాయుల కంటే ముందు ఇన్సర్విస్ ఉపాధ్యాయుల సీనియార్టీని పరిగణించడం ద్వారా న్యాయం చేస్తూ, కోర్టు ఉత్తర్వులను కూడా అమలు చేయాలని వారు కోరుతున్నారు. అధికారులు వెంటనే స్పందించి, కోర్టు ధిక్కారం జరుగకుండా చర్యలు తీసుకోవాలి. సర్వీసులో సీనియర్లుగా ఉన్న వారికి సహజ న్యాయం చేయాలి.

– వెనిగళ్ళ సురేష్,
99595 27340
అధ్యక్షుడు, టిపిటిఎఫ్, నిజామాబాద్ జిల్లా శాఖ

## స్నేహ సంపద

స్నేహానికి ఎల్లలు లేవు
స్నేహానికి పరిమితులు లేవు
స్నేహం ఒక మహా
ప్రవాహం
మధుర జ్ఞాపకాలు
స్నేహితులు

స్నేహం త్యాగాన్ని
కోరుతుంది
ఆప్యాయత ప్రేమను
కురిపిస్తుంది
స్నేహం సంతృప్తిని
కలిగిస్తుంది
అభివృద్ధిని చేకూరుస్తుంది


సన్మార్గంలో
పయనింపజేస్తుంది
స్నేహమేరా జీవితం
స్నేహమేరా శాశ్వతం
స్నేహానికన్న మిన్న ఈ
లోకాన లేదు

రచన
దేవులపల్లి రమేశ్,
సిద్దిపేట, నంగునూర్
*9963701294*




భక్తి

## విర్రవీగినవారికి నరకమే



ఒక మహా నగరంలో ధనవంతుడొకరు ఉన్నాడు. చుట్టూ సేవక జనంతో, నిత్య వైభోగాలతో అతని జీవితం సాగుతూ ఉండేది. అతని విలాసవంతమైన భోజనం బల్ల పైనుంచి జారి పడే ఆహార పదార్థాలు తిని బతకాలని చూసే వ్యక్తి ఒకడు ఉన్నాడు. ఆ నిరుపేద పేరు లాజరు. చినిగిన దుస్తులు, బక్కచిక్కిన దేహం, దాని నిండా గాయాలు, వాటిని నాకాలని అతని మీద ఎగబడే కుక్కలు. కానీ అతను ఎప్పుడూ తను లేనివాణ్ణని బాధపడడం కానీ, ఉన్నవాళ్ళను ద్వేషించడం కాని ఎరుగడు. కొన్నాళ్ళకు లాజరు చనిపోయాడు. అతణ్ణి దేవదూతలు పరిశుద్ధుల లోకానికి తీసుకువెళ్ళారు. దివ్య పురుషుడైన అబ్రహం చెంతన ఉంచారు. మరి కొన్నాళ్ళకు ధనవంతుడు కూడా మరణించాడు. అతణ్ణి నరకంలో, అగ్ని జ్వాలల మధ్య ఉంచారు. అక్కడ అతను ఎన్నో బాధలు భరిస్తున్నాడు. ఒకసారి అబ్రహం పక్కన కూర్చొని ఉన్న లాజరును ఆ ధనికుడు చూశాడు. "రక్షించు" అని కేకలు వేశాడు. "దప్పికతో నా నాలుక ఎండిపోయింది. కాబట్టి దయచేసి నా పట్ల కనికరం చూపించు. లాజరును పంపించు" అని అభ్యర్థించాడు. అప్పుడు అబ్రహం "నీవు భూలోకంలో ఉన్నప్పుడు నీ ఇష్టం వచ్చినట్టు ప్రవర్తించావు. ఎక్కువ సుఖభోగాలను అనుభవించావు. దాని ఫలితంగా ఇప్పుడు కష్టపడుతున్నావు. లాజరు భూలోకంలో ఎన్నో బాధలు, కష్టాలు అనుభవించి, ఇప్పుడు సుఖపడుతున్నాడు. ప్రతి వ్యక్తి తన క్రియలకు తగిన ప్రతిఫలాన్ని అనుభవించక తప్పదు" అన్నాడు. ధనవంతుడు ఎంతో బాధపడ్డాడు. తాను దేవుణ్ణి మరచి... అక్రమ కార్యాలు చేసినందుకు పశ్చాత్తాపపడ్డాడు.సిరిసంపదలు ఉన్నాయని విర్రవీగుతూ, కన్నూ మిన్నూ కానకుండా, పక్కవారిని ఈసడించే అహంకారులకు ఈ కథలో ఒక పెద్ద హెచ్చరిక ప్రతిధ్వనిస్తోంది. ఉన్నవాడు లేనివాడికి సాయపడాలి. సంపాదించడమే కాదు, అవసరంలో ఉన్నవారిని ఆదుకోవడం కూడా తెలియాలి. దానశీలత ఒక మహాకళ. ఎప్పుడైనా ఏదైనా మనం ఒకరికి ఇస్తేనే దేవుడు మనకూ ఇస్తాడు. ఇవ్వడానికి సంపదే అక్కరలేదు, ఇవ్వగలిగేవి ఇంకా చాలా ఉన్నాయి. సంపాదించడం నేరం కాదు కానీ... అవసరాల్లో ఉన్న ఇతరులను ఆదుకోవాలి అనేది ఈ కథలోని సారాంశం.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
9 | హైదరాబాద్ మంగళవారం 05 । ఆగస్టు । 2025



## జలదిగ్బంధంలో ప్రయాగ్‌రాజ్.. మునిగిన ఇళ్లు..భవంతులు



న్యూఢిల్లీ-నవభూమి: ఉత్తరాది రాష్ట్రాలను భారీ వర్షాలు ముంచెత్తుతున్నాయి. ఉత్తరప్రదేశ్‌లో కుండపోత వర్షం కురిసింది. ఈ వర్షానికి పలు నదులు ప్రమాదకరస్థాయిలో పొంగి పొర్లుతున్నాయి. ముఖ్యంగా గంగ, యమున నదులు ఉద్ధృతంగా ప్రవహిస్తున్నాయి. దీంతో నదీ పరివాహ ప్రాంతాల్లోకి భారీగా వరద నీరు వచ్చి చేరింది. ముఖ్యంగా వారణాసి, ప్రయాగ్‌రాజ్ నగరాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. అనేక ఇళ్లు నీట మునిగాయి. జనజీవనం స్తంభించిపోయింది. పలువురు స్థానికులు ఇళ్లను వదిలి సురక్షిత ప్రాంతాలకు తరలిపోతున్నారు.
ఈ క్రమంలో అక్కడ ప్రభాస్ నటించిన బాహుబలి చిత్రంలోని శివగామి సీన్ రిపీటైంది. ఆ సినిమాలో శివగామి దేవి (రాజమాత) నీటిలో మునిగిపోతున్న మహేంద్ర బాహుబలిని తన రెండు చేతులతో పైకి లేపి కాపాడటానికి ప్రయత్నించిన విషయం తెలిసిందే. అలా చుట్టూ వరద నీటితో నిండిన ప్రాంతం నుంచి ఓ వ్యక్తి తన నెలల పసికందును తన రెండు చేతులతో పైకి ఎత్తుకుని సురక్షిత ప్రాంతానికి వెళ్లారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి.

## తాగిన మత్తులో.. 30 మందిని కారుతో ఢీకొట్టిన ఆర్మీ అధికారి



ముంబై-నవభూమి: ఒక ఆర్మీ అధికారి మద్యం సేవించి కారు డ్రైవ్ చేశాడు. తాగిన మత్తులో సుమారు 30 మందిని కారుతో ఢీకొట్టాడు. అదుపుతప్పిన ఆ కారు డ్రైనేజీలోకి దూసుకెళ్లింది. ఈ నేపథ్యంలో స్థానికులు ఆ ఆర్మీ అధికారిని చుట్టుముట్టి కొట్టారు. అక్కడకు చేరుకున్న పోలీసులకు అతడ్ని అప్పగించారు. మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో ఈ సంఘటన జరిగింది. 40 ఏళ్ల హర్ష్‌పాల్ మహాదేవ్ వాగ్మారే ఆర్మీ అధికారి. అస్సాంలో విధులు నిర్వహిస్తున్న ఆయన నాలుగు రోజులు సెలవుపై మహారాష్ట్రకు వచ్చాడు.కాగా, ఆదివారం రాత్రి 8.30 గంటల సమయంలో ఆర్మీ అధికారి హర్ష్‌పాల్ మహాదేవ్ నాగ్‌పూర్‌లోని నాగర్ధాన్‌లోని దుర్గా చౌక్ మీదుగా హమ్లాపురికి కారులో వెళ్తున్నాడు. అయితే మద్యం సేవించిన ఆయన కారును నిర్లక్ష్యంగా డ్రైవ్ చేశాడు. వాహనంపై నియంత్రణ కోల్పోవడంతో సుమారు 30 మందిని ఢీకొట్టాడు. ఆ తర్వాత డ్రైనేజీలోకి కారు దూసుకెళ్లి బోల్తా పడింది.మరోవైపు ఈ సంఘటనపై స్థానికులు ఆగ్రహించారు. మద్యం సేవించి ఉన్న ఆర్మీ అధికారి హర్ష్‌పాల్ మహాదేవ్‌ను కారు నుంచి బయటకు లాగారు. గాయపడిన ఆయనపై దాడి చేశారు. ఇంతలో పోలీసులు అక్కడకు చేరుకున్నారు. ఆ ఆర్మీ అధికారిని అదుపులోకి తీసుకున్నారు. ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. స్థానికంగా కలకలం రేపిన ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## తల్లి మొబైల్ ఫోన్ కొనడంలేదని.. కొండ పైనుంచి దూకి యువకుడు మృతి



ముంబై-నవభూమి: ఒక యువకుడు మొబైల్ ఫోన్ కొనాలని తల్లిని పలుమార్లు అడిగాడు. అయితే ఆమె నిరాకరించింది. ఈ నేపథ్యంలో కొండ పైనుంచి కిందకు దూకాడు. తీవ్రంగా గాయపడి మరణించాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మహారాష్ట్రలోని ఛత్రపతి శంభాజీనగర్‌లో ఈ సంఘటన జరిగింది. 16 ఏళ్ల అథర్వ గోపాల్ టేడే, పోలీస్ నియామక పరీక్ష కోసం ప్రిపేర్ అవుతున్నాడు. తనకు మొబైల్ ఫోన్ కొని ఇవ్వాలని తల్లిని పలుమార్లు అడిగాడు. అయితే ఆమె ప్రతిసారి నిరాకరించింది.%కాగా, గోపాల్ ఆదివారం కూడా మొబైల్ ఫోన్ కొనమని తన తల్లిని మరోసారి అడిగాడు. ఆమె నిరాకరించింది. దీంతో ఇంటి నుంచి బయటకు వెళ్లిపోయాడు. టిస్‌గావ్‌లోని కొండపైకి ఎక్కి అక్కడి నుంచి కిందకు దూకాడు.మరోవైపు గమనించిన స్థానికులు తీవ్రంగా గాయపడిన గోపాల్‌ను వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. అయితే అతడు అప్పటికే మరణించినట్లు డాక్టర్లు తెలిపారు. ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్ అధికారి వెల్లడించారు.

## సనాతన బానిసత్వాన్ని అంతంచేసే ఆయుధం అదొక్కటే.. కమల్ హాసన్

న్యూఢిల్లీ-నవభూమి:నియంతృత్వాన్ని, సనాతన బానిసత్వాన్ని అంతం



చేయగల ఏకైక ఆయుధం విద్య మాత్రమేనని ప్రముఖ నటుడు, మక్కల్ నీది మైయమ్ పార్టీ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడుకమల్ హాసన్ అన్నారు. సినీ నటుడు సూర్య కు ఎడ్యుకేషన్ చారిటీ అయిన అగరం ఫౌండేషన్ ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.ప్రజలు మరే ఆయుధాన్ని చేతిలోకి తీసుకోకుండా కేవలం విద్యను మాత్రమే గట్టిగా పట్టుకోవాలని కమల్ హాసన్ సూచించారు. విద్య లేకుండా మనం గెలవలేమని, బహుసంఖ్యాక మూరు?లు (మూదర్గల్) మనలను ఓడించగలరని వ్యాఖ్యానించారు. అందుకే మనం విద్యను గట్టిగా పట్టుకోవాలని అన్నారు. విద్యా వ్యవస్థలు, సామాజిక సాధికారతపై ప్రభుత్వం పెట్టుబడులు పెట్టాల్సిన అవసరాన్ని ఆయన గుర్తుచేశారు.ఇక 2017 నుంచి అమల్లో ఉన్న 'నీట్' విధానాన్ని కమల్ హాసన్ తీవ్రంగా విమర్శించారు. ఇది ఆర్థికంగా వెనుకబడిన, అణగారిన వర్గాల విద్యార్థుల వైద్య విద్య కలలను నాశనం చేసిందని ఆవేదన వ్యక్తంచేశారు. సామాజిక సేవ అనేది ఒక ముళ్ల కిరీటమని అన్నారు. సినిమాలో మంచి నటనకు కిరీటం లభిస్తుందని, సామాజిక సేవకు మాత్రం ముళ్ల కిరీటం లభిస్తుందని వ్యాఖ్యానించారు.ఆ ముళ్ల కిరీటాన్ని ధరించడానికి బలమైన హృదయం కావాలని కమల్ హాసన్ అన్నారు. సామాజిక సేవను ఎవరూ మన కోసం చేయరని, మనమే చేయాలని సూచించారు. నాయకత్వం అంటే ఒక స్థానంలో కూర్చుని పాలించడం కాదని, సమాజంలో కనిపించకుండా సేవ చేయడమని కమల్ హాసన్ అన్నారు.

## దారి తప్పిన విమానం.. రాజస్థాన్ సీఎంకు తప్పిన ప్రమాదం


న్యూఢిల్లీ-నవభూమి:రాజస్థాన్ సీఎం భజన్ లాల్ శర్మకు షాకింగ్ అనుభవం ఎదురైంది. ఆయన ప్రయాణిస్తున్న చార్టర్డ్ విమానం దారి తప్పింది. ఎయిర్ ఫోర్స్ స్టేషన్‌లో ల్యాండ్ అవ్వాల్సిన విమానం పొరపాటున సివిల్ ఎయిర్‌స్ట్రిప్‌లో ల్యాండ్ అయింది . ఈ ఘటనకు పైలట్ల పొరపాటే కారణమని తేలింది. ఈ ఘటన గత గురువారం రోజు సాయంత్రం చోటుచేసుకోగా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.రాజస్థాన్ సీఎం భజన్ లాల్ శర్మ గత నెల 31న ఢిల్లీ నుంచి ఫలోడికి చార్టర్డ్ 2000 ఫాల్కన్ విమానంలో ప్రయాణించారు. షెడ్యూల్ ప్రకారం ఆ విమానం ఫలోడి ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లోని ఎయిర్‌స్ట్రిప్‌లో ల్యాండ్ కావాల్సి ఉంది. అయితే, విమానం దానికి సమీపంలోని సివిల్ ఎయిర్‌స్ట్రిప్‌లో ల్యాండ్ అయ్యింది. పైలట్లు వెంటనే తప్పు గుర్తించి విమానాన్ని ఫలోడి ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌కు తీసుకెళ్లారు. అయితే ఈ సంఘటనపై డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) తీవ్రంగా స్పందించింది. దీనిపై పూర్తి స్థాయిలో దర్యాప్తునకు ఆదేశించింది. పైలట్లు రన్‌వేను తప్పుగా గుర్తించడం వల్లే ఈ పొరపాటు జరిగినట్లు గుర్తించి పైలట్లను ఫ్లయింగ్ డ్యూటీ నుంచి తొలగించింది.

## తేజస్వికి బిగ్ షాక్...: 'రెండో' ఎపిక్ కార్డును వెంటనే అప్పగించాలని ఈసీ ఆదేశం



న్యూఢిల్లీ-నవభూమి: బీహార్ రాజకీయాల్లో మరోసారి రసవత్తరమైన వివాదం చోటుచేసుకుంది. రాష్ట్రీయ జనతా దళ్ (ఆర్జేడీ) నాయకుడు తేజస్వీ యాదవ్ రెండు వేర్వేరు ఓటర్ ఐడీ కార్డులు కలిగి ఉన్నారనే ఆరోపణలపై భారత ఎన్నికల సంఘం (ఈసీ) ఆయనకు నోటీసులు జారీ చేసింది. ముఖ్యంగా ఆయన వద్ద ఉన్న రెండో ఎపిక్ కార్డును దర్యాప్తు కోసం తమకు వెంటనే అప్పగించాలని ఆదేశాలు కూడా జారీ చేయగా.. ఈ వివాదం రాష్ట్రవ్యాప్తంగా చర్చకు దారి తీసింది. ఓటరు జాబితా నుంచి తన పేరునే తొలగించారంటూ తేజస్వీ యాదవ్ ఆరోపణలు చేసిన రెండ్రోజుల్లోనే రెండు ఐడీ కార్డులు ఉన్నట్లు తేలడం గమనార్హం.తేజస్వీ యాదవ్ ఆదివారం రోజు ఒక మీడియా సమావేశం ఏర్పాటు చేసి మరీ.. ఓ పెద్ద స్క్రీన్‌పై తన ఫోన్‌ను కనెక్ట్ చేసి ఓటర్ల జాబితాలో తన పేరు కోసం వెతికే ప్రయత్నం చేశారు. తన ఎలక్టోరల్ ఫోటో ఐడెంటిటీ కార్డ్ (%ఖూ×జ%) నంబర్‌ను ఎంటర్ చేసినప్పుడు ఆయన పేరుతో ఎలాంటి గుర్తింపు కార్డు కనిపించలేదు. నో రికార్డ్స్ ఫౌండ్ అనే సందేశం వచ్చింది. ఇదంతా అందరికీ కనిపించేలా.. ముఖ్యంగా మీడియాలో ప్రముఖంగా వార్తలు వచ్చేలా దీన్ని అందరికీ చూపించారు. ముఖ్యంగా నేరుగా బూత్ స్థాయి అధికారే తన వద్దకు వచ్చి దరఖాస్తు స్వీకరించారని.. అయినా తన పేరు ఓటరు జాబితాలో కనిపించడం లేదని వెల్లడించారు. ఇలా అయితే తాను ఎన్నికల్లో ఎలా పోటీ చేయాలంటూ ఈసీని ప్రశ్నించారు.అయితే ఈయన చేసిన కామెంట్లను ఈసీ గంటల వ్యవధిలోనే ఖండించింది. తేజస్వీ యాదవ్ పేరు సీరియల్ నంబర్ 416 వద్ద స్పష్టంగా నమోదై ఉందని.. 2020 ఎన్నికల్లో ఆయన నామినేషన్ పత్రాల్లో పేర్కొన్న %=ూదీ%0456228 అనే ఎపిక్ నంబర్ సరైనదేనని ఈసీ తేల్చి చెప్పింది. అయితే తేజస్వీ యాదవ్ ఒక మీడియా సమావేశంలో ప్రస్తావించిన %=ూదీ%2916120 అనే మరో ఎపిక్ నంబర్ అధికారికంగా ఎన్నికల సంఘం వద్ద నమోదు కాలేదని, అది చెల్లనిదని కూడా తెలిపింది. అంతేకాకుండా తేజస్వీ యాదవ్ తన ప్రెస్ మీట్‌లో చూపించిన రెండో కార్డును వెంటనే తమకు అప్పగించి.. ఈ విషయంలో సహకరించాలని ఆదేశించింది. ఈ పరిణామం బీహార్‌లో అధికార పక్షం, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధానికి దారితీసింది.బీజేపీ నాయకులు తేజస్వీ యాదవ్ రెండు ఓటర్ ఐడీ కార్డులు కలిగి ఉన్నారని, ఎన్నికల సంఘంపై నిందలు మోపడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఒకవైపు తమ పేరు ఓటర్ల జాబితాలో లేదని ఆరోపించిన తేజస్వి.. మరోవైపు రెండు ఎపిక్ కార్డులను కలిగి ఉండటంపై అనేక అనుమానాలు రేకెత్తుతున్నాయి. ఇది కేవలం ఒక వ్యక్తికి సంబంధించిన సమస్య కాదని, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతకు సంబంధించిన అంశమని విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. మొత్తం వివాదంపై ఈసీ దర్యాప్తు పూర్తయితేనే దీని వెనుక ఉన్న వాస్తవాలు బయటపడతాయని భావిస్తున్నారు.

## కృష్ణుడే మొదటి మధ్యవర్తి కాబట్టి.. వృందావన్ ఆలయ వివాదంపై సుప్రీంకోర్టు వ్యాఖ్యలు




మధుర-నవభూమి:ఉత్తర్ ప్రదేశ్‌లో మధుర సమీపంలో ఉన్న వృందావనం శ్రీ బాంకే బిహారి ఆలయ వివాదంపై సర్వోన్న న్యాయస్థానం సోమవారం కీలక వ్యాఖ్యలు చేసింది. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్డినెన్స్‌కు సంబంధించి వివాదాన్ని పరిష్కరించేందుకు మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించాలని సూచించింది. అంతేకాదు, శ్రీకృష్ణుడే మనకు మొదటి మధ్యవర్తి అని పేర్కొంది. బాంకే బిహార్ ఆలయ పునఃనిర్మాణం కోసం రూ.500 కోట్లతో ఉత్తర్ ప్రదేశ్ ప్రభుత్వం ప్రణాళికను రూపొందంచింది. ఇందుకోసం ఆర్డినెన్స్‌ను తీసుకురాగా.. దీనిపై ఆలయ ట్రస్ తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేయడంతో వివాదానికి దారితీసింది. ఈ పంచాయతీ సుప్రీంకోర్టుకు చేరడంతో విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా 'భగవాన్ కృష్ణ మొదటి మధ్యవర్తి... దయచేసి ఈ విషయాన్ని మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించండి"అని దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. ప్రభుత్వం, ఆలయ ట్రస్ట్ మధ్య చర్చల కోసం ఓ కమిటీ నియమించాలని సూచించింది.అయితే, ముందుగా ఆర్డినెన్స్ రాజ్యాంగబద్ధతను పరీక్షించాలని అలహాబాద్ హైకోర్టును ఆదేశించింది. ప్రభుత్వంపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ అంత హడావుడిగా ఆర్డినెన్స్ తీసుకురావాల్సిన అవసరం ఏంటి? అని ప్రశ్నించింది. అలాగే, ఆలయ నిధుల వినియోగానికి మే 15న సుప్రీంకోర్టు ఇచ్చిన అనుమతిపై కూడా ధర్మాసనం తీవ్రంగా స్పందించింది. 'ఆ తీర్పును నిలిపివేస్తున్నాం.. రిటైర్డ్ హైకోర్టు లేదా రిటైర్డ్ సీనియర్ జిల్లా న్యాయమూర్తిని ఆలయ నిర్వహణ ట్రస్టీగా నియమించాలి' అని జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాఘ్చీల ధర్మాసనం పేర్కొంది.'ఈ మధ్యంతర కమిటీ ఆలయ నిర్వహణ బాధ్యతలను చూసుకుని... భక్తుల సౌకర్యం కోసం మౌలిక సౌకర్యాల కల్పనకు నిధులను వినియోగిస్తుంది' అని కోర్టు స్పష్టం చేసింది. ఆర్డినెన్స్‌ను సవాల్ చేయడానికి, ఆలయ కార్యకలాపాల్లో ప్రభుత్వ జోక్యాన్ని నిలిపివేయాలని కోరే అర్హత ఆలయ ట్రస్ట్‌కు ఉందని తెలిపంది.ఉత్తర్ ప్రదేశ్ ప్రభుత్వ తరఫున హాజరైన అడిషినల్ సొలిసిటర్ జనరల్ కేఎం నటరాజ్‌ను ఈ ప్రతిపాదనపై యూపీ ప్రభుత్వంతో చర్చించి, మంగళవారం ఉదయం 10:30లోగా సమాధానం ఇవ్వాలని ధర్మాసనం ఆదేశించింది.ఇక, వాదనల సమయంలో ఆలయ నిర్వహణ నుంచి తమను ఆర్డినెన్స్ ద్వారా ప్రభుత్వం తొలగించిందని, తమకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండానే ఆర్డినెన్స్ ఆమోదించిందని ఆలయ ట్రస్టీ కోర్టుకు తెలియజేశారు. దీంతో యూపీ ప్రభుత్వం తీరుపై సుప్రీంకోర్టు అసహనం వ్యక్తం చేసింది. ఒక పబ్లిక్ నోటీసు అయినా జారీ చేయలేకపోయారా? అంటూ జస్టిస్ సూర్యకాంత్ ప్రశ్నించారు.

## షోలే చిత్రానికి 50 ఏళ్లు.. పార్లమెంట్‌లో హేమామాలినీ ఏమన్నారంటే




న్యూఢిల్లీ-నవభూమి: సూపర్‌హిట్ బాలీవుడ్ ఫిల్మ్ షోలే చిత్రం రిలీజై 50 ఏళ్లు అయ్యింది. అప్పట్లో బాక్సాఫీసు రికార్డులు తిరగరాసిం ది. యాక్షన్, డైలాగ్స్‌తో ఆ ఫిల్మ్ సెన్సేషన్ క్రియేట్ చేసింది. ఆ ఫిల్మ్‌లో ధర్మేంద్ర, అమితాబ్, హేమామాలినీ అంజద్ ఖాన్ ప్రధాన పాత్రలు పోషించారు. అయితే డ్రీమ్‌గర్ల్ హేమామాలినీ ప్రస్తుతం లోక్‌సభలో ఎంపీగా కొనసాగుతున్న విషయం తెలిసిందే. షోలే చిత్రానికి 50 ఏళ్లు నిండిన నేపథ్యంలో ఆమె సెలబ్రేట్ చేసుకుంది. యూపీలోని మథుర నియోజకవర్గానికి చెందిన ఆ అందాల నటి ఇవాళ పార్లమెంట్ ఆవరణలో షోలే చిత్రం గురించి మాట్లాడారు.
విలేఖరి అడిగిన ప్రశ్నకు బదులిస్తూ.. షోలే చిత్రంలో నటించడం గొప్ప అనుభూతి అని హేమామాలినీ పేర్కొన్నారు. షోలే చిత్రం కోసం పనిచేస్తున్న సమయంలో.. అప్పుడు ఆ ఫిల్మ్ అంత పెద్ద హిట్ అవుతుందని అనుకోలేదన్నారు. ఆ రోజులు వేరు అని, ఇప్పుడు మరో షోలే చిత్రాన్ని చేయడం కష్టమే అని హేమామాలినీ తెలిపారు. షోలే చిత్రం రిలీజై 50 ఏళ్లు అవ్వడం అంటే ఓ సంతోషకరమైన మైలురాయిని దాటినట్లు ఆమె చెప్పారు. ఆ ఫిల్మ్‌లో చేసిన అనుభవం చిరకాలం గుర్తుండిపోతుందని డ్రీమ్‌గర్ల్ తెలిపింది.

## వేగం పెంచిన భూమి.. ఇంకా ఫాస్ట్‌గా తిరుగుతోందట..



న్యూఢిల్లీ-నవభూమి:భూమిపై రాత్రి పగలు ఎలా ఏర్పడుతుందో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. భూమి తన చుట్టూ తాను పడమర నుంచి తూర్పు వైపునకు తిరిగితే రాత్రి పగళ్లు ఏర్పడతాయి. భూమి ఒకసారి ఇలా తన చుట్టూ తాను తిరగడానికి సరిగ్గా 24 గంటలు లేదా 86,400 సెకన్ల సమయం పడుతుంది. ఇప్పటివరకు అంతా బాగానే ఉంది. కానీ ఈ మధ్య భూమి స్పీడు పెంచిందట. దీని కారణంగా రోజు వ్యవధి తగ్గుతోందని శాస్త్రవేత్తలు గుర్తించారు. మరి భూమి ఎందుకు వేగంగా తిరుగుతోంది? ఈ మార్పు వల్ల మానవాళికి జరిగే అనార్థాలేంటి? సైంటిస్టులు ఎందుకు ఆందోళన చెందుతున్నారు? అనే విషయాలు ఇప్పుడు తెలుసుకుందాం.ఈ మధ్య కాలంలో భూమి తన చుట్టూ తాను తిరిగే వేగం పెరిగిందని సైంటిస్టులు చెబుతున్నారు. దీనివల్ల రోజులు చిన్నగా మారుతున్నాయట. ఒక రోజులో కొన్ని మిల్లీ సెకన్ల ( 1.3 నుంచి 1.5 మిల్లీ సెకన్లు ) పాటు తగ్గుపోతోందట. అయితే ఇది మన రోజువారీ కార్యకలాపాలకు ఎలాంటి ఇబ్బంది కలిగించదు. కానీ శాస్త్రవేత్తలు మాత్రం ఈ పరిణామంపై ఆందోళన చెందుతున్నారు. ఇలా జరగడం వల్ల సాంకేతికంగా, సైంటిఫిక్ పరంగా ఇబ్బందులు తలెత్తుతాయని చెబుతున్నారు. ఇప్పటికే జులై 9, జులై 22న రోజులో కొన్ని మిల్లీ సెకన్లు తగ్గాయని పేర్కొన్నారు. ఆగస్టు 5న కూడా మరోసారి ఇలా జరిగే అవకాశాలు ఉన్నాయని చెబుతున్నారు.
భూ భ్రమణ వేగం పెరగడం వల్ల.. అటామిక్ క్లాక్స్, సోలార్ టైమ్ మధ్య తేడా ఏర్పడుతుంది. కో-ఆర్డినేటెడ్ యూనివర్సల్ టైమ్ ను నిర్వహించడానికి అటామిక్ క్లాక్స్‌ను ఉపయోగిస్తారు. యూటీసీ అనేది ప్రపంచం మొత్తం ఒకేలా ఉండే స్టాండర్డ్ టైమ్. ప్రపంచంలో ఉన్న అన్ని టైమ్ జోన్లకు ఒక ఆధారంగా (రిఫరెన్స్) ఉంటుంది.ఇది సైంటిఫిక్ డేటా, నావిగేషన్, కమ్యూనికేషన్స్, టైమ్ కీపింగ్ సిస్టమ్స్ (మెకానికల్ టైమ్ క్లాక్, ఎలక్ట్రానిక్ టైమ్ క్లాక్స్, వెబ్ టైమ్ ట్రాకింగ్ సాఫ్ట్‌వేర్, మొబైల్ టైమ్ ట్రాకింగ్ యాప్స్, బయోమెట్రిక్ టైమ్ క్లాక్స్ వంటివి ).. వంటివి అన్ని ప్రాంతాల్లో ఒకేలా ఉండేందుకు యూటీసీని ఉపయోగిస్తారు. మన ఫోన్లు, కంప్యూటర్లు, జీపీఎస్ సిగ్నళ్లు, సర్వర్లు అన్ని ఈ టైమ్‌నే అనుసరిస్తాయి.

**నెగెటివ్ లీప్ సెకన్..**

అటామిక్ క్లాక్స్, సోలార్ టైమ్ మధ్య ఏర్పడ్డ తేడాను అధిగమించడానికి యూటీసీలో మార్పులు చేయాల్సి ఉంటుంది. అందులో భాగంగా నెగెటివ్ లీప్ సెకన్‌ను తీసుకువస్తారు. 2035 నాటికి నెగెటివ్ లీప్ సెకన్ తీసుకురావడంపై అంతర్జాతీయంగా చర్చలు జరుగుతున్నాయి. అంటే రోజు లోంచి ఒక సెకన్‌ను తీసేస్తారు. ఇలా చేయడం వల్ల మరికొన్ని సమస్యలు తలెత్తుతాయి.
అత్యంత కచ్చితమైన సమయంపై ఆధారపడి పనిచేసే.. జీపీఎస్ ఉపగ్రహాలు, టెలీకమ్యూనికేషన్ నెట్వర్క్‌లు, ఆర్థిక లావాదేవీలు వంటి సున్నితమైన వ్యవస్థలకు ఇబ్బంది కలుగుతుంది. ఈ సిస్టమ్స్ సరిగా నిర్వహించకపోతే.. పనిచేయకపోవడమో లేదా ఎర్రర్లు వచ్చే ప్రమాదం ఉంది. విమానాలు, రాకెట్ ప్రయోగాలకు, ఉపగ్రహాలకు కచ్చితమైన టైమ్ కావాలి. కొంచెం సమన్వయం కుదరకపోయినా.. సాటిలైట్ ఆపరేషన్లు, విమాన ల్యాండింగ్‌లు ప్రభావితం అవుతాయి.1972 నుంచి 27 పాజిటివ్ లీప్ సెకన్లను యాడ్ చేశారు. దానివల్ల చాలా ఇబ్బందులు ఎదుర్కోవలసి వచ్చింది. తాజా పరిణామం మళ్లీ బగ్ భయాలను కలగజేస్తోంది. బగ్ లేదా మిలీనియమ్ బగ్ అని కూడా పిలుస్తారు. ఇది కంప్యూటర్లలో వచ్చే ఒక సాంకేతిక 1970లు, 1980లలో తయారుచేసిన కంప్యూటర్లలో సంవత్సరాలను కేవలం రెండు అంకెల్లో రాసేవారు. అంటే 1999ని 99 అని చూపించేవారు. అప్పట్లో మెమొరీ చాలా ఖరీదైనది కాబట్టి.. స్పేస్ సేవ్ చేయడం కోసం.. ఇలా చేసేవారు.

## భర్త ఆదాయాన్ని భార్య తెలుసుకోవచ్చు




న్యూఢిల్లీ-నవభూమి: తన భర్త వాస్తవ ఆర్థిక పరిస్థితిని బ్యాంకు అధికారుల ద్వారా భార్య తెలుసుకోవచ్చునని ఢిల్లీ హైకోర్టు సోమవారం తీర్పు వెలువరించింది. ఈ మేరకు జస్టిస్ రవీంద్ర దుడేజా 11 పేజీల తీర్పును ఇచ్చారు. క్రిమినల్ ప్రొసిజర్ కోడ్ 311 అనుసరించి ఆయనపైవిధంగా తీర్పు ఇచ్చారు. గతంలో ఇదే అంశంపై ఆమె ఫ్యామిలీ కోర్టును ఆశ్రయించారు. అయితే ఆమె అభ్యర్థనను ఫ్యామిలీ కోర్టు కొట్టివేసిన సంగతి తెలిసిందే. ఆ క్రమంలో ఢిల్లీ హైకోర్టును ఆమె ఆశ్రయించారు.ఈ కేసులో తీర్పుపై జస్టిస్ రవీంద్ర దుడేజా స్పందిస్తూ.. పిటిషనర్ కోరిన సాక్ష్యాలు, పత్రాలు చూపక పోవడం అసంబద్ధమైన అంశమని వ్యాఖ్యానించారు. ఇవి భార్య భరణానికి సంబంధించి.. ప్రత్యక్ష ప్రభావాన్ని నిర్ణయిస్తాయని పేర్కొన్నారు. భర్తలు తరచుగా తమ వాస్తవ ఆదాయాలను భార్యల వద్ద గోప్యంగా ఉంచి.. భరణ బాధ్యతలను ఎగవేస్తుంటారని అభిప్రాయపడ్డారు. భార్యాభర్తల మధ్య విభేదాలు ఉన్నప్పుడు.. చాలా సార్లు భర్తలు తమ వాస్తవ ఆదాయాన్ని చూపించకుండా ఉంటారని వివరించారు.తన భార్యకు చట్టబద్ధమైన బకాయలు చెల్లించకుండా ఉండటానికి వారి ఆస్తులను సైతం బదిలీ చేస్తుంటారని సోదాహరణగా పేర్కొన్నారు. 2012, ఫిబ్రవరి 16వ తేదీన పిటిషనర్ భార్య, ప్రతివాది భర్త వివాహం చేసుకున్నారు. తన వివాహం తర్వాత భర్తతోపాటు అతడి కుటుంబ సభ్యులు కట్నం కోసం తనపై గృహ హింసకు పాల్పడ్డారని ఆమె ఆరోపించింది.ఆ క్రమంలో అత్తింటి వారిపై ఆమె తీవ్ర ఆరోపణలు చేసింది. వివాహం సందర్భంగా తన కుటుంబం చెల్లించిన నగదు, నగలు తిరిగి ఇవ్వకుండా తనను వదిలించుకున్నారని తెలిపారు. భర్త ఆదాయాన్ని బహిర్గతం చేయాలని.. అతడి ఆస్తులకు సంబంధించిన పత్రాలను కోర్టు ఎదుట ఉంచాలని ఈ సందర్భంగా తన పిటిషన్‌లో ఆమె స్పష్టం చేసింది.మరోవైపు తన భర్త పేరుతో ఉన్న ఆస్తులను అతడి తల్లికి బదిలీ చేశారంటూ ఆ పిటిషన్‌లో వివరించింది. అంటే తన భర్త.. తన ఆస్తులను వెల్లడించకుండా ఉండేందుకు ఈ విధంగా వ్యవహరించారని తన పిటిషన్‌లో ఆమె స్పష్టం చేసింది. అలాగే ఆమె భర్త తరఫున న్యాయవాదులు సైతం కోర్టులో తమ వాదనలు వినిపించారు. ఈ వాదనలు, ప్రతివాదనలు అనంతరం ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి పైవిధంగా తీర్పును వెలువరించారు.

## సీఎంకు పరోక్షంగా చురకలు అంటించిన డిప్యూటీ సీఎం..



బెంగుళూరు-నవభూమి:కర్ణాటక రాజకీయాల్లో అధికార భాగస్వామ్యంపై కొనసాగుతున్న చర్చ మరోసారి తెరపైకి వచ్చింది. కర్ణాటక ఉప ముఖ్యమంత్రి, కాంగ్రెస్ నాయకుడు డీకే శివకుమార్ ఢిల్లీలో జరిగిన ఒక పార్టీ కార్యక్రమంలో మాట్లాడుతూ చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో తీవ్ర కలకలం సృష్టించాయి. కొంతమంది అధికారాన్ని పంచుకోవడానికి ఇష్టపడరంటూ ఆయన వ్యాఖ్యానించారు. ఈ కామెంట్లు పరోక్షంగా ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను ఉద్దేశించి చేసినవేనని విశ్లేషకులు భావిస్తున్నారు.
ఢిల్లీలో జరిగిన ఈ సమావేశంలో డీకే శివకుమార్ మొదట కాంగ్రెస్ నాయకురాలు సోనియా గాంధీని ప్రశంసించారు. 2004లో ప్రధానమంత్రి పదవిని స్వీకరించడానికి ఆమె నిరాకరించి గొప్ప త్యాగం చేశారని గుర్తు చేశారు. ఈ సందర్భంలోనే ఆయన మాట్లాడుతూ.. అధికారం అనేది ఒక బలం అని తెలిపారు. అది మనకు లభించినప్పుడు దానిని పంచుకోవడానికి మనం సిద్ధంగా ఉండాలని చెప్పుకొచ్చారు. ఇది పార్టీని, ప్రజలను బలోపేతం చేస్తుందన్నారు. కానీ కొంతమంది.. కనీసం చిన్న పదవిని కూడా పంచుకోవడానికి సిద్ధంగా ఉండరని వ్యాఖ్యానించారు. సోనియా గాంధీ ప్రధాని అయ్యే అవకాశాన్ని వదులుకున్నారని చెప్పడం ద్వారా పదవిని పట్టుకోని వేలాడొద్దు అనే భావన వ్యక్తమయ్యేలా డీకే వ్యాఖ్యలు ఉన్నాయి.
అంతేకాకుండా శివకుమార్ తన రాజకీయ జీవితం, పార్టీ కోసం తాను చేసిన కృషి గురించి కూడా ఈ వేదికపై వివరించారు. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి తాను ఎంతో శ్రమించానని పరోక్షంగా గుర్తు చేశారు. కర్ణాటక ముఖ్యమంత్రి పదవిగా ఐదేళ్లపాటు తానే కొనసాగుతానని సిద్ధరామయ్య ఇటీవల చేసిన వ్యాఖ్యలకు ప్రతిస్పందనగా డీకే శివకుమార్ ఇలా స్పందించి ఉంటారని అందరూ భావిస్తున్నారు.
ప్లీజ్.. మా ఆయన్ని ఇండియాకు పంపేయండి.. భారతీయ మహిళ

**చెరో రెండున్నరేళ్లు..?**

గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించిన తర్వాత ముఖ్యమంత్రి పదవి కోసం సిద్ధరామయ్య, డీకే శివకుమార్ మధ్య తీవ్రమైన పోటీ నెలకొన్న విషయం తెలిసిందే. పార్టీ అధిష్టానం జోక్యంతో.. సిఎం పదవిని సిద్ధరామయ్యకు అప్పగించి, డీకే శివకుమార్‌కు ఉప ముఖ్యమంత్రి పదవితో పాటు కీలకమైన శాఖలను అప్పగించారు. అప్పటి నుంచి ఇద్దరి మధ్య అధికార పంపిణీపై ఒక రహస్య ఒప్పందం కుదిరిందని, 2.5 సంవత్సరాల తర్వాత డీకే శివకుమార్ ముఖ్యమంత్రి అవుతారని ఊహాగానాలు కొనసాగుతూనే ఉన్నాయి. అయితే ఇటీవల సీఎం సిద్ధరామయ్య ఈ ఊహాగానాలను కొట్టిపారేస్తూ.. తాను పూర్తి ఐదేళ్ల పదవీ కాలం ముఖ్యమంత్రిగా కొనసాగుతానని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో డీకే శివకుమార్ చేసిన వ్యాఖ్యలు మళ్లీ ఆ వివాదాన్ని ప్రజల ముందుకు తీసుకొచ్చాయి.

## లక్షలాది భారతీయుల ఖాతాలపై కీలక నిర్ణయం

న్యూఢిల్లీ-నవభూమి:అదే సమయంలో వచ్చిన ఫిర్యాదులపై సైతం ఈ సంస్థ స్పందించింది. వాట్సప్ వేదికగా చేసుకుని.. దానిని దుర్వినియోగం చేస్తుందనే విషయాన్ని గుర్తించినట్లు చెప్పింది. ఇక భారత్‌లోని వినియోగదారుల నుంచి అందిన ఫిర్యాదులను సైతం పరిష్కరించినట్లు ఈ సంస్థ తెలిపింది. జూన్ మాసంలో 23,596 ఫిర్యాదులు అందాయని.. వాటిలో 1,001 ఖాతాపై చర్యలు తీసుకున్నట్లు చెప్పింది.అయితే అందిన ఫిర్యాదుల్లో కొన్ని బ్యాన్ అప్పీళ్లకు లింక్ చేయబడ్డాయని.. ఫలితంగా 756 ఖాతాలపై చర్యలు తీసుకున్నట్లు స్పష్టం చేసింది. ఈ తరహా చర్యలను ఎప్పుడో ఆపడం కంటే.. ప్రారంభంలోనే నిలిపి వేయడం మంచిదని వాట్సప్ అభిప్రాయపడింది.ఈ చర్యలను మూడు స్థాయిల్లో నిలిపి వేయ వచ్చని సూచించింది. ఖాతా సెటప్ సమయంలో.. సందేశం పంపేటప్పుడు.. ప్రతికూల అభిప్రాయంపై ప్రతిస్పందన తదితర మూడు కీలక దశలలో దీని దుర్వినియోగాన్ని గుర్తించ వచ్చని వాట్సప్ సోదాహరణగా వివరించింది. ఇక రిజిస్ట్రేషన్, సందేశాలు పంపే సమయం, ఫిర్యాదులు ఆధారంగా స్పందిస్తామని పేర్కొంది.






## పువ్వులతో అందం


అమ్మాయిలు సున్నితం అని చెప్పడానికి వారిని పువ్వులతో పోల్చుతారు. పూలను సౌందర్య ఉత్పత్తుల తయారీలో వాడతారు. అయితే ఇంటి పెరట్లో పెంచుకునే పువ్వులు కూడా అనేక చర్మ సమస్యలను దూరం చేసి సొగసుకు సొబగులు అద్దుతాయి. ఆ సంగతులివీ..కశాల సంరక్షణలో ముందుండే మందార పూలు చర్మ సంరక్షణకూ తోడ్పడతాయి. ఇందులోని విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు చర్మంపై మచ్చలను, పిగ్మెంటేషన్‌ను తగ్గిస్తాయి. విటమిన్ సి చర్మం నిగారించేలా చేస్తుంది. మందారపూలను రుబ్బి ఫేస్‌ప్యాక్ వేసుకుంటే పలు చర్మ సమస్యలు దూరమవుతాయి.మల్లెపూలు సుగంధాలను వెదజల్లడంతో పాటు చర్మ ఆరోగ్యానికీ సహాయపడతాయి. ఇందులోని యాంటీఆక్సిడెంట్లు మొటిమలు, మచ్చలను నివారిస్తాయి. ఫ్రీ రాడికల్స్ నుంచి రక్షణ కల్పిస్తాయి. మల్లె పూలు చర్మంపై దురద, వాపు, మచ్చలు వంటి సమస్యలు దూరం చేస్తాయి. మల్లెపూలను రుబ్బి ఆ పేస్టులో కొంచెం కొబ్బరి నూనె కలిపి ఫేస్‌ప్యాక్ వేసుకుంటే చర్మం నిగారిస్తుంది.బంతి పూలలో యాంటీ సెప్టిక్, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు పుష్కలం. ఇవి చర్మంపై గాయాలను మాన్పుతాయి. ముడతలు, వృద్ధాప్య ఛాయలను నివారించడంలోనూ బంతిపూలు ఉపయోగపడతాయి. బంతిపూలను మిక్సీలో వేసి మెత్తని పేస్టులా చేసుకుని ముఖానికి రాసుకోవాలి.


# సిగలో ఫ్యాషన్ పువ్వు..











ముడిలో మల్లెలు ముడవడం, జడలో గులాబీలు తురమడం అందానికి పందిరేసే సంగతులే అయినా, ఈ రోజుల్లో పువ్వులు అవుటాఫ్ ఫ్యాషన్ అలమరాలో చేరిపోయాయి. అలా అని ఇంతి మనసు పూబంతుల మీద నుంచి సాంతం దూరమైపోయిందనీ చెప్పలేము. ఆ అందాన్ని ఎలాగోలా తన అలంకారంలో అమరిస్తే బాగుంటుందనే ఆలోచన సాగుతూనే ఉంటుంది. అందుకే, ఇటు ఫ్యాషన్ మెరిసేలా, అటు విరుల సొగసు విరిసేలా 'ఫ్లవర్ క్లా క్లిప్'లు మార్కెట్లోకి వస్తున్నాయి.

జుట్టు విరబోసుకోవడం ఇప్పుడు ఫ్యాషన్. కాలేజీకో, ఆఫీసుకో వెళ్లేప్పుడు మాత్రం గాలితో పాటు గోల చేసే జుట్టును గారాబంగా కట్టేయడానికి క్లా క్లిప్పులు లేదా క్లచ్‌లకు పనిచెబుతారు అమ్మాయిలు. దానిని దిగ్విజయంగా పూర్తి చేసి ఆడపిల్లల అభిమానాన్ని చూరగొన్నాయి కాబట్టే, వీటికి గర్ల్ సర్కిల్‌లో యమా క్రేజ్. మన్మథుడు సినిమాలో హీరోయిన్ క్లిప్పును తీసి ఫైలుకు పెట్టినట్టు, వీళ్లు కూడా వీలుని బట్టి వీటిని వాడేస్తుంటారు. అందుకే ఎన్నెన్నో వర్ణాలతో, ఇంకెన్నో అందాలతో ఇవి ముస్తాబయి వస్తున్నాయి. వీటికీ ఆడపిల్లలకూ ఉన్న అనుబంధాన్ని చూసి పువ్వుల సోకునూ రంగరించి ఆమెకు సింగారానికి సిద్ధం చేశారు డిజైనర్లు.

నచ్చిన పువ్వు..ఒకరికి గులాబీ పువ్వు ఇష్టం. మరొకరికి మల్లెలంటే ప్రాణం. ఇంకొకరు చామంతుల అందాన్ని ఆరాధిస్తారు. తులిప్, బ్లూ బెల్స్‌లాంటి ప్రత్యేకమైన పువ్వులు నచ్చేవారు కొందరుంటారు. ఇలా ఎవరి అభిరుచిని బట్టి వారు ఎంచుకునేలా అచ్చం నిజమైన పువ్వులను తలలో పెట్టుకున్నట్టు కనిపించేలా ఈ ఫ్లవర్ క్లా క్లిప్పులు రూపొందుతున్నాయి. రంగు రంగుల పూల అందాన్ని జడకు అద్దుతూనే ఫ్యాషన్ లుక్‌ని తీసుకురావడం వీటి ప్రత్యేకత.ప్లాస్టిక్‌తో చేసిన వాటితోపాటు, మెటల్ మీద ఎనామిల్ రంగులు వచ్చి, రాళ్లు, పూసలు పొదిగినవి కూడా ఈ తరహాలో తయారు అవుతున్నాయి. విరబోసిన జుట్టులో చిన్నపాయ తీసి పెట్టుకునేందుకు, బన్, హాఫ్ బన్ మోడళ్లకూ, ట్రెండీ హెయిర్ ట్సస్టైల్స్‌కు ఇవి చక్కగా నప్పుతాయి. సౌకర్యం విషయంలో ఎలాంటి రాజీ లేకుండా రోజువారీ వాడే వాటిలాగే వీటినీ పెట్టుకోవచ్చు. ఎంచక్కా పువ్వులు అలంకరించుకున్నట్టు అందంగానూ కనిపించొచ్చు. ప్రత్యేకంగా అలంకరించుకోకూడా దానే స్పెషల్‌గా కనిపించాలంటే పూల క్లిప్పులు మంచి ఎంపికేమంటారు?

# ఊహలకు అందని రూపాలు

టీ కప్పులు, మగ్‌లను అందమైన కళారూపాలుగా మార్చుతూ, ఫంక్షనల్ ఆర్టిస్ట్‌గా రాణిస్తూ, మార్కెటింగ్ చేస్తూ, ఆర్ట్‌ప్రెన్యూర్‌గా మారింది శ్రీనియా చౌదరి. ఈ కళారూపం అంతగా సక్సెస్ కాదన్న వారి నోళ్లను మూయిస్తూ, ఛాలెంజ్‌గా తీసుకొని మరీ ఈ కళలో రాణిస్తోంది. ఢిల్లీలో సొంతంగా స్టూడియో ఏర్పాటు చేసుకోవడంతో పాటు తన కళారూపాలను వివిధ దేశాలకు ఎక్స్‌పోర్ట్ చేస్తోంది. ఎవరి ఊహకూ అందని కళారూపాలు శ్రీనియా చేతుల్లో రూపుదిద్దుకుంటాయి. పదేళ్లుగా సిరామిక్ మెటీరియల్‌తో మగ్‌లను తయారుచేస్తూ, వాటినే అందమైన కళాఖండాలుగా తీర్చిదిద్దుతోంది. యూరప్‌లోని లాట్వియాలో సిరామిక్స్ బియన్నాలే, మార్క్ రోత్కో మ్యూజియంలలోనూ తన కళారూపాలు స్థానాన్ని పొందాయంటే శ్రీనియా కృషి, పట్టుదల ఎంత బలమైనవో ఇట్టే తెలిసిపోతాయి.



**సాధనమున సమకూరిన కళ**

స్వతహాగా చిత్రకారిణి అయిన శ్రీనియా ఈ కళలో రాణించడానికి మట్టిపైనే చిత్రాలు వేసేది. ఆ తర్వాత మట్టితో కళారూపాలు తయారుచేసి వాటిపైనే చిత్రీకరించేది. తన ప్రతి చిత్రంలోనూ సమాజం గురించిన ఆలోచనలు ప్రతిబింబిస్తాయి. 'సెరామిక్స్‌తో రకరకాల కళాత్మక రూపాలను తయారుచేయడం అనేది శతాబ్దాలుగా ఉంది. కానీ, నేను ప్రత్యేకంగా ఎంచుకున్న మగ్గులతో డిజైన్లు, మగ్గులపై పెయింటింగ్.. ప్రజల్లో మంచి డిమాండ్ ఉంది. దీనిని అనుసరించే నేను నా దైన సృజనను జోడించాను. అభ్యాసనకు మట్టితోనే కళారూపాలను తీర్చడంలో కొన్నాళ్లు నిమగ్నమయ్యాను. ఎంతోమందిని అవి ఆకట్టుకున్నాయి. వీటికున్న డిమాండ్‌ను బట్టి ఆర్ట్‌ప్రెన్యూర్‌గా మారాలనుకున్నాను.

**నెలల సమయం..**కోవిడ్ టైమ్‌లోనూ నా ఆలోచనా విధానాన్ని నలుగురితో పంచుకోవడానికి, శిక్షణ ఇవ్వడానికి వెబ్‌షాప్‌ను ప్రారంభించాను. కొన్ని వారాల పాటు వెబ్‌షాప్‌ను నిర్వహించాను. వ్యూవర్స్‌లో మంచి ఆసక్తి కనపడింది. కానీ, నిత్యసాధనతోనే ఈ కళలో రాణించగలరు. ఏ కాలమైనా సరే యంత్రంతో తయారుచేసిన వస్తువుకన్నా, పూర్తిగా చేతితో తయారుచేసిన వస్తువు ఖరీదు ఎక్కువ. అందుకే, సిరామిక్‌తో మగ్ తయారీ నుంచి వాటి రూపాల్లో మార్పులతో పాటు.. ఒక కళాఖండంగా తయారుచేయడానికి చాలా సమయం పడుతుంది. ముందుగా నేను అనుకున్న కళారూపం స్కెచ్ వేసుకుంటాను. అది సంతృప్తిగా అనిపించాక దానిని వాస్తవ రూపానికి తీసుకు రావడానికి నెలల సమయం పడుతుంది. ఒక్కో సమయంలో అయితే ఒక చిన్న పీస్‌ను మాత్రమే తయారు చేస్తుంటాను. ఒకదానితో మరోటి అస్సలు పోలికే ఉండదు. దేనికది ప్రత్యేకం. కానీ, అన్ని కళారూపాలకు మంచి డిమాండ్ ఉంది. ఆన్‌లైన్ వేదిక ద్వారా నా కళారూపాలను నేనే మార్కెటింగ్ చేస్తుంటాను. విదేశీయులు కూడా ఈ ఫంక్షనల్ ఆర్ట్‌ను బాగా ఇష్టపడుతున్నారు. వ్యాపారిగా మారినప్పటికీ ప్రతీ కళారూపాన్ని నేనే స్వయంగా సృష్టిస్తాను. ఎవరి సాయమూ తీసుకోను. అచ్చులు పోయడం అనేది నా ఆలోచనకు పూర్తి విరుద్ధం. అందుకే ప్రతీ కళాఖండం విభిన్నంగా ఉంటుంది' అని వివరిస్తారు శ్రీనియా.



క్రిస్మస్ సంబురాల్లో అలంకరణదే అగ్రస్థానం. తగ్గేదేలే అన్నట్టు ఉంటుంది అమ్మాయిల ముస్తాబు. అందులోనూ చేతిగోళ్ల సింగారింపులో రకరకాల థీమ్స్ వస్తున్నాయి. స్టార్స్, కేక్స్, క్యాండిల్స్, బెల్స్, క్రిస్మస్ తాత.. ఇలా అనేక బొమ్మలు గోటి మీదికి ఎక్కుతున్నాయి. వీటికి త్రీడీ ఎఫెక్ట్ కూడా ఇస్తున్నారు.

# హ్యాపీ.. మానిక్యూర్!





# దేశాలు వేరైనా అందరం ఒకటే



"రెండు దేశాలు... రెండు సంస్కృతులు... కానీ అందరినీ కలిపేది విజ్ఞానం మాత్రమే" అని నమ్ముతారు చైత్రారావు. ఈ వారం అమెరికా అంతరిక్ష సంస్థ 'నాసా', భారత అంతరిక్ష పరిశోధన సంస్థ 'ఇస్రో' సంయుక్తంగా అభివృద్ధి చేసిన నైసార్ ఉపగ్రహ ప్రయోగం విజయవంతమయింది. ఈ ప్రాజెక్టుకు చైత్రారావు డిప్యూటీ ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా పనిచేశారు. గత 18 ఏళ్లుగా ఈ ప్రాజెక్టు ప్రతి అడుగులోనూ ఆమె కీలక భూమిక పోషిస్తున్నారు. నైసార్ ప్రయోగం విజయవంతయిన తర్వాత– ఆ ప్రాజెక్టులోని సాంకేతిక అంశాల గురించి వివరించారు.


'వందేమాతరం' అంటూ ముగించిన చైత్రారావు ప్రసంగం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. కర్ణాటకలోని శివమొగ్గ జిల్లాలోని చిన్న పల్లెటూరు నుంచి వచ్చిన చైత్రారావు ప్రస్థానాన్ని జాగ్రత్తగా గమనిస్తే– అపరిమితమైన ఓర్పు, కొత్త విషయాలను తెలుసుకోవాలనే జిజ్ఞాస, తాను అనుకున్న లక్ష్యాలను ఎలాగైనా సాధించే పట్టుదల కనిపిస్తాయి. "నేను శివమొగ్గ జిల్లాలోని ఒక చిన్న గ్రామంలో పుట్టి పెరిగాను. మాకు బెంగుళూరు దగ్గరనే ఉండేది. నేను స్కూల్లో చదివే రోజుల్లో 'ఇస్రో'కు నాలుగైదు సార్లు వెళ్లాను. అది నాకు వేరే ప్రపంచంలా అనిపించింది. పెద్దయిన తర్వాత ఎలాగైనా 'ఇస్రో'లో పని చేయాలనుకొనేదాన్ని. కానీ అంగారకుడిపైకి 'ఇస్రో' పంపిన 'మామ్' ఉపగ్రహం టీమ్‌లో పని చేస్తానని కలలో కూడా అనుకోలేదు. నా ప్రస్థానంలో నాకు తోడుగా నిలిచిన నా కుటుంబానికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటాను" అని చైత్రారావు గతంలో ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.

వడివడిగా ఎదుగుతూ...

ఇస్రోలో యువ శాస్త్రవేత్తగా తన వృత్తి జీవితాన్ని ప్రారంభించిన చైత్రారావు అనేక ప్రయోగాలలో కీలకమైన పాత్ర పోషించారు. అంగారకుడికి కక్ష్యలోకి వెళ్లి... అక్కడ ఆ గ్రహం ఆనుపానులు కనిపెట్టడానికి ప్రయోగించిన 'మార్స్ ఆర్బిటర్ మిషన్' (మామ్)లో ఆమె కీలకమైన పాత్ర పోషించారు. 'మామ్'లో మొత్తం 90 మంది శాస్త్రవేత్తలు పనిచేస్తే– దానిలో 20 మంది మహిళలే! వీరందరూ వేర్వేరు ప్రాంతాల నుంచి వచ్చినవారు. వేర్వేరు వృత్తి నైపుణ్యాలు ఉన్నవారు. అయినా అందరూ కలిసికట్టుగా ఒక బృందంగా పనిచేసి విజయం సాధించారు. "మామ్ ప్రయోగానికి ముందు రాత్రిళ్లు కూడా పనిచేయాల్సి వచ్చేది. అందరం విపరీతమైన ఒత్తిడిలో ఉండేవాళ్లం. అయినా విజయం సాధించాలనే లక్ష్యంతోనే పని చేసేవాళ్లం" అంటారు చైత్రారావు. ఆ సమయంలోనే ఆమె బృందం మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా, మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాంతో కలిసి పని చేశారు. "ఆయన మాటలు ఎప్పుడూ చాలా స్ఫూర్తిదాయకంగా ఉండేవి. ఏవైనా సమస్యలు చెబితే వాటి పరిష్కారాల కోసం ఆయన కూడా ప్రయత్నించేవారు. మాకు తోడుగా ఉండేవారు" అని అబ్దుల్ కలాంతో తమ అనుభవాలను చెబుతారు చైత్రారావు. బహుశా ఆ సమయంలో అందరితో కలిసి పని చేసిన అనుభవం నైసార్ ఉపగ్రహ అభివృద్ధిలో, నిర్మాణంలో పనికివచ్చింది. ఈ ఉపగ్రహ డిజైన్, రాడార్ల లాంటి వివిధ భాగాల తయారీ అమెరికాలో జరిగింది.

దీనికోసం చైత్రారావు, ఆమె బృందం 'నాసా' శాస్త్రవేత్తలతో కలిసి... గత ఏడాదంతా అక్కడ పనిచేయాల్సి వచ్చింది. "అది కూడా ఒక మరచిపోలేని అనుభవం" అంటారు చైత్రారావు. "నాసా వేరు. ఇస్రో వేరు అనే భావన ఎన్నడూ రాలేదు. దేశాలు వేర్వేరు కావచ్చు. కానీ అందరం ఒకటే! అందరం అంతరిక్ష సమాజానికి చెందినవాళ్ళమే అనిపించింది" అంటారామె! ఇప్పటివరకూ మన దేశానికి అంతరిక్ష రంగంలో ఎంతో కీర్తి తెచ్చిపెట్టిన చైత్రారావు మరిన్ని విజయాలను సాధించాలని కోరుకుందాం.

# కిడ్నీలో రాళ్లకు హెూమియో చికిత్స



మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడటం ఈ మధ్య కాలంలో చాలా మందిలో కనిపిస్తున్న సమస్య. ఒక సర్వే ప్రకారం భారత్‌లోని పురుషుల్లో 10.6 శాతం, స్త్రీలలో 7.1 శాతం ఈ సమస్యతో బాధపడుతున్నారని తేలింది. మారిన జీవనశైలి, ఆహారపు అలవాట్లు, స్థూలకాయం వంటివి దీనికి ప్రధాన కారణాలు. మన శరీరం ఒక భారీ కర్మాగారం లాంటివి. ఇందులో నిరంతరం రకరకాల జీవక్రియలు జరుగుతుంటాయి. వీటిలో మూడు విసర్జక అవయవాలు కీలక పాత్ర పోషిస్తాయి. అవి మూత్రపిండాలు, ఊపిరితిత్తులు, చర్మం. వీటిల్లో 90 శాతం మలినాలను విసర్జించేది మూత్రపిండాలే. కిడ్నీలు రక్తంలోని విష పదార్థాలను, అదనపు నీటిని క్రమంగా తొలగిస్తుంటాయి. మన మూత్రపిండాలు రోజుకు 200 లీటర్ల రక్తాన్ని వడపోస్తాయి. నేటి ఆధునిక జీవన శైలిలో చాలామంది సరిపడా నీళ్లు కూడా తాగలేకపోతున్నారు. ఫలితంగా మూత్రపిండాల్లో రాళ్ల సమస్య పెరుగుతోంది. చాలా సందర్భాల్లో ఈ రాళ్లు చిన్నవిగా ఉండి, మూత్రంతో విసర్జింపబడతాయుయి. కొన్నిసార్లు రాళ్ల పరిమాణం పెద్దవిగా ఉండి, మూత్ర నాళాల్లో చిక్కుకుని తీవ్రమైన నొప్పి కలిగిస్తాయి.

కారణాలు

అధిక బరువు, ద్రవపదార్థాలు సరిపడా తీసుకోకపోవడం

మూత్రావయవాల్లో వచ్చే ఇన్‌ఫెక్షన్

జన్యుపరమైన ఇన్‌ఫెకనుక్ష

ఎక్కువగా వేడి వాతావరణంలో ఉండటం

వంశపారంపర్యం

కొన్ని రకాల మందుల వాడకం

లక్షణాలుజి

పొత్తి కడుపులో తీవ్రమైన నొప్పి

నీరసం, వికారం, తీవ్రమైన జ్వరం

మూత్రంలో రక్తం పడటం (దీన్ని హిమచ్యూరియా అంటారు)

మూత్రంలో మంట, చీము రావడం

**జాగ్రత్తలు**

నీటిని ఎక్కువగా తాగాలి. కనీసం రోజుకు 4 లీటర్ల ద్రవ పదార్థాలు తీసుకోవాలి.

కిడ్నీలో ఆక్సెలేట్ రాళ్లు ఉంటే, ఆక్సలేట్ ఉండే పదార్థం, అంటే చాక్‌లెట్, పాలకూర, సోయా, ఎండు చిక్కుడు వంటివి తీసుకోకూడదు.

కాల్షియం సిట్రేట్‌కు కిడ్నీలో రాళ్లు ఏర్పడకుండా నివారించే లక్షణం ఉంది. కాబట్టి అవి శరీరానికి అందేలా ఆహార నియమాలు పాటించాలి.

కూల్‌డ్రింక్‌లను అసలు ముట్టుకోకూడదు

**నిర్ధారణ పరీక్షలు**

కిడ్నీ ఎక్స్‌రే, అల్ట్రాసౌండ్ స్కాన్, కిడ్నీ పరీక్ష రక్త పరీక్ష, మూత్ర పరీక్ష

**హెూమియో చికిత్స**

హెూమియోపతిలో శారీరక, మానసిక లక్షణాలను పరిగణనలోకి తీసుకుని ఎలాంటి సర్జరీ అవసరం లేకుండానే కిడ్నీలో రాళ్లు తొలగించవచ్చు. రాళ్ల పరిమాణం, అవి ఏ వైపు ఏర్పడ్డాయో వంటి వివరాల ఆధారంగా మంచి మందులు అందుబాటులో ఉన్నాయి. ముఖ్యంగాఆ బెరిబెరి వల్గరీస్, సరసపరిల్ల, కలెబారియకార్బ్, పెరిర బ్రావ, కొలొసింత్ మందులను డాక్టర్ పర్యవేక్షణలో వాడాలి.

# హస్తకళాభరణం!

బంగారపు హంగులు లేవు. వెండికే సొంతమైన ధగధగల్లేవు. ముత్యాల మెరుపుల్లేవు. రత్నాల రాచ మర్యాదలూ లేవు. అయితేనేం, ఆ నగల వగలు చూడాల్సిందే. ధర తక్కువ. వైవిధ్యం ఎక్కువ. కళాత్మకతా అధికమే. ఏ చీర కట్టుకుంటే ఆ వన్నె హారం ధరించవచ్చు. అదే రంగు ఇయర్ రింగ్స్ సింగారించుకోవచ్చు. అంతేనా, ఎకోఫ్రెండ్లీ కూడా.



బంకమన్ను, గుడ్డ పేలికలు, పూసలు, దారాలు, సహజమైన రంగులు.. ఇవే ముడి సరుకు. హ్యాండ్ మేడ్ హారాలే కాదు.. జుంకాలు, ముక్కుపుడకలు, గాజులు కూడా లభిస్తాయి.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
11 హైదరాబాద్ మంగళవారం 05 । ఆగస్టు । 2025






# లాభాల బాటలో సూచీలు.. ఈ రోజు లాభాల్లో ఉన్న టాప్ స్టాక్స్ ఇవే..




**ముంబై-నవభూమి:**గత వారం వరుసగా నష్టాలను చవిచూసిన దేశీయ సూచీలు ఈ వారాన్ని కాస్త సానుకూలంగా ప్రారంభించాయి. కనిష్టాల వద్ద మదుపర్లు కొనుగోళ్లకు మొగ్గు చూపుతుండడంతో సూచీలు లాభాల బాటలో ఉన్నాయి. భారత్‌పై ట్రంప్ పన్నుల ఎఫెక్ట్, అంతర్జాతీయంగా మిశ్రమ సంకేతాలు ఉన్నప్పటికీ స్టాక్ మార్కెట్లు పాజిటివ్‌గా ట్రేడ్ అవుతుండడం విశేషం. ఈ నేపథ్యంలో ప్రస్తుతం సెన్సెక్స్, నిఫ్టీ లాభాల్లో కదలాడుతున్నాయి గత శుక్రవారం ముగింపు (80, 599)తో పోల్చుకుంటే సోమవారం ఉదయం లాభాలతో మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత మరింత లాభాలను ఆర్జించింది. ఒక దశలో దాదాపు 300 పాయింట్లు ఎగబాకి 80, 902 వద్ద గరిష్టానికి చేరింది. ప్రస్తుతం ఉదయం 10:20 గంటల సమయంలో సెన్సెక్స్ 142 పాయింట్ల లాభంతో 80, 742 వద్ద కొనసాగుతోంది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే సాగుతోంది. ప్రస్తుతానికి 70 పాయింట్ల లాభంతో 24, 635 వద్ద కొనసాగుతోంది. సెన్సెక్స్‌లో యూపీఎల్, ఎమ్‌సీఎక్స్ ఇండియా, డెలివరీ, ట్యూబ్ ఇన్వెస్ట్‌మెంట్, సెయిల్ షేర్లు లాభాల్లో ఉన్నాయి. పీఎన్‌బీ హౌసింగ్ ఫైనాన్స్, ఏబీబీ ఇండియా, నువమా వెల్త్, గోద్రేజ్ కన్స్యూమర్, సీమన్స్ షేర్లు నష్టాల బాటలో కొనసాగుతున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 316 పాయింట్ల లాభంతో ఉంది. బ్యాంక్ నిఫ్టీ 29 పాయింట్ల నష్టంతో కొనసాగుతోంది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 87.36గా ఉంది.

## చాలాకాలం తర్వాత స్వల్పంగా బలపడ్డ రూపాయి



**న్యూఢిల్లీ-నవభూమి:**అమెరికన్ డాలర్ తో పోల్చితే రూపాయి మారకం విలువ సోమవారం స్వల్పంగా బలపడింది. కొంతకాలంగా క్షీణిస్తూ వస్తున్న రూపాయికి ఇది కాస్త ఊరటగా చెప్పవచ్చు. ఇవాళ ఫారెక్స్ మార్కెట్ లో డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ 87.36 రూపాయల వద్ద స్థిరపడింది. దాంతో ఈ ఏడాదిలో నమోదైన గరిష్ఠ పతనం నుంచి రూపాయి కాస్త కోలుకున్నట్లయ్యింది.

ఈ ఏడాది ఫిబ్రవరి నెలలో డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ అత్యంత కనిష్ఠ స్థాయికి పడిపోయింది. ఆ సమయంలో ఒక డాలర్‌కు రూ.88.10 వరకు చెల్లించాల్సి వచ్చింది. దాంతో పోలిస్తే ఇవాల్టి 87.36 రూపాయలు కొంత సానుకూలమని చెప్పవచ్చు. అయితే ఈ మధ్యకాలంలో రూపాయి తీవ్ర ఒడిదొడుకులను ఎదుర్కొంటోంది. గడిచిన ఏడాది కాలంలో రూపాయి విలువ 4.06 శాతం బలహీనపడగా.. గత నెల రోజుల్లోనే 1.77 శాతం పతనమైంది. ఈ ఏడాది జనవరి నుంచి చూసినప్పుడు డాలర్‌పై రూపాయి విలువ సుమారు 1.82 శాతం మేర నష్టపోయింది. దేశ ఆర్థిక వ్యవస్థకు సంబంధించిన గణాంకాలు, రిజర్వ్ బ్యాంక్ చర్యలు, లేదా ప్రపంచ మార్కెట్లలోని సానుకూల సెంటిమెంట్ లాంటి కారణాలవల్ల రూపాయికి డిమాండ్ పెరిగి ఉండవచ్చని భావిస్తున్నారు. అయితే ఈ పురోగతి తాత్కాలికమే కావచ్చని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ త్రైమాసికం చివరి నాటికి డాలర్‌తో రూపాయి మారకం విలువ తిరిగి 87.52 రూపాయలకు చేరే అవకాశం ఉంది. రాబోయే 12 నెలల్లో కూడా రూపాయి మారకం విలువ స్వల్పంగా క్షీణించవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఆర్థిక వ్యవస్థలో స్థిరమైన మెరుగుదల ఉంటేనే రూపాయి విలువ దీర్ఘకాలంలో నిలదొక్కుకుంటుందని నిపుణులు చెబుతున్నారు.


## మరిన్ని కష్టాల్లో అనిల్ అంబానీ.. బ్యాంకులకు ఈడీ లేఖలు



**న్యూఢిల్లీ-నవభూమి:** బ్యాంకులకు రుణాల ఎగవేత కేసుల్లో రిలయన్స్‌గ్రూపు చైర్మన్ అనిల్ అంబానీకి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఉచ్చు బిగుస్తోంది. ఇప్పటికే ఆయనను ఆగస్టు 5న విచారణకు రావాల్సిందిగా ఆదేశించిన ఈడీ.. రూ. 3 వేల కోట్ల రుణ మోసం కేసు లో లుకౌట్ నోటీసులు కూడా జారీ చేసిన విషయం తెలిసిందే. తాజాగా అనిల్ అంబానీ కంపెనీలకు రుణాలు ఇచ్చిన బ్యాంకులకు ఈడీ లేఖ రాసింది.

రిలయన్స్ హౌసింగ్ ఫైనాన్స్, రిలయన్స్ కమ్యూనికేషన్స్, రిలయన్స్ కమర్షియల్ ఫైనాన్స్‌కు రుణాలు ఇచ్చిన 12-13 ప్రభుత్వ, ప్రైవేటు రంగ బ్యాంకులకు ఈడీ తాజాగా లేఖలు రాసింది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యాక్సిస్ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, యూకో, పంజాబ్, సింధ్ బ్యాంక్‌ల నుంచి రుణాల ఎగవేతకు సంబంధించిన వివరాలను తమకు ఇవ్వాలని కోరినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. మరోవైపు ఈ రుణాలకు సంబంధించి కొంత మంది బ్యాంకు అధికారులను కూడా ఈడీ పశ్నించే అవకాశం ఉందని తెలిసింది. కాగా, 2017 నుంచి 2019 వరకు ఎస్ బ్యాంక్ నుంచి తీసుకున్న రూ.3 వేల కోట్ల రుణాలను అక్రమంగా దారి మళ్లించారనే ఆరోపణలపై ఈడీ దర్యాప్తు చేపట్టిన విషయం తెలిసిందే. గ్రూపు కంపెనీలకు రుణాలు ఇవ్వడానికి ముందు బ్యాంక్ ప్రమోటర్లతో సంబంధం ఉన్న సంస్థలకు నిధులు బదిలీ అయ్యాయని ఈడీ అధికారులు గుర్తించారు. రిలయన్స్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు సంబంధించిన విషయాలను ఈడీతో అధికారులు పంచుకున్నారు. 2017-18 ఆర్థిక సంవత్సరంలో రూ.3,742.60 కోట్లుగా ఉన్న కార్పొరేట్ రుణ వితరణ ఆ మరుసటి ఏడాదికిగాను రూ.8,670 కోట్లకు పెరిగింది. రుణ ఎగవేతకు సంబంధించి అనిల్ అంబానీకి సంబంధించిన కంపెనీలో సోదాలు నిర్వహించిన ఈడీ అధికారులు.. పలు కీలక డాక్యుమెంట్లు, కంప్యూటర్ సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. వీటిని పరిశీలించిన దర్యాప్తు అధికారులు.. అనిల్ అంబానీకి సమన్లు పంపారు. ఈ నెల 5న న్యూఢిల్లీలోని ఈడీ ప్రధాన కార్యాలయంలో చారణకు హాజరుకావాలని ఆదేశించారు. ఈ నేపథ్యంలో ఈడీ విచారణ నుంచి తప్పించుకునే అవకాశం లేకుండా ఉండేందుకు లుకౌట్ నోటీసులు కూడా జారీ చేసింది.

## ఐటీఆర్ ఫైలింగ్ గడుపు పొడిగింపు.. ఈ తప్పులు మాత్రం చేయకండి..




**న్యూఢిల్లీ-నవభూమి:**కేంద్ర ప్రభుత్వం పన్ను చెల్లింపు దారులకు ఉపశమనం కల్పించింది. ఇన్‌కమ్‌ట్యాక్స్ రిటర్న్ ఫైలింగ్ తుది గడువును పొడిగించింది. ఈ ఏడాది జులై 31వ తేదీతో ముగియాల్సిన ఐటీఆర్ ఫైలింగ్ తుది గడువును సెప్టెంబర్ 15 వరకు పొడిగించింది. ఎటువంటి డిమాండ్ లేకుండా ప్రభుత్వం రిటర్న్ దాఖలు చేసే తేదీని పొడిగించడం ఇదే మొదటిసారి. ఐటీఆర్ ఫారమ్‌లో అనేక ముఖ్యమైన మార్పుల కారణంగా ఈసారి సీబీడీటీ ఆదాయపు పన్ను రిటర్న్‌లను దాఖలు చేయడానికి తేదీని పొడిగించింది. మీరు ఐటీఆర్ దాఖలు చేసిన తర్వాత మీ రిటర్న్‌ను ఈ-వెరిఫై చేయించకపోతే.. దానిని ఐటీఆర్ సమర్పించలేనట్లుగా పరిగణిస్తారు. కాబట్టి ధృవీకరణ తప్పనిసరి. 2024-25 ఆదాయం కోసం, %ూ 2025-%26 ఎంచుకోండి. తప్పు సంవత్సరాన్ని ఎంచుకోవడం జరిమానాలకు దారితీయవచ్చు. మీ పేరు, పాన్, పుట్టిన తేదీ, బ్యాంక్ ఖాతా లేదా సంప్రదింపు వివరాలలో తప్పులు ఉంటే ప్రాసెసింగ్ సమస్యలు తలెత్తుతాయి. పొదుపు, స్థిర డిపాజిట్లపై వడ్డీ, అద్దె ఆదాయం లేదా మూలధన లాభాలతో సహా అన్ని ఆదాయ వనరులను ప్రకటించండి. లేకపోతే జరిమానాలు పడవచ్చు. మీ ఆదాయానికి బాగా సరిపోయే పన్ను విధానాన్ని ఎంచుకోండి. తప్పుడు పన్ను విధానాన్ని ఎంచుకోవడం వల్ల ప్రయోజనాలు లేదా తగ్గింపులను కోల్పోయే ప్రమాదం ఉంది. ఆదాయపు పన్ను శాఖ మీకు నోటీసు పంపితే, వెంటనే స్పందించండి. దానిని విస్మరించడం వల్ల జరిమానాలు లేదా చట్టపరమైన చర్యలు తీసుకోవచ్చు. మీ పన్నును సకాలంలో చెల్లించండి. ఆలస్యమైతే జరిమానా లేదా వడ్డీ కట్టాల్సి ఉంటుంది.

# 100 షేర్లు కొంటే 1000 షేర్లు ఇస్తోంది.. రికార్డ్ తేదీ ప్రకటన అప్పుడే!




**న్యూఢిల్లీ-నవభూమి:** టాటా గ్రూప్ కంపెనీల్లో ఒకటైన టాటా ఇన్వెస్ట్‌మెంట్ కార్పొరేషన్ కీలక నిర్ణయం తీసుకుంది. తమ షేర్ హోల్డర్లకు బంపర్ ఆఫర్ ప్రకటించింది. 100 షేర్లు కలిగి ఉన్నట్లయితే వాటిని 1000 షేర్లుగా మార్చనుంది. స్టాక్ స్ప్లిట్ చేపడుతున్నట్లు తాజాగా ప్రకటించింది. ఈ మేరకు ఆగస్టు 4వ తేదీ సోమవారమే ఓ ప్రకటన చేసింది. మరి ఈ స్టాక్ స్ప్లిట్ రికార్డ్ తేదీ గురించి ఏం చెప్పిందనే పూర్తి వివరాలు తెలుసుకుందాం.

దేశీయ దిగ్గజ పారిశ్రామిక సంస్థ టాటా గ్రూప్‌నకు చెందిన టాటా ఇన్వెస్ట్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ కీలక నిర్ణయం తీసుకుంది. స్టాక్ స్ప్లిట్ చేపట్టేందుకు తమ కంపెనీ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ ఆమోదం తెలిపినట్లు ఆగస్టు 4 సోమవారం ఓ ప్రకటన జారీ చేసింది. అలాగే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసిక ఫలితాలకు సైతం బోర్డు ఆమోదం తెలిపినట్లు వెల్లడించింది. స్టాక్ స్ప్లిట్ ద్వారా షేర్లను విభజించనుంది. ఇందులో 100 షేర్లు కలిగి ఉన్నట్లయితే అవి ఏకంగా 1000 షేర్లుగా మారనున్నాయి. ఈ ప్రకటన చేసిన క్రమంలో ఈ రోజు స్టాక్ మార్కెట్ ట్రేడింగ్‌లో ఈ కంపెనీ షేరు 4 శాతం మేర ర్యాలీ చేసింది. ఆ వివరాలు ఇప్పుడు మనం తెలుసుకుందాం.

**స్టాక్ స్ప్లిట్ ఆమోదం**

కంపెనీ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్ ప్రకారం.. బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు 1:10 రేషియోలో స్టాక్ స్ప్లిట్ చేపట్టేందుకు ఆమోదం తెలిపారు. ప్రస్తుతం రూ.10 ఫేస్ వాల్యూ గల ఫుల్ పెయిడప్ ఈక్విటీ స్టాక్‌ను రూ.1 ముఖ విలువ ఉండేలా 10 ఈక్విటీ షేర్లుగా విభజించనున్నారు. రికార్డ్ తేదీ నాటికి ఈ కంపెనీలో 1 షేరు కలిగి ఉంటే అది 10 షేర్లుగా మారుతుంది. అయితే, అందుకు తగిన విధంగా షేరు ధర సైతం తగ్గుతుంది. అయితే, ఈ స్టాక్ స్ప్లిట్‌కి అర్హులైన షేర్ హోల్డర్లను నిర్ణయించేందుకు కావాల్సిన రికార్డ్ తేదీని త్వరలోనే ప్రకటిస్తామని, అది షేర్ హోల్డర్ల అనుమతికి లోబడి ఉంటుందని టాటా ఇన్వెస్ట్‌మెంట్ కంపెనీ తెలిపింది. 'ఈక్విటీ షేర్ల విభజన రికార్డ్ తేదీని కంపెనీ వాటాదారుల నుంచి ఆమోదం పొందిన తర్వాత తెలియజేస్తాం. అది సకాలంలోనే జరుగుతుంది.' అని పేర్కొంది.

**క్యూ1 ఫలితాల ప్రకటన..**

జూన్ 30, 2025తో ముగిసిన తొలి త్రైమాసికంలో కంపెనీ ఏకీకృత నికర లాభం ఇయర్ ఆన్ ఇయర్ ప్రాతిపదికన 11.61 శాతం పెరిగి రూ.146.30 కోట్లుగా నమోదు చేసింది. గతేడాది ఇదే సమయంలో కంపెనీ నెట్ ప్రాఫిట్ రూ.131.07 కోట్లుగా ఉంది. ఇక కంపెనీ రెవెన్యూ 2 శాతం పెరిగింది.

ఇక త్రైమాసిక ఫలితాల్లో మంచి లాభాలు, స్టాక్ స్ప్లిట్ ప్రకటించిన సందర్భంగా టాటా ఇన్వెస్ట్‌మెంట్ కార్పొరేషన్ షేరు లాభాల్లోకి దూసుకెళ్లింది. ఈరోజు స్టాక్ మార్కెట్ ట్రేడింగ్ సెషన్‌లో ఒక దశలో 4 శాతానికి పైగా పెరిగి ఇంట్రాడే హై స్థాయి రూ.7165ను తాకింది. ఈ వార్త రాసే సమయానికి రూ.7001 వద్ద కొనసాగుతోంది. ఈ స్టాక్ 52 వారాల గరిష్ఠ ధర రూ.8074.25, కనిష్ఠ ధర రూ.5145గా ఉన్నాయి. ఈ స్టాక్ గత ఆరు నెలల్లో 17 శాతం పెరిగింది. ఇక గత 5 సంవత్సరాల్లో చూసుకుంటే మాత్రం 810 శాతం మేర లాభపడింది. లక్ష పెట్టిన వారికి రూ.9 లక్షల వరకు అందించింది. ప్రస్తుతం ఈ కంపెనీ మార్కెట్ విలువ రూ.35460 కోట్లుగా ఉంది.

# కేవలం రూ. 1299కే ఫ్లైట్ టికెట్.. 'ఎయిరిండియా' ఫ్లాష్ సేల్.. ఆఫర్ 4 రోజులే!




**న్యూఢిల్లీ-నవభూమి:** ఒక్కసారైనా విమానం ఎక్కాలనే కోరిక దాదాపు ప్రతి ఒక్కరిలోనూ ఉంటుందని చెప్పొచ్చు. ఆకాశంలో అలా తేలుతూ.. అంతెత్తు నుంచి కింద భూమి, పెద్ద పెద్ద భవంతులు, మనుషులు ఎలా కనిపిస్తున్నాయో చూసి ఆస్వాదించాలని అనుకుంటుంటారు. కానీ ఇక్కడే సామాన్యులకు టికెట్ ధర అడ్డొస్తుంటుంది. ఇతర బస్సు, రైలు, క్యాబ్ ఛార్జీలతో పోలిస్తే విమాన ప్రయాణం చాలా ప్రియం. వేగంగా గమ్యస్థానానికి చేరొచ్చని విమానం ఎక్కాలనుకుంటే.. ధరలు చూసి రైలు, బస్సువైపే మొగ్గుచూపుతుంటారు. అయితే.. ఇటీవలి కాలంలో దీనిని గమనించిన విమానయాన సంస్థలు.. పోటాపోటీగా విమాన టికెట్లపై ప్రత్యేక డిస్కౌంట్లు తెస్తున్నాయి. కొన్ని ప్రత్యేక సందర్భాల్లో ముఖ్యంగా న్యూ ఇయర్, హోలీ, క్రిస్మస్, రిపబ్లిక్ డే, ఇండిపెండెన్స్ డే, దీపావళి, సమ్మర్ ఇలా ప్రత్యేక సేల్స్ లాంఛ్ చేస్తున్నాయి. అప్పుడు రెగ్యులర్ ధరల కంటే తక్కువ రేటుకే వచ్చేలా ఫ్లైట్ టికెట్లపై ఆఫర్లు ప్రకటిస్తున్నాయి. ఇండిగో, ఆకాశ ఎయిర్, ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ ఇలా ప్రతి ఒక్కటీ ప్రత్యేక సేల్స్ తెస్తున్న సంగతి తెలిసిందే. ఈ ఆకర్షణీయ ఆఫర్లను చూసి జనం విమానం ఎక్కి తమ కలల్ని నెరవేర్చుకుంటున్నారు. ఈ క్రమంలోనే తాజాగా ఎయిరిండియాకు చెందిన ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ లిమిటెడ్.. ఫ్లాష్ సేల్ తీసుకొచ్చింది. ఇక్కడ ఎక్స్‌ప్రెస్ లైట్ ఆఫర్ కింద విమాన టికెట్ ధర కేవలం రూ. 1299 నుంచే ప్రారంభం అవుతుంది. చాలా రూట్లలో బస్సులో వెళ్లాలన్నా ఇంత ఉంటుందని చెప్పొచ్చు. ఇది న్యూపాస్ రివార్డ్స్ ప్రోగ్రామ్ కింద ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్.కామ్, ఏఐఎక్స్ మొబైల్ యాప్‌లో బుక్ చేసుకున్న వారికి వర్తిస్తుంది. ఇక్కడ ఇంకా ఎలాంటి కన్వీనియెన్స్ రుసుము ఉండదు. మరోవైపు ఎక్స్‌ప్రెస్ వాల్యూ ఆఫర్ కింద మిగతా వారికి రూ. 1499 నుంచి ఫ్లైట్ టికెట్లు ప్రారంభమవుతున్నాయి. ఇందులోనే బేస్ ఫేర్, టాక్స్‌లు, ఎయిర్‌పోర్ట్ ఛార్జీలు ఉంటాయి.

ఈ ఆఫర్‌లో భాగంగా తక్కువ ధరకే విమాన టికెట్లు దక్కించుకోవాలనుకునే వారు.. 2025, ఆగస్ట్ 7 లోగా బుకింగ్ చేసుకోవాల్సి ఉంటుంది. ఇది లిమిటెడ్ పీరియడ్ ఆఫర్ కాబట్టి ముందుగా బుక్ చేసుకున్నవారే ప్రయాణించే వీలుంటుందని స్పష్టం చేసింది. ఇక టికెట్లు బుక్ చేసుకున్న వారు.. 2025 ఆగస్ట్ 11 నుంచి సెప్టెంబర్ 21 మధ్య ఎప్పుడైనా ప్రయాణం చేసే వీలుంటుంది. ఈ ఆఫర్ పొందాలనుకునే వారు.. కేవలం www.airindiaexpress.com% అఫీషియల్ వెబ్‌సైట్ లేదా ఎయిరిండియా మొబైల్ యాప్ ద్వారానే బుక్ చేసుకోవాల్సి ఉంటుంది. ఇదే సమయంలో ఎయిర్‌లైన్స్.. హాట్ మీల్స్, సీట్ల ఎంపికలు, అదనపు బ్యాగేజీ వంటి వాటిపై 20 శాతం వరకు డిస్కౌంట్ ఆఫర్ చేస్తుంది. పూర్తి వివరాలు ఎయిరిండియా అఫీషియల్ వెబ్‌సైట్‌లో చూడొచ్చు.

# రియల్ ఎస్టేట్.. ఈ 'ఏరియా' మరో కేపీహెచ్‌బీ కావడం పక్కా.. ఎక్కడో తెలిస్తే ఇప్పుడే కొనేస్తారు!



**హైదరాబాద్-నవభూమి:** భాగ్యనగరం నలువైపులా విస్తరిస్తోంది. మల్టీనేషనల్ కంపెనీలు ఇక్కడ వ్యాపార విస్తరణ చేపడుతుండడం, ప్రభుత్వం మౌలిక వసతుల కల్పనకు ప్రాధ్యాన్య ఇస్తున్న క్రమంలో భూములు, ఇళ్ల ధరలకు రెక్కలొస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో ఎకరం భూమి వంద కోట్ల రూపాయలు ఆపైన పలుకుతుండడమే అందుకు నిదర్శనం. అయితే నాలుగు వైపులా నగరం విస్తరిస్తున్నా ఎక్కువ పశ్చిమ ప్రాంతం వేగంగా అభివృద్ధి చెందుతోందని రియల్ ఎస్టేట్ వర్గాలు చెబుతున్నాయి. హైటెక్ సిటీ, గచ్చిబౌలి, మాదాపూర్ వంటి ప్రాంతాల్లో ఎక్కువగా ఆఫీస్ స్పేస్, కో వర్కింగ్ హబ్స్ అందుబాటులోకి వస్తుండడంతో అత్యంత వేగంగా అభివృద్ధి జరుగుతోంది. ఈ ప్రాంతాలతో పోలిస్తే ఇతర ప్రాంతాలు కాస్త వెనకబడ్డాయని చెప్పవచ్చు. మధ్య తరగతి ప్రజలు ఇప్పుడు అలాంటి ప్రాంతాల వైపే చూస్తున్నారు. కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ కాలనీల వంటి ప్రాంతాల్లోనూ వేగంగా రెసిడెన్షియల్ ప్రాజెక్టులు విస్తరించాయి. కమెర్షియల్ గానూ ఈ ప్రాంతాలు అభివృద్ధి చెందాయి. దీంతో ఇక్కడ ఇళ్లు, భూముల ధరలు విపరీతంగా పెరిగాయి. ఈ ప్రాంతాలు రెసిడెన్షియల్ గా, కమెర్షియల్‌గా చూస్తే వేగంగా అభివృద్ధి చెందుతున్న ఏరియాలుగా చెప్పవచ్చు. భవిష్యత్తులో ఇదే మాదిరిగా ఓ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని స్థిరాస్తి వర్గాలు చెబుతున్నాయి. అదే కొంపల్లి- మేడ్చల్ ఏరియా. ఈ ప్రాంతం రానున్న కొద్ది సంవత్సరాల్లోనే మరో కూకట్‌పల్లి అవుతుందంటున్నారు.


హైదరాబాద్‌కు గేట్ వేగా పిలిచే కొంపల్లి-మేడ్చల్ హైవే మార్గం వేగంగా విస్తరిస్తోంది. దీంతో ఈ ప్రాంతంలో కొత్త రెసిడెన్షియల్ అపార్ట్మెంట్లు, ఇండిపెండెంట్ ఇళ్లు, విల్లాలు వంటివి పెద్ద ఎత్తున నిర్మాణం జరుగుతున్నాయి. నగరంలో ఉత్తరం వైపుగా భావించే మేడ్చల్ రైల్వే కనెక్టివిటీ సైతం కలిగి ఉంది. పచ్చని ఆహ్లాదకరమైన వాతావరణ సైతం ఉంటుంది. సమీపంలోని షామీర్ పేట చెరువు ప్రధాన ఆకర్షణగా చెప్పుకోవచ్చు. ఈ చుట్టు పక్కల ప్రాంతాల్లో రిసార్టులు వెలుస్తున్నాయి. మేడ్చల్ కొంపల్లి రహదారి వెంబడి అభివృద్ధి వేగంగా జరుగుతోంది. ముఖ్యంగా ఫార్మా రంగానికి చెందిన కంపెనీలు, ఇంజనీరింగ్ కంపెనీలు వస్తున్నాయి. గోదావరి జలాలు ఈ ప్రాంతం గుండానే హైదరాబాద్ నగరానికి చేరుకుంటాయి. భవిష్యత్తులో జూబ్లీ బస్ స్టాండ్ నుంచి మేడ్చల్ వరకు మెట్రో రైలు 25 కిలో మీటర్ల మేర నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. దీనికి సంబంధించిన ప్రతిపాదనలపై చర్చలు కొనసాగుతున్నాయి. ఈ ప్రాజెక్టు పూర్తయితే మేడ్చల్ చుట్టు పక్కల ప్రాంతాలు వేగంగా అభివృద్ధి చెందుతాయి. అలాగే ఈ ప్రాంతం ఔటర్ రింగ్ రోడ్డుకు సమీపంలో ఉంటుంది. దీంతో నగరంలోని ఏ ప్రాంతానికైనా వేగంగా చేరుకునే అవకాశం ఉంటుంది. గమనిక: ఈ కథనం సమాచారం కోసమే. రియల్టీ నిపుణుల అంచనాల మేరకు వివరాలు అందించడం జరిగింది. ఏదైనా భూమి, ఇల్లు, ఫ్లాట్ కొనుగోలు చేసే ముందు అక్కడి పరిస్థితులు, భవిష్యత్తులో ప్రాంత అభివృద్ధి గురించిన పూర్తి వివరాలు తెలుసుకోవాలి. సరైన అవగాహన లేకుండా కొనుగోలు చేస్తే ఇబ్బందులు పడాల్సి వస్తుంది.

# లక్షకు రూ.2 లక్షలు.. 5 లక్షలకు రూ.10 లక్షలు.. ఈ పోస్టాఫీస్ స్కీమ్‌తో మీ పెట్టుబడి డబుల్!



**హైదరాబాద్-నవభూమి:** కష్టపడి సంపాదించిన డబ్బుల్లో కొంత భవిష్యత్తు కోసం దాచుకోవాలి. దీర్ఘకాలిక ఆర్థిక లక్ష్యాలు నెరవేర్చుకునేందుకు పెట్టుబడులు పెట్టాలి. అలా చేసినప్పుడే ఆర్థిక ఒత్తిడి లేకుండా జీవితం సాఫీగా సాగుతుంది. ప్రస్తుతం పెట్టుబడికి ఎన్నో మార్గాలు ఉన్నాయి. అయితే, చాలా మంది రిస్క్ తీసుకునేందుకు ఇష్టపడరు. అలాంటి వారికి పోస్టాఫీసు చిన్న మొత్తాల పొదుపు పథకాలు మంచి మార్గంగా ఆర్థిక నిపుణులు సూచిస్తుంటారు. వీటికి కేంద్ర ప్రభుత్వ హామీ ఉంటుంది కాబట్టి ఎలాంటి ఆందోళన అవసరం లేదు. అయితే, తమ లక్ష్యాలకు అనుగుణంగా ఏ పథకం ఎంచుకోవాలి అనేది చాలా కీలకంగా మారుతుంది. ఎలాంటి రిస్క్ లేకుండా మంచి రిటర్న్స్ అందించే పథకం కోసం మీరు చూస్తుంటే కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పొదుపు పథకాల్లో ఒకటైన కిసాన్ వికాస్ పత్ర ( ను ఎంచుకోవచ్చు. ఏదైనా పోస్టాఫీసులో ఈ కేవీపీ అకౌంట్ తీసి డిపాజిట్ చేయవచ్చు. కిసాన్ అని పేరు ఉన్నప్పటికీ ఈ పథకంలో భారతీయ పౌరులు ఎవరైనా ఇన్వెస్ట్ చేయవచ్చు. ఇది పూర్తిగా పోస్టాఫీసులోనే అందుబాటులో ఉంటుంది. కేంద్ర ప్రభుత్వ మద్దతు ఉంటుంది కాబట్టి రిస్క్ అనే భయమే ఉండదు. మీ పెట్టుబడి, దానిపై వచ్చే వడ్డీకి పూర్తి హామీ ఉంటుంది. ఎలాంటి నష్ట భయం ఉండదు. ప్రస్తుతం కిసాన్ వికాస్ పత్ర స్కీమ్ ద్వారా 7.5 శాతం వడ్డీ ఆఫర్ చేస్తోంది కేంద్ర ప్రభుత్వం. ప్రతి ఏడాది వడ్డీ పైన వడ్డీ జనరేట్ అవుతూ ఎక్కువ లాభం వస్తుంది. డబ్బు వేగంగా పెరుగుతుంది. ఇందులో మీ పెట్టుబడి ప్రస్తుత వడ్డీ రేటుతో చూసుకుంటే 9 సంవత్సరాల 7 నెలలు అంటే 115 నెలల్లో రెట్టింపు అవుతుంది. మీరు ఇందులో లక్ష పెడితే దాదాపు 10 ఏళ్ల తర్వాత రూ.2 లక్షలు వస్తాయి. అదే రూ.5 లక్షలు పెడితే మీరు రూ. 10 లక్షలు అందుకుంటారు. 18 సంవత్సరాల వయసు నిండిన భారతీయ పౌరులు ఎవరైనా ఇందులో ఇన్వెస్ట్ చేయవచ్చు. మైనర్ల పేరుపై తల్లిదండ్రులు, సంరక్షకులు ఖాతా తెరవవచ్చు. అలాగే ఇద్దరు, ముగ్గురు కలిసి ఉమ్మడి ఖాతానూ తీసుకోవచ్చు. మీ సమీపంలోని పోస్టాఫీసులోకి వెళ్లి కేవీపీ ఫారం నింపాలి. ఆధార్, పాన్ కార్డ్ వంటి కేవైసీ డాక్యుమెంట్లను అందించాలి. మీరు ఎంత ఇన్వెస్ట్ చేయాలనుకుంటున్నారో చెల్లించాలి. ఆ తర్వాత మీకు కిసాన్ వికాస్ పత్ర సర్టిఫికేట్ ఇస్తారు. ఇందులో కనీస పెట్టుబడి రూ.1000గా ఉంది. గరిష్ఠంగా ఎంతైనా ఇన్వెస్ట్ చేయవచ్చు. నామినీని సైతం ఎంచుకోవచ్చు. అలాగే ఈ పత్రాన్ని తాకట్టు పెట్టి బ్యాంకులో లోన్ సైతం తీసుకోవచ్చు. ఇన్వెస్ట్ చేసిన 2 సంవత్సరాల 6 నెలల తర్వాత ప్రీ మెచ్యూర్ విత్ డ్రా చేసుకోవచ్చు.

## ఎఫ్‌డీపై 8.50 శాతం వడ్డీ.. సీనియర్ సిటిజన్లకు ఎస్‌ఎఫ్‌బీల్లో ప్రత్యేక ఆఫర్లు



**న్యూఢిల్లీ-నవభూమి:**రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) వరుస ద్రవ్యసమీక్షల్లో రెపోరేటును తగ్గించిన నేపథ్యంలో దేశంలోని చాలా బ్యాంకులు తమ రుణాలపైనేగాక, ఫిక్స్‌డ్ డిపాజిట్ల (ఎఫ్‌డీ)పైనా వడ్డీరేట్లను తగ్గించేస్తున్నాయి. అయితే ఇప్పటికీ కొన్ని బ్యాంకులు అత్యధికంగా 8 శాతంపైనే ఎఫ్‌డీలకు వడ్డీరేట్లను ఆఫర్ చేస్తున్నాయి. ముఖ్యంగా పలు స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు (ఎస్‌ఎఫ్‌బీ)లు సీనియర్ సిటిజన్లకు 8 శాతం, అంతకంటే ఎక్కువే వార్షిక వడ్డీరేట్లను ఇస్తామంటున్నాయి. కానీ ఈ ప్రత్యేక రేట్లు ఎంపిక చేసిన కాలవ్యవధులకే వర్తిస్తాయి.

**ఎస్‌ఎఫ్‌బీలు డీఐసీజీసీ కిందకు వస్తాయా?**

చాలామంది డిపాజిటర్లు స్మాల్ ఫైనాన్స్ బ్యాంకుల్లో ఎఫ్‌డీలు చేయడానికి సంశయిస్తున్నారిప్పుడు. ఇందుకు కారణం తాము చేసే ఎఫ్‌డీలకు బీమా భరోసా ఉందా? లేదా? అన్న అనుమానమే. అయితే ప్రస్తుత నిబంధనల ప్రకారం.. దేశంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ రంగ బ్యాంకుల మాదిరిగానే స్మాల్ ఫైనాన్స్ బ్యాంకుల్లోనూ రూ.5 లక్షలదాకా ఎఫ్‌డీలకు ఆర్బీఐ అనుబంధ సంస్థ డిపాజిట్ ఇన్సూరెన్స్ అండ్ క్రెడిట్ గ్యారంటీ కార్పొరేషన్ (డీఐసీజీసీ) పూచీకత్తు ఉంటున్నది. దీంతో మదుపరులకు భయం అవసరం లేదనే చెప్పవచ్చు.

**ఆర్బీఐ పర్యవేక్షణ ఉంటుందా?**

దేశంలోని అన్ని బ్యాంకుల తరహాలోనే స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులపైనా ఆర్బీఐ పర్యవేక్షణ ఉంటుంది. వీటికీ ఎస్‌ఎల్‌ఆర్, సీఆర్‌ఆర్ రూల్స్ వర్తిస్తాయి. ఆర్బీఐ ఆదేశాలు, మార్గదర్శకాలను అనుసరించాల్సిందే.

**ఎఫ్‌డీలపై టీడీఎస్ రూల్స్ ఇవి..**

ఏప్రిల్ 1 నుంచి సీనియర్ సిటిజన్ల ఎఫ్‌డీ లపై టీడీఎస్ నిబంధనల్ని సవరించారు. ఒక ఆర్థిక సంవత్సరంలో ఎఫ్‌డీపై వడ్డీ ఆదాయం లక్ష రూపాయలు దాటితే పన్ను కోతలుంటాయి. సాధారణ ప్రజానీకానికైతే రూ.50వేలు దాటితే టీడీఎస్ ఉంటుంది.

ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ రెండేండ్ల నుంచి మూడేండ్లదాకా ఉండే ఎఫ్‌డీలపై 8.50 శాతం వార్షిక వడ్డీరేటును ఆఫర్ చేస్తున్నది.

18 నెలల 1,2 రోజుల కాలపరిమితి కలిగిన ఎఫ్‌డీలకు ట్కాస్లెస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ 8.50 శాతం వడ్డీరేటును అందిస్తున్నది.

సూర్యోదయ్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ 5 ఏండ్ల ఎఫ్‌డీపై 8.40 శాతం వడ్డీని కట్టిస్తున్నది.

జన స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ ఏడాది నుంచి మూడేండ్ల కాలపరిమితి కలిగిన ఎఫ్‌డీలపై 8.25 శాతం వడ్డీని చెల్లిస్తున్నది.

1001 రోజుల ఎఫ్‌డీకి యునిటి స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ 8.25 శాతం వరకు వడ్డీరేటును ఇస్తున్నది.

ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ 888 రోజుల ఎఫ్‌డీపై 8.20 శాతం వడ్డీరేటును ఆఫర్ చేస్తున్నది.

444 రోజుల ఎఫ్‌డీపై ఈఎస్‌ఏఎఫ్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ 8.10 శాతం వడ్డీని అందిస్తున్నది.

ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ రెండేండ్ల ఎఫ్‌డీపై 8.10 శాతం వడ్డీరేటును ఇస్తామంటున్నది.

రెండేండ్ల 1 రోజు నుంచి మూడేండ్లదాకా చేసే ఎఫ్‌డీలపై ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ 7.60 శాతం వడ్డీరేటును చెల్లిస్తున్నది.


## స్థిరంగా బంగారం ధర.. ఈ రోజు బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయంటే..

**హైదరాబాద్-నవభూమి:**బంగారం ధర మళ్లీ లక్ష రూపాయలను దాటేసి ఆల్‌టైమ్ గరిష్టానికి చేరువ అవుతోంది. భౌగోళిక రాజకీయ అనిశ్చితుల నేపథ్యంలో పెట్టుబడిదారులు సురక్షిత ఆస్తుల వైపు మొగ్గు చూపుతుండడం బంగారం ధరల పెరుగుదలకు కారణంగా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో ఈ రోజు (ఆగస్టు 4న) ఉదయం 6.30 గంటల సమయానికి 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ. రూ. 1, 01, 340కి చేరింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. రూ. 92, 890కి చేరింది. నిన్నటితో పోల్చుకుంటే బంగారం ధర స్వల్పంగా తగ్గింది. ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి రేటు 10 గ్రాములకు రూ. 1, 01, 490కి చేరుకోగా, 22 క్యారెట్ల గోల్డ్ ధర 10 గ్రాములకు రూ. 93, 040కి చేరుకుంది. ఇక హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1, 01, 340కి చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ. 92, 890కి చేరింది. వెండి ధరలు నిన్నటితో పోల్చుకుంటే వంద మేర తగ్గాయి. ఈ క్రమంలో దేశంలోని ప్రధాన నగరాల్లో ఉన్న బంగారం, వెండి రేట్లను ఇప్పుడు తెలుసుకుందాం.

హైదరాబాద్‌లో రూ. 1, 01, 340, రూ. 92, 890
విజయవాడలో రూ. 1, 01, 340, రూ. 92, 890
ఢిల్లీలో రూ. 1, 01, 490, రూ. 93, 040
ముంబైలో రూ. 1, 01, 340, రూ. 92, 890
వడోదరలో రూ. 1, 01, 390, రూ. 92, 940
కోల్‌కతాలో రూ. 1, 01, 340, రూ. 92, 890
చెన్నైలో రూ. 1, 01, 340, రూ. 92, 890
బెంగళూరులో రూ. 1, 01, 340, రూ. 92, 890

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
12 హైదరాబాద్
మంగళవారం
05, ఆగస్టు, 2025

# వంద కోట్ల మార్క్‌ని అవలీలగా దాటేసిన యానిమేటెడ్ మూవీ..



ఒక సినిమా విజయం సాధించాలంటే భారీ బడ్జెట్, స్టార్ హీరోలు, రొమాంటిక్ సీన్స్, ఐటెం పాటలు అవసరం లేదని 'మహావతార్ నరసింహ' చిత్రంతో రుజువైంది. స్టార్ కాస్టింగ్ లేని ఈ సినిమా ప్రేక్షకుల హృదయాలను హత్తుకుంటుంది.. రొటీన్ కమర్షియల్ ఫార్ములాలకు దూరంగా, కథకే ప్రధానంగా నిలిచిన ఈ చిత్రం భారత బాక్సాఫీస్‌ను షేక్ చేస్తోంది. హెూంబలే ఫిల్మ్స్ (కేజీఎఫ్, కాంతార, సలార్ ఫేమ్) మరియు క్లీమ్ ప్రొడక్షన్స్ సంయుక్తంగా రూపొందించిన ఈ చిత్రం, జూలై 25న దేశవ్యాప్తంగా పరిమిత థియేటర్లలో విడుదలైంది. ఇప్పటికే ప్రేక్షకుల నుంచి భారీ ఆదరణ లభిస్తోంది.దేవతల రాక్షసుల మధ్య మహా సంగ్రామాన్ని ఆధారంగా తీసుకొని, ప్రహ్లాదుని చరిత్ర, హిరణ్యకశిపుడితో విష్ణువు రూపమైన నరసింహుడు పోరాటం వంటి పౌరాణిక అంశాల ఆధారంగా ఈ చిత్రాన్ని దర్శకుడు అశ్విన్ కుమార్ తెరకెక్కించారు. ?15 కోట్ల బడ్జెట్‌తో రూపొందిన ఈ చిత్రం తొలి రోజు ?1.75 కోట్లు మాత్రమే వసూలు చేసింది. కానీ మౌత్ టాక్ బలంగా ఉండటంతో కలెక్షన్స్ భారీగా పెరిగాయి.10 రోజులకు గాను ?105 కోట్లు వసూలు చేసి భారత చరిత్రలో అత్యధికంగా వసూలు చేసిన యానిమేటెడ్ సినిమాగా నిలిచింది. 'మహావతార్ నరసింహ' విజయం ద్వారా మరోపక్క పవన్ కళ్యాణ్ నటిస్తున్న 'హరిహర వీరమల్లు' సినిమాకు గట్టి ఎదురుదెబ్బ తగిలిందని ఇండస్ట్రీ వర్గాలు భావిస్తున్నాయి.



## 'స్పిరిట్' హీరోయిన్‌కి ఊరట దక్కినట్లేనా..!

ఇండస్ట్రీలో అడుగు పెట్టిన దాదాపు ఏడేళ్ల తర్వాత 'యానిమల్' సినిమాతో త్రిప్తి డిమ్రికి బ్రేక్ దక్కింది. రణబీర్ కపూర్ హీరోగా సందీప్ రెడ్డి వంగ దర్శకత్వంలో వచ్చిన యానిమల్ సినిమాలో త్రిప్తి చిన్న పాత్రలో నటించింది. అయినా కూడా హీరోయిన్‌గా నటించిన రష్మిక మందన్న పాత్ర కంటే త్రిప్తి పాత్రకు వెయిట్ ఎక్కువ లభించింది. అంతే కాకుండా ఆ సినిమాతో త్రిప్తి బాలీవుడ్‌లో ఒక్కసారిగా స్టార్ అయింది. యానిమల్ విడుదలకు ముందు త్రిప్తి ఇండస్ట్రీలో సగానికి పైగా తెలియదు. కానీ ఎప్పుడైతే యానిమల్ హిట్ పడిందో అప్పటి నుంచి త్రిప్తి గురించి చర్చ మొదలైంది. 2023 చివర్లో యానిమల్ సినిమాతో వచ్చిన త్రిప్తికి ఆ ఒక్క సినిమా కారణంగా గత ఏడాది అంటే 2024లో ఏకంగా మూడు సినిమాలు చేసే అవకాశం దక్కింది. త్రిప్తి వరుస సినిమాలతో బాక్సాఫీస్ వద్ద సందడి చేసింది. జాక్ పాట్ కలెక్షన్స్.. ఇవేం లాభాలు సామీ ధడక్ 2 కి పాజిటివ్ రెస్పాన్స్ గత ఏడాదిలో త్రిప్తి నటించిన బాడ్ న్యూజ్, విక్కీ విద్యా కా వో వాలా వీడియో, భూల్ భులయ్యా 3 సినిమాలు విడుదల అయ్యాయి. మూడు సినిమాలు కమర్షియల్‌గా అనుకున్న స్థాయిలో ఆడలేదు. దాంతో త్రిప్తి పై మెల్ల మెల్లగా నెగిటివిటీ ప్రారంభం అయింది. ఈ ఏడాది అది కాస్త ఎక్కువ అయింది. త్రిప్తిని కావాలని కొందరు బాలీవుడ్‌కు చెందిన సీనియర్ హీరోయిన్స్ పీఆర్ టీమ్స్ టార్గెట్ చేశాయి, నెగిటివ్‌గా ప్రచారం చేస్తున్నారు అనే చర్చ మొదలైంది. ఆ సమయంలో ప్రభాస్ స్పిరిట్ సినిమా నుంచి దీపికా పదుకునేను తొలగించి త్రిప్తిని ఎంపిక చేయడంతో ఒక్కసారిగా ఆమె గురించిన చర్చ జరగడం మొదలైంది. త్రిప్తిని డీగ్రేడ్ చేస్తూ విమర్శలు చేసిన వారు చాలా మంది ఉన్నారు. వరుసగా ఫ్లాప్స్ పడుతున్న సమయంలో, తీవ్రమైన విమర్శలు ఎదుర్కొంటున్న సమయంలో త్రిప్తికి 'ధడక్ 2' కాస్త ఊ ం ట




కలిగించిందని చెప్పాలి.క్యాప్షన్ తో అనుమానాలు పెంచుతూ! జాన్వీ కపూర్ ధడక్ కి సీక్వెల్‌గా ధడక్ 2..? జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటించిన మొదటి చిత్రం ధడక్. ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని సొంతం చేసుకోక పోయినా జాన్వీ మొదటి సినిమా కావడం వల్ల అందరికీ గుర్తుండి పోయింది.

## కోర్ట్ హీరో హీరోయిన్ 'బ్యాండ్ మేళ్లం' కథ ఏంటీ...!



నాని సమర్పణలో రామ్ జగదీష్ దర్శకత్వంలో రూపొంది ఈ ఏడాది ఆరంభంలో వచ్చిన 'కోర్ట్' మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. ఒక సోషల్ మెసేజ్‌తో పాటు, యూత్ ఫుల్ ఎంటర్‌టైనర్‌గా సాగిన కోర్ట్ డ్రామా 'కోర్ట్' ఈ ఏడాది మేటి చిత్రాల్లో ఒకటిగా నిలిచిన విషయం తెల్సిందే. కోర్ట్ సినిమాలో ప్రధాన పాత్రలో ప్రియదర్శి నటించారు. ఇంకా సినిమాలో చందు పాత్రలో రోషన్, జాబిలి పాత్రలో శ్రీదేవి నటించిన విషయం తెల్సిందే. ప్రియదర్శికి నటుడిగా మంచి మార్కులు దక్కితే, రోషన్ ఇంకా శ్రీదేవికి స్టార్‌డం దక్కింది. ఇద్దరూ కోర్ట్ సినిమా తర్వాత చాలా బిజీ అయ్యారు. ఇప్పటికే శ్రీదేవి తమిళ్‌లో ఒక పెద్ద సినిమాలో హీరోయిన్‌గా నటించే అవకాశం దక్కింది. తెలుగు అమ్మాయి కావడంతో తెలుగులో స్టార్ హీరోల సినిమాలు రాకపోవచ్చు. కానీ మరో తెలుగు సినిమాలో హీరోయిన్‌గా నటించే అవకాశం దక్కింది. ఇవేం లాభాలు సామీ రోషన్, శ్రీదేవిల కొత్త సినిమా కోర్ట్ వంటి సూపర్ హిట్‌తో రోషన్, శ్రీదేవిల పెయిర్‌కి మంచి టాక్ దక్కింది. హిట్ పెయిర్‌గా వీరిని పిలుస్తున్నారు. ఈ సమయంలో వీరిద్దరి కాంబోలో మరో సినిమా వస్తే ఖచ్చితంగా విడుదలకు ముందే హిట్ టాక్ వస్తుంది. అందుకే వారి హిట్ పెయిర్‌ను సద్వినియోగం చేసుకోవడం కోసం కొత్త సినిమాను మొదలు పెట్టారు. ఇప్పటి వరకు అధికారికంగా ప్రకటన రాలేదు. కానీ ఇప్పటికే సినిమాకు సంబంధించిన షూటింగ్ జరుగుతుందనే వార్తలు వస్తున్నాయి. సినీ వర్గాల ద్వారా అందుతున్న సమాచారం ప్రకారం ఈ సినిమాకు 'బ్యాండ్ మేళ్లం' అనే టైటిల్‌ను అనుకుంటున్నారట. టైటిల్ కాస్త విభిన్నంగా ఉండటంతో ఖచ్చితంగా ఇది ఒక రొమాంటిక్ లవ్ డ్రామా అయ్యి ఉంటుందనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ఇన్‌స్టాగ్రామ్ రీల్స్‌తో శ్రీదేవికి పాపులారిటీ శ్రీదేవి ఇన్‌స్టాగ్రామ్ రీల్స్ చేస్తూ పాపులర్ అయింది. లక్కీగా కోర్ట్ సినిమా యూనిట్ సభ్యుల కంట పడటంతో శ్రీదేవి పంట పడింది. ఇన్‌స్టాలో కోర్ట్ సినిమా విడుదలకు ముందు ఉన్న ఫాలోవర్స్ సంఖ్యతో పోల్చితే ఇప్పుడు ఆమె ఫాలోవర్స్ సంఖ్య భారీగా పెరిగింది. శ్రీదేవి నటిగా ఇండస్ట్రీలో బిజీ అవ్వాలని కోరుకుటుంది. హీరోయిన్‌గా ముందు ముందు పెద్ద హీరోలతో చేయాలని ఆశ పడుతుంది. అయితే తెలుగు ఇండస్ట్రీలో తెలుగు అమ్మాయిలకు ప్రోత్సాహకం తక్కువగా ఉంటుంది. అందుకే ఈమె తెలివిగా తమిళ సినిమాలను సైతం సమాంతరంగా చేయాలని పెట్టుకుంది. అక్కడ హిట్స్ పడితే ఖచ్చితంగా టాలీవుడ్ నుంచి పెద్ద హీరోల సినిమాల్లో నటించేందుకు పిలుపు రావచ్చు. సలార్ లో పవర్ ఫుల్ పాత్రలో రోషన్ ఇక రోషన్ విషయానికి వస్తే చిన్నప్పటి నుంచి సినిమాల్లో కనిపిస్తూనే ఉన్నాడు. గత పదేళ్లుగా ఇతడు బాల నటుడిగా కొనసాగుతున్నాడు. కోర్ట్ సినిమా ముందు కూడా సలార్ సినిమాలో రోషన్ కనిపించిన విషయం తెల్సిందే. చేసింది చిన్న పాత్ర అయిన మంచి గుర్తింపును సలార్ తెచ్చి పెట్టింది. ఆ సినిమా వల్లే కోర్ట్ సినిమా ఆఫర్ వచ్చింది అనేది సమాచారం. ఆ విషయం పక్కన పెడితే రోషన్ ముందు ముందు మరిన్ని సినిమాలు చేయాలని ఆశపడుతున్నారు.

## రాజా సాబ్‌కు సంక్రాంతి ఆలోచన




పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమా ది రాజా సాబ్. ఈ సినిమా మొదలైనప్పుడు ముందు ఎవరికీ పెద్ద అంచనాలు లేవు. ఇంకా చెప్పాలంటే మారుతితో సినిమా ఏంటని అసలు సినిమా చేయొద్దని కూడా ఫ్యాన్స్ సోషల్ మీడియాలో గోల చేశారు. కానీ అవేవీ పట్టించుకోకుండా ప్రభాస్, మారుతిని నమ్మి ముందుకెళ్లారు. ఫస్ట్ లుక్ తో సినిమాపై నమ్మకం ఆఖరికి ప్రభాస్ నమ్మకమే నిజమైంది. ఎప్పుడైతే ది రాజా సాబ్ సినిమా నుంచి ఫస్ట్ లుక్ ను రిలీజ్ చేశారో అప్పట్నుంచి సినిమాపై పాజిటివ్ బజ్ ఏర్పడింది. ఇక గ్లింప్స్ అయితే ఫ్యాన్స్ తో పాటూ అందరినీ బాగా ఆకట్టుకుంది. దీంతో ది రాజా సాబ్ సినిమాపై విపరీతమైన బజ్, క్రేజ్ ఏర్పడింది. వాస్తవానికైతే రాజా సాబ్ ఎప్పుడో రిలీజవాల్సింది. పలుమార్లు వాయిదా కానీ షూటింగ్ లేటవడం వల్ల రాజా సాబ్ ఇప్పటికే పలుమార్లు వాయిదా పడుతూ వచ్చి ఇప్పుడు డిసెంబర్ 5న రిలీజ్ డేట్ ను ఫిక్స్ చేసుకుంది. ఎప్పుడో షూటింగ్ ఆఖరి దశలో ఉందని చెప్పినప్పటికీ ఇంకా రాజా సాబ్ షూటింగ్ పూర్తి కాలేదు. తాజా సమాచారం ప్రకారం ది రాజా సాబ్ సినిమాకు సంబంధించిన వీఎఫ్ఎక్స్ పనులు అక్టోబర్ చివరి నాటికి పూర్తవుతాయట. సంక్రాంతి రిలీజ్ ఆలోచనలో.. నవంబర్ లో సాంగ్, మిగిలిన చిన్న చిన్న వర్క్స్ ను పూర్తి చేసి డిసెంబర్ కు కాపీ రెడీ అయిపోతుందని, అన్నీ చూసుకుని సంక్రాంతికి రిలీజ్ చేస్తే బావుంటుందని మేకర్స్ ఆలోచిస్తున్నారట. ఇదే నిజమైతే డిసెంబర్ 5 నుంచి కూడా రాజా సాబ్ మరో వాయిదా పడటం ఖాయమవుతుంది. ఇప్పటికే షూటింగ్ మొదలై చాలా కాలమవుతున్న నేపథ్యంలో ఈ సినిమా బడ్జెట్ విపరీతంగా పెరిగింది. కాబట్టి బడ్జెట్ ను దృష్టిలో పెట్టుకుని మేకర్స్ రాజా సాబ్ ను వీలైనంత వరకు సోలో రిలీజ్ చేసుకోవడమే బెటర్ అని అందరూ సలహాలిస్తున్నారు. మరి మేకర్స్ ఏం ఆలోచిస్తున్నారో చూడాలి. ఇవేం లాభాలు సామీ ప్రభాస్ కెరీర్లోనే మొదటిసారి కాగా ది రాజా సాబ్ సినిమాతో ప్రభాస్ తన కెరీర్లోనే మొదటిసారి హార్రర్ కామెడీ థ్రిల్లర్ జానర్ లో సినిమా చేస్తున్నారు. ఈ సినిమాలో ప్రభాస్ డ్యూయల్ రోల్ లో కనిపించనుండగా, మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ సంజయ్ దత్ కీలక పాత్రలో నటిస్తున్న ఈ సినిమాకు తమన్ సంగీతం అందిస్తుండగా, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ భారీ బడ్జెట్ తో రాజా సాబ్ ను నిర్మిస్తోంది.

## ఆ విషయంలోనూ హీరోలకు పోటీగా తమన్నా



మిల్కీ బ్యూటీ తమన్నా సినిమా ఇండస్ట్రీలో సుదీర్ఘ కాలంగా కొనసాగుతోంది. దశాబ్దంకు పైగా స్టార్ హీరోయిన్‌గా టాలీవుడ్‌లో వెలుగు వెలిగిన తమన్నా ఇప్పుడు కాస్త ప్రాధాన్యత తక్కువ ఉన్న పాత్రలు చేస్తూ, సీనియర్ హీరోల సినిమాల్లో పెద్దగా ప్రాముఖ్యత లేని సినిమాలు చేయడం మనం చూస్తున్నాం. తమన్నా క్రేజ్ ఏమాత్రం తగ్గలేదు, కానీ ఆమె వయసు పెరగడం వల్ల ఆఫర్లు తగ్గుతూ వచ్చాయి. అందం విషయంలో మునుపటితో పోల్చితే ఏమాత్రం తగ్గని కారణంగా సోషల్ మీడియాలో ఈమె షేర్ చేసే అందాల ఆరబోత ఫోటోలకు మంచి స్పందన ఉంటుంది. పైగా తమన్నా ఎప్పుడూ ఏదో ఒక కారణం చేత వార్తల్లో ఉండటం వల్ల ఆమె గురించి అభిమానులు ఎప్పుడూ మాట్లాడుకుంటూనే ఉన్నారు. తమన్నా కొత్త వ్యాపారంకు ఏర్పాట్లు సినిమాల్లో ఆఫర్లు తగ్గడంతో తమన్నా వ్యాపారంలో అడుగు పెట్టాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ మధ్య కాలంలో చాలా మంది హీరోలు ఒక వైపు నటిస్తూనే మరోవైపు వ్యాపారంలో అడుగు పెడుతున్నారు. రెండు పడవల ప్రయాణం అన్నట్టుగా కాకుండా వ్యాపారాల్లో కేవలం పెట్టుబడి వరకు పరిమితం అవుతున్నారు. సన్నిహితులతో ఆ వ్యాపారాలు రన్ చేయిస్తున్నారు. టాలీవుడ్‌లో ఉన్న దాదాపు అందరు హీరోలకు ఏదో రకమైన వ్యాపారం లేదా వ్యాపారాలు ఉన్న విషయం తెల్సిందే. కొందరు రియల్ ఎస్టేట్ లో పెట్టుబడులు పెట్టడం మనం చూస్తూ ఉన్నాం. హీరోలకు ఏమాత్రం తగ్గకుండా తమన్నా సైతం వ్యాపారం చేసేందుకు రెడీ అయిందని వార్తలు వస్తున్నాయి.. ఇవేం లాభాలు సామీ జ్యూవెలరీ వ్యాపారంలో తమన్నా ఫ్యామిలీ ఇప్పటికే తమన్నా ఫ్యామిలీ జ్యూవెలరీ కి సంబంధించిన వ్యాపారం లో ఉంది. తమన్నా బ్రాండ్ ఇమేజ్ కారణంగా ఆ వ్యాపారం బాగానే ఉన్నట్లుగా తెలుస్తోంది. ఇప్పుడు తమన్నా సరికొత్త వ్యాపారంలో అడుగుపెట్టబోతుందనే వార్తలు వస్తున్నాయి. ఆ వ్యాపారం ఏంటి అనే విషయంలో క్లారిటీ లేదు. కానీ అందుకు సంబంధించిన బ్యాక్ గ్రౌండ్ వర్క్ జరుగుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. తమన్నా ఏ వ్యాపారం లో అడుగు పెట్టినా ఖచ్చితంగా విజయాన్ని సొంతం చేసుకుంటుంది. కనుక ఆమె ముందు ముందు ఏ వ్యాపారాలు చేయబోతుందా అని అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. తోటి హీరోయిన్స్ కొందరు నిర్మాణం వైపు అడుగులు వేస్తున్న నేపథ్యంలో తమన్నా భవిష్యత్తులో ఆ పని కూడా చేసే అవకాశాలు ఉన్నాయి. క్రికెటర్‌తో తమన్నా పెళ్లి పుకార్లకు క్లారిటీ ఇక తమన్నా ఒక పాకిస్తానీ క్రికెటర్‌తో ప్రేమలో ఉందని, పెళ్లికి ఏర్పాట్లు జరుగుతున్నాయనే వార్తలు వచ్చాయి. తాజాగా ఆ విషయమై మిల్కీ బ్యూటీ క్లారిటీ ఇచ్చింది. తాజా ఇంటర్వ్యూలో తమన్నా పెళ్లి వార్తలపై స్పందించింది. త్వరలో పాకిస్తానీ క్రికెటర్‌తో పెళ్లి అంటూ వస్తున్న వార్తలు పూర్తిగా అవాస్తవం అంది.

## హైప్ పెంచేస్తున్న సుధీర్ బాబు జటాధర టీజర్ అప్‌డేట్ లుక్



టాలీవుడ్ యాక్టర్ సుధీర్ బాబు నటిస్తోన్న చిత్రం జటాధర వెంకట్ కల్యాణ్ కథనందిస్తూ దర్శకత్వం వహిస్తున్న తెలుగు, హిందీ బైలింగ్యువల్ ప్రాజెక్ట్‌గా వస్తోంది. ఇప్పటికే విడుదల చేసిన పోస్టర్లు నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి. ఈ మూవీ టీజర్‌ను ఆగస్టు 8న గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు. ఈ మేరకు కొత్త లుక్ షేర్ చేశారు.ఓ వైపు శివుడు మరోవైపు చేతిలో త్రిశూలాన్ని పట్టుకున్న సుధీర్‌బాబు, ఇంకోవైపు ఉగ్రరూపంలో కనిపిస్తున్న సోనాక్షి సిన్హా లుక్స్ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తున్నాయి. సూపర్ న్యాచురల్ థ్రిల్లర్‌గా వస్తోన్న ఈ చిత్రాన్ని శివన్ నారంగ్, ప్రేర్నా అరోరా, నిఖిల్ నందా, ఉజ్వల్ ఆనంద్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు.పాపులర్ జీ స్టూడియోస్ భాగస్వామ్యంలో రాబోతున్న ఈ చిత్రంలో యాక్షన్‌తో కూడిన ఉత్కంఠభరితమైన సన్నివేశాలు అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ అందించబోతున్న టీజర్ అప్‌డేట్ లుక్ హింట్ ఇచ్చేస్తుంది.. సూపర్ న్యాచురల్ థ్రిల్లర్‌గా రాబోతున్న ఈ సినిమా షూటింగ్ త్వరలోనే మొదలు కానుంది.సుధీర్ బాబు నటించిన హరోం హర, మా నాన్న సూపర్ హీరో సినిమాలు బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో ఇంప్రెస్ చేయలేకపోయాయి. దీంతో తన ఆశలన్నీ జటాధరపైనే పెట్టుకున్నాడు.

## కాంతార-3లో జూనియర్ ఎన్టీఆర్.. ఇదే నిజమైతే ఫ్యాన్స్‌కి పూనకాలే..!




హెూంబలే ఫిల్మ్స్ బ్యానర్‌పై రూపొందిన కాంతార చిత్రం ఎంత పెద్ద హిట్ అయిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఈ మూవీ సాధించిన విజయంతో ఇప్పుడు కాంతార ప్రీక్వెల్ తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారు. రిషబ్ శెట్టి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ ప్రీక్వెల్ షూటింగ్ ఇప్పటికే పూర్తి కాగా, ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. అక్టోబర్ 2న సినిమా రిలీజ్ కానుంది. ఈ సమయంలో 'కాంతార 3'కి సంబంధించిన విషయం వెలుగులోకి వచ్చింది. ఈసారి కథని మరో లెవెల్‌కు తీసుకు వెళ్లాలనుకుంటున్న రిషబ్ శెట్టి, విభిన్నమైన కథాంశాన్నిఎంచుకున్నట్టు సమాచారం. అంతేకాకుండా ప్రాజెక్ట్‌లోకి తెలుగు స్టార్ హీరోని కూడా తీసుకోవాలని అనుకుంటున్నాడట.ఇప్పటికే హెూంబలే ఫిల్మ్స్ పాన్ ఇండియా లెవెల్‌కి తమ సినిమాలను తీసుకెళ్లడంలో బిజీగా ఉండగా, 'కాంతార 3'లో ప్రత్యేకమైన కాంబోని సెట్ చేస్తుందనే టాక్ వినిపిస్తుంది. ఈ క్రమంలో కాంతార3లో ఎన్టీఆర్‌ని ఓ కామియో పాత్రకి తీసుకోవాలని ప్లాన్ చేస్తున్నారట. ఇదే నిజమైతే మాత్రం ఫ్యాన్స్ కి పూనకాలు గ్యారెంటీ. అంతేకాదు ఇండియన్ సినిమా స్థాయిలో ఓ బ్లాక్‌బస్టర్ అప్‌డేట్ అవుతుందని అభిప్రాయపడుతున్నారు. రిషబ్ శెట్టి కథలకు, ఎన్టీఆర్ యాక్షన్, ప్రెజెన్స్‌కు క్రేజీ ఫాలోయింగ్ ఉన్నందున ఈ చిత్రంపై అంచనాలు భారీగా పెరుగుతాయి.ఇప్పటికే హెూంబలే ఫిల్మ్స్ ఎన్టీఆర్‌తో చర్చలు జరిపినట్లు తెలుస్తోంది. స్క్రిప్ట్ స్టేజిలోనే ఎన్టీఆర్ పేరు ఫిక్స్ అయిందని, రిషబ్ శెట్టి కూడా తన కథకు ఎన్టీఆర్ అయితే బెస్ట్ అని భావించినట్టు సమాచారం. అతి త్వరలోనే ఈ విషయాన్ని అధికారికంగా కూడా ప్రకటిస్తారని అంటున్నారు. ఆ మధ్య ఎన్టీఆర్, కర్ణాటక వెళ్లినప్పుడు రిషబ్ శెట్టి, ప్రశాంత్ నీల్‌లతో ఎక్కువ సేపు గడిపాడు.ఏకంగా రిషబ్ శెట్టి ఇంటికి వెళ్లి, వారి ఆతిథ్యం స్వీకరించాడు.. ఆ సమయంలో ఎన్టీఆర్‌కి 'కాంతార 3' కథ వినిపించాడని, అందులో 15 నిమిషాల పాటు కనిపించే కీ రోల్ చేసేందుకు ఒప్పించాడని ఇండస్ట్రీ టాక్.

## ఇలా చేస్తే ఇంగ్లాండ్‌ను 33వ సారి టీమిండియా ఓడించవచ్చు..



**లండన్-నవభూమి:** టీమిండియా చివరి టెస్ట్ లాస్ట్ దశకు వచ్చేసింది. ఈ మ్యాచులో ఇంగ్లండ్ జట్టు విజయానికి 35 పరుగులు అవసరం. భారత్ జట్టు సిరీస్ సమం చేయాలంటే మిగిలిన నలుగురిని ఔట్ చేయాలి. ఇలాంటి సమయంలో టీమిండియా గెలువడంతోపాటు, ఇంగ్లాండ్‌తో సిరీస్ స్కోరు సమం చేసుకునే ఛాన్స్ కూడా ఉందని నిపుణులు చెబుతున్నారు.ఇంతకు ముందు 32 సార్లు చేసినట్లుగానే ఇంగ్లండ్‌తో చేయాలని అంటున్నారు. 33వ సారి కూడా వారిని అదే విధంగా ఓడించాలని సూచిస్తున్నారు. ముందు సెషన్‌లో గెలవడం గురించి మాట్లాడే కెప్టెన్ల ప్రకటనలను మీరు అర్థం చేసుకోవాలి. 33వ సారి ఇంగ్లండ్‌ను ఓడించడం కూడా ఇదే సూచిస్తుంది.టెస్ట్ మ్యాచ్‌లో సెషన్ చాలా ముఖ్యం. 5 రోజుల ఆటలో మొత్తం 15 సెషన్‌లు ఉంటాయి. దీని ప్రకారం టీమిండియా, ఇంగ్లండ్ మధ్య జరిగే 5 టెస్ట్ సిరీస్‌లో మొత్తం 75 సెషన్‌లు ఉంటాయి. ఓవల్ టెస్ట్‌లో 5వ రోజు ఆట ప్రారంభమైనప్పుడు, అది సిరీస్‌లోని 13వ, 73వ సెషన్‌లో ప్రారంభం అవుతుంది. సిరీస్‌లోని మొదటి 71 సెషన్‌లలో 32 సెషన్‌లను టీమ్ ఇండియా గెలుచుకుంది. ఇప్పుడు అదే శైలిలో 73వ సెషన్‌ను గెలిస్తే, అది సిరీస్‌లో 33వ సెషన్ విజయం మాత్రమే కాదు, ఓవల్ టెస్ట్‌లో విజయాన్ని సాధించవచ్చు.భారత్-ఇంగ్లండ్ టెస్ట్ సిరీస్‌లో ఇప్పటివరకు ఆడిన 71 సెషన్ల గురించి మాట్లాడుకుంటే, భారతదేశం 32 విజయాలతో పోలిస్తే ఇంగ్లండ్ 21 సెషన్లలో గెలిచింది. రెండు జట్ల మధ్య 18 సెషన్లు డ్రా అయ్యాయి. అంటే, వాటిలో ప్రదర్శన స్థాయి సమానంగా ఉంది. ఇందులో, ఎడ్జ్‌బాస్టన్‌లో జరిగిన రెండో టెస్ట్ మ్యాచ్‌లో కేవలం 14 సెషన్‌లు మాత్రమే జరిగాయి.

## నా రికార్డు కంటే గిల్ ఇంగ్లండ్ ప్రదర్శన అత్యుత్తమం.. గిల్‌కు గవాస్కర్



**లండన్-నవభూమి:** టీమిండియా కెప్టెన్ అయిన తొలి సిరీస్‌లోనే శుభ్‌మన్ గిల్ అదరగొట్టాడు. బ్యాట్‌తో అద్భుతమైన పెర్ఫార్మెన్స్ ఇచ్చాడు. తాజా ఇంగ్లండ్ సిరీస్‌లో పది ఇన్నింగ్స్‌ల్లో 754 పరుగులు చేశాడుమరో 21 పరుగులు చేసి ఉంటే సునీల్ గవాస్కర్ (771) రికార్డును బద్దలుగొట్టేవాడు. ఆ రికార్డును గిల్ త్రుటిలో మిస్ అయ్యాడు. అయితే గిల్ ఆ రికార్డును బద్దలుకొట్టలేకపోయినప్పటికీ అప్పటి తన పెర్ఫార్మెన్స్‌తో పోల్చుకుంటే తాజా గిల్ ప్రదర్శనే అత్యుత్తమని గవాస్కర్ కొనియాడాడు.'ఒక సిరీస్‌లో 754 పరుగులు చేయడం అంటే సాధారణ విషయం కాదు. నా రికార్డును బద్దలుకొట్టలేకపోయి ఉండొచ్చు. కానీ, కెప్టెన్‌గా తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటూ గిల్ చేసిన ఈ ప్రదర్శన నా రికార్డు కంటే అత్యుత్తమం. కెప్టెన్‌గా తొలి సిరీస్‌లో నేను ఈ స్థాయిలో ఆడలేదు. ఆ రికార్డు నెలకొల్పినపుడు నేను చిన్న పిల్లాడిని. నా మీద ఎలాంటి ఒత్తిడీ లేదు. నేను ఫెయిల్ అయినా నన్నెవరూ ప్రశ్నించలేరు. కానీ, ఇప్పుడు గిల్ పరిస్థితి వేరు. ఎలా చూసుకున్నా నా రికార్డు కంటే గిల్ తాజా ప్రదర్శన చాలా గొప్పది' అని గవాస్కర్ పేర్కొన్నాడు.

## చివరి బంతికి హెూల్డర్ బౌండరీ



**లాడర్‌హిల్ (ఫ్లోరిడా)-నవభూమి:** పొట్టి క్రికెట్ ఫ్యాన్స్‌లో ఎందుకంత క్రేజో నిరూపించింది వెస్టిండీస-పాకిస్థాన్ రెండో టీ20. శనివారం రాత్రి జరిగిన ఉత్కంఠ పోరులో ఆఖరి బంతికి విజయం అందుకున్న విండీస్ మూడు మ్యాచ్‌ల సిరీసలో 1-1తో సమంగా నిలిచింది. బౌలింగ్‌లో తొలుత నాలుగు వికెట్లతో పాకిస్థాన్‌ను కట్టడి చేసిన ఆల్‌రౌండర్ జాసన్ హెూల్డర్ (4/19, 16 నాటౌట్)..చివరి బంతికి బౌండరీ బాది విండీసను విజయ పథాన నిలిపాడు. మ్యాచ్‌లో తొలుత పాక్ 20 ఓవర్లలో 133/9 స్కోరుకు పరిమితమైంది. హసన్ నవాజ్ (40) టాప్ స్కోరర్. మోటీ 2 వికెట్లు తీశాడు. ఛేదనలో విండీస్ 20 ఓవర్లలో 135/8 స్కోరు చేసి నెగ్గింది. మోటీ (28), హెూప్ (21) పర్లేదనిపించారు. ఆఖరి ఓవర్లో 8 రన్స్ కావాల్సిన వేళ..అఫ్రీది రెండో బంతికి షెఫర్డ్‌ను అవుట్ చేశాడు. హెూల్డర్‌తోపాటు కొత్త బ్యాటర్ షామర్ జోసెఫ్ తుదుపరి మూడు బంతుల్లో మూడు పరుగులే చేశారు. మరుసటి బంతిని అఫ్రీది వైడ్‌గా వేయడంతో.. చివరి బంతికి విండీస్ మూడు రన్స్ చేయాలి. ఈ దశలో ఒత్తిడిని అదిమిపట్టిన హెూల్డర్ బంతిని బౌండరీకి తరలించి జట్టుకు అద్భుత విజయాన్ని అందించాడు.

Printed,Published & Owned by SHAIK SHAHANAZ, Printed at SUPER PRINTERS Web offset Printers 2-3-655/C/118,Azad Nagar,Amberpet Circle 23,HYDERABAD -500113(T.S.), and Published D.No: 10-2-287/1/,Ground Floor,Santhinagar,A.C Guards,Masabtank,HYDERABAD - 500028,State TELANGANA (India). Editor: **SHAIK SHAHANAZ**, Phone: 9246213493,Email : navabhoomidaily@gmail.com,navabhoomi1@gmail.com **RNI No: TEL TEL: 82083**